

అమరవీరులకు అరుణాంజలి
రూ॥ 220/-
పేజీలు: 230
నవచేతన పబ్లిషింగ్ హౌస్
ప్రతులకు:
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ(నాగోల్),
హైదరాబాద్-68, ఫోన్: 29884454/53
Email ID: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
అబిడ్స్, బండ్లగూడ,
హిమాయత్‌నగర్ (హైదరాబాద్)
హన్మకొండ.



www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★



ఎన్నికల కమిషన్ సంక్లిష్టతలోకి ఎందుకు దిగింది? 06

ఓట్ల తస్కరణకు బిజెపి, ఎన్నికల కమిషన్ మధ్య పొత్తు 05

నిర్దష్టకాలపరిమితి విధింపుపై... రాష్ట్రపతి అభిప్రాయాన్ని కోరితే తప్పేమిటి?



సంపుటి 08, సంచిక: 260 | బుధవారం | 20-08-2025 | మహబూబ్‌నగర్ Published from: Mahabubnagar, Hyderabad, Khammam, Karimnagar పేజీలు: 12+8 | వెల రూ. 5.00


## సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలకు

# సర్వం సిద్ధం

### నేడు మహాసభలను ప్రారంభించనున్న సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా






ప్రజాపక్షం/హైదరాబాద్

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, గాజుల రామారంలోని 'కామ్రేడ్ పొట్లూరి నాగేశ్వరరావు నగర్' (మహారాజా గార్డెన్స్)లో బుధవారం నుంచి 22వ తేదీ వరకు మూడు రోజుల పాటు జరగనున్నాయి. ఇందుకు సంబంధించి ఆహ్వాన సంఘం ఏర్పాట్లు పూర్తి చేసింది. సిపిఐ రాష్ట్ర మహాసభలు జరగనున్న 'కామ్రేడ్ పోట్లూరి నాగేశ్వరరావు నగర్' (గాజుల రామారం) ప్రాంతంలో అరుణ పతాకాలు రెపరెపలాడుతున్నాయి. అరుణ తొరణాలు, ఫ్లెక్సీలతో ఈ ప్రాంతాన్ని ముస్తాబు చేశారు. మహాసభల వేదికైన 'కామ్రేడ్ బాలమల్లేష్ హాల్ (మహారాజా గార్డెన్స్) ను ప్రత్యేకంగా అలంకరించారు. షాపూర్ నగర్ చౌరస్తా నుంచి మహాసభల వేదికైన కామ్రేడ్ పోట్లూరి నాగేశ్వరరావు నగర్ (గాజుల రామారం) వరకు ప్రత్యేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుల కటౌట్లతో అలంకరించారు. మరోవైపు రోడ్డుకు ఇరువైపుల అరుణ తొరణాలు, పతాకాలను ఏర్పాటు చేశారు. 'కామ్రేడ్ ఎన్.బాలమల్లేష్' హాల్‌లో ఉదయం 11గంటలకు రాష్ట్ర మహాసభలను సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా ప్రారంభిస్తారు. ఈ మహాసభలకు అతిథులుగా తరువాయి 2లో

సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజాకు సిపిఐ నాయకులు ఘన స్వాగతం పలికారు. మంగళవారం సిపిఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూంభవన్‌లో డి.రాజాకు సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాస రావు, కార్యదర్శివర్గ సభ్యులు ఈటి నరసింహా, కళవేణ శంకర్, ఎం.బాల నర్సింహ్మా పుష్పగుచ్ఛాలు అందజేసిస్వాగతం పలికారు.



'ఇండియా కూటమి' ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా

# తెలంగాణ బిడ్డ



### జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి పేరు ఖరారు చేసినట్లు కాంగ్రెస్ చీఫ్ మల్లిఖార్జునఖర్గే ప్రకటన

**న్యూఢిల్లీ:** ఉపరాష్ట్రపతి ఎన్నికలకు ప్రతిపక్ష పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి. సుదర్శన్ రెడ్డి పేరు ఖరారైంది. ఈ మేరకు మంగళవారం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రకటించారు. దేశంలోని రెండవ అత్యున్నత పదవికి జరగనున్న ఎన్నికను 'సైద్ధాంతిక యుద్ధం' అని ఆయన అభివర్ణించారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, గోవా మొదటి లోకాయుక్త కూడా హైదరాబాద్‌లోని అంతర్జాతీయ ఆర్బిట్రేషన్, మధ్యవర్తిత్వ కేంద్రం ట్రస్టీల బోర్డులో కూడా ఆయన ఉన్నారు. ఈనెల 21న ఆయన ఉప రాష్ట్రపతి పదవికి నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ నేపథ్యంలో సంవిధాన్ సదన్ (పాత పార్లమెంట్ భవనం) సెంట్రల్ హాల్‌లో బుధవారం మధ్యాహ్నం ఉమ్మడి ప్రతిపక్షం సమావేశం కానుంది. ప్రతిపక్ష పార్టీలు ఉమ్మడి అభ్యర్థిని పోటీ నిలబడాలని నిర్ణయించుకున్నాయని, ఈ నిర్ణయం ఏకగ్రీవంగా తీసుకోబడిందని ఖర్గే అన్నారు. అన్ని ప్రతిపక్ష పార్టీలు ఒకేను సూచించడం సంతోషంగా ఉందని, ఇది ప్రజాస్వామ్యానికి పెద్ద విజయమని ఖర్గే ఉద్ఘాటించారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం దాడికి గురైనప్పుడల్లా, ప్రతిపక్ష పార్టీలు దానికి వ్యతిరేకంగా పోరాడటానికి ఏకమవుతాయని, ఈ ఎన్నికల్లో మంచి అభ్యర్థిని నిలబెట్టాలని తాము నిర్ణయంచుకున్నామన్నారు. ఖర్గే ఈ సందర్భంగా విపక్ష పార్టీల సంయుక్త ప్రకటనను చదివి వినిపించారు. జస్టిస్ తరువాయి 2లో



## నన్ను ప్రతిపాదించడం సంతోషకరం

- జస్టిస్ సుదర్శన్‌రెడ్డి : ఢిల్లీలో ఘనస్వాగతం

**న్యూఢిల్లీ :** భారత ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఇండియా కూటమి ప్రతిపాదించిన జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి మంగళవారం రాత్రి ఢిల్లీకి చేరుకున్నారు. ఆయనకు ఢిల్లీ విమానాశ్రయంలో ఇండియా కూటమికి చెందిన వివిధ పార్టీల ఎంపిలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తనను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రతిపాదించిన ఇండియా తరువాయి 2లో

## రాష్ట్ర ప్రజల్లో గౌరవం పెరిగింది

- సుదర్శన్‌రెడ్డి అభ్యర్థిత్వంపై సిఎం రేవంత్‌రెడ్డి హర్షం
- సుదర్శన్‌రెడ్డిని గెలిపించాలని తెలుగు రాష్ట్రాల పార్టీలకు విజ్ఞప్తి



ప్రజాపక్షం / హైదరాబాద్

రాజకీయాలకు అతీతంగా ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డిని గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రెండు తెలుగు రాష్ట్రాలలోని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ కుటుంబంలో జన్మించిన తెలంగాణ బిడ్డ జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఇండియా కూటమి తరువాయి 2లో


విద్యుదాఘాతంతో 8మంది మృతి 03


## 4వ రాష్ట్ర మహాసభ

భారత కమ్యూనిస్టు పార్టీ (CPI) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభ

2025-ఆగస్టు 20 నుండి 22 వరకు, గాజులరామారం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా.

ప్రదర్శన: 20.08.2025న ఉదయం 9:00 గంటలకు జీడిమెట్ల పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభం

మహాసభ వేదిక: మహారాజా గార్డెన్స్, గాజులరామారం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా.

ప్రారంభ సభ: 20.08.2025 (బుధవారం) ఉదయం 10:00 గంటలకు

ప్రారంభకులు : కామ్రేడ్ డి. రాజా, సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి

అతిథులు : కామ్రేడ్ డాక్టర్ కె. నారాయణ, సిపిఐ జాతీయ కార్యదర్శి
కామ్రేడ్ సయ్యద్ అజీజ్‌పాషా, సిపిఐ జాతీయ కార్యదర్శి
కామ్రేడ్ కె. రామకృష్ణ, సిపిఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి
కామ్రేడ్ జాన్ వెస్లీ, సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి

ఉదయం 10:00 గంటలకు :
అరుణ పతాకావిష్కరణ: కామ్రేడ్ కె. ప్రతాప రెడ్డి

ఉదయం 10:15 గంటలకు:
అమరవీరుల స్థూపావిష్కరణ: కామ్రేడ్ ఏటుకూరి ప్రసాద్

అభివందనలతో...
కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి



## భారీ వర్షాలు... అపార నష్టం

ఎకరాకు రూ.25 వేలు పరిహారం?

- పలు జిల్లాల్లో దెబ్బతిన్న పత్తి పంట
- నీట మునిగిన వరి పంటలు, పొలాల్లో ఇసుక మేటలు

ప్రజాపక్షం/హైదరాబాద్

భారీ వర్షాలు రైతన్నలను అపార నష్టానికి గురి చేసింది. రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండ కురిసిన వర్షాలు, వరదలతో పంటలన్ని నీటి పాలైయ్యాయి. ప్రధానంగా తరువాయి 2లో

## గాజాలో 60 రోజులు కాల్పుల విరమణ

10 మంది సజీవులు, 18 మంది నిర్జీవుల విడుదల హమాస్ అంగీకారం



**దోహా:** మధ్యవర్తుల ఒత్తిడితో గాజాలో కాల్పుల విరమణ, పది మంది బందీల విడుదలకు హమాస్ అంగీకారం తెలియజేసింది. 10 మంది సజీవులతోపాటు మరో 18 మంది నిర్జీవులైన బందీల మృతదేహాలను స్వాధీనం చేసేందుకు అంగీకరించింది. ఇందుకు బదులుగా ఇజ్రాయెల్ జైళ్ళల్లో ఉన్న 140 మంది పాలస్తినా ఖైదీలను విడుదల చేయాల్సి ఉంటుంది. వీరిలో 60 మందిపైగా గడచిన 15 సంవత్సరాలుగా జీవిత ఖైదీలుగా ఉన్నారు. ఆదివారంనాడు కైరోలో మధ్యవర్తులతో జరిగిన సమావేశంలో హమాస్ నుండి ఈ అంగీకారం వెలువడింది. ఖతార్ ప్రధానమంత్రి షేక్ మహ్మద్ బిన్ అబ్దుల్ రెహ్మాన్ తరువాయి 2లో

## రెండు వారాల్లో పుతిన్–జెలెన్‌స్కీ ముఖాముఖీ!



- ఆ తర్వాతే మా త్రైపాక్షిక సమావేశం
- అందుకు ఏర్పాట్లు చేస్తున్నా
- జెలెన్‌స్కీ సహా ఇయు నేతలకు ట్రంప్ వెల్లడి

**వాషింగ్టన్:** ఉక్రేన్‌లో రష్యా యుద్ధాన్ని ముగించేందుకు మార్గాన్వేషణలో భాగంగా పుతిన్ – జెలెన్‌స్కీల ముఖాముఖీ చర్చలకు ఏర్పాట్లు చేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చెప్పారు. వారిద్దరి మధ్యా ముఖాముఖీ తర్వాత తనతోపాటు ముగ్గురం కలిసి మరోసారి త్రైపాక్షిక సమావేశం జరుపుతామని చెప్పారు. వాషింగ్టన్ ఓవల్ ఆఫీసులో సోమవారం రాత్రి పొద్దుపోయాక జెలెన్‌స్కీతోపాటు అనేకమంది యూరోపియన్ యూనియన్ దేశాల నాయకులతో జరిగిన ఉమ్మడి సమావేశంలో ట్రంప్ మాట్లాడారు. "నేను పుతిన్‌తో మాట్లాడా, రెండు వారాల్లో జెలెన్‌స్కీని కలిసేందుకు సిద్ధంగా ఉన్నానని పుతిన్ నాతో చెప్పారు, అందుకు అనువైన ఒక ప్రదేశాన్ని కూడా పరిశీలిస్తున్నాం, వీరిద్దరూ ఎక్కడ సమావేశం జరపాలో కూడా నిర్ణయిస్తాం" అని జెలెన్‌స్కీ, ఇ.యు నాయకులతో సమావేశం తర్వాత సోషల్ మీడియా వేదికగా ట్రంప్ పోస్టింగ్ పెట్టారు. కాగా నాటో ప్రధాన కార్యదర్శి మార్క్ రట్టో కూడా సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన చేస్తూ, జెలెన్‌స్కీతో పాటు యూరోపియన్ యూనియన్ తరువాయి 2లో






# ప్రపంచం
WORLD NEWS

## హిందూఖుష్ ప్రాంతంలో భూకంపం



**కాబూల్ :** అఫ్గానిస్థాన్ హిందూఖుష్ ప్రాంతంలో భూకంపం సంభవించింది. 186 కి.మీ లోతున ఈ భూకంపం సంభవించిందని జర్మనీకి చెందిన భూగర్భ విజ్ఞానశాస్త్రాల పరిశోధనా కేంద్రం తెలియజేసింది. దీనివల్ల ఇస్లామాబాద్, రావల్పిండి, స్వాత్, ఛిత్రాల్, అబోటాబాద్, ఖైబర్‌పఖ్తుంక్వాలోని పలు ప్రాంతాలను భూకంపం కుదిపివేసిందని పాకిస్థాన్ మెటీరియాలాజికల్ శాఖ తెలిపింది. మంగళవారం ఉదయం 10.20 గంటల సమయంలో సంభవించిన భూకంపం 5.2 తీవ్రతతో ఉన్నట్లు రిచ్‌టర్ స్కేలుపై నమోదైంది.

### కాంగో తిరుగుబాటుదారుల దాడుల్లో

## 52 మంది పౌరులు మృతి

**కిన్షాసా:** డి.ఆర్.కాంగోలో తిరుగుబాటుదారులు చేసిన దాడుల్లో 52 మంది పౌరులు మరణించారు. ఈ నెలలో ఇప్పటివరకూ తిరుగుబాటు దారులు చేసిన దాడుల్లో వీరంతా మరణించారని ఐక్యరాజ్యసమితి శాంతి యంత్రాంగం మంగళవారం ప్రకటించింది. ఇటీవల అమెరికా మధ్యవర్తిత్వం చేయడంతో డి.ఆర్. కాంగోలో డి.ఆర్.కాంగో ఆర్మీకి, రువాండా దేశ మద్దతు ఉన్న ఎం–23 తిరుగుబాటు దారులకు మధ్య శాంతి ఒప్పందం జరిగింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది. ఐతే మీరంటే, మీరే శాంతి ఒప్పందాన్ని ఉల్లంఘించారంటూ రెండు ప్రత్యర్థి వర్గాలు పరస్పర ఆరోపణలు చేసుకుంటున్నాయి.



తూర్పు కివు రాష్ట్రంలోని బెని, లుబెరో ప్రాంతాలలో ఈనెల తొమ్మిదో తేదీ నుండి 16వ తేదీ వరకూ ఎల్లైడ్ డెమోక్రటిక్ ఫోర్సెస్ (ఎ డి ఎఫ్) దాడులు చేసినట్లు ఐక్యరాజ్యసమితి శాంతి యంత్రాంగం తెలియజేసింది. 1990లో ఉగాండా తిరుగుబాటు దారులు ఈ ఎడిఎఫ్ గ్రూపును ఏర్పాటు చేశారు. ఎడిఎఫ్ చేసి న తాజా దాడుల్లో కిడ్నాపులు, గృహదహనాలు, దోపిడీలు, వాహనాల దగ్ధం వంటి అనేక హింసాత్మక ఘటనలు జరిగాయి. తిరుగుబాటుదారుల దాడుల్లో మరణించిన పౌరులసంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని కూడా పేర్కొంది. ఇటీవలి నెలల్లో ఈ రెండు వర్గాలమధ్యా అనేక శాంతి ఒప్పందాలు జరిగినప్పటికీ రువాండా సరిహద్దు ల్లో ఉన్న డి.ఆర్.కాంగో తూర్పు ప్రాంతంలో దాడులు, హింస, అశాంతికి తెరపడటంలేదు. ఆగస్టు 18వ తేదీ నాటికి ఒక శాశ్వత కాల్పుల విరమణ ఒప్పందంపై సంతకాలు చేస్తామని రెండు వర్గాలు ప్రకటించాయి. ఈ గడువు సోమవారంనాటితో ముగిసినప్పటికీ రెండు వర్గాల నుండీ ఎలాంటి ప్రకటనా వెలువడలేదు.

కాంగో తూర్పు ప్రాంతంలో అత్యంత విలువైన ఖనిజ వనరులు ఉన్నాయి. వీటిని దోచుకోవడానికి అనేక ఉగ్రవాద గ్రూపులు ఆ ప్రాంతంపై పట్టు సాధించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇందులో ఎడిఎఫ్ కూడా ఉంది.

### యురోపియన్ యూనియన్ సహాయం

## బంగ్లాదేశ్ ఎన్నికలకు 4 మిలియన్ యూరోలు

**ఢాకా:** బంగ్లాదేశ్‌లో సార్వత్రిక ఎన్నికలను అంతర్జాతీయస్థాయి ప్రమాణాలలో నిజాయతీగా, న్యాయబద్ధంగా నిర్వహించేందుకు యూరోపియన్ యూనియన్ నాలుగు మిలియన్ యూరోల ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది. బంగ్లాదేశ్‌లో వచ్చే ఏడాది ఫిబ్రవరి నెలలో ఆ దేశ పార్లమెంటుకు 13వ సారి సార్వత్రిక ఎన్నికలు నిర్వహించేందుకు ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి.



అంతర్జాతీయ ఎన్నికల పరిశీలకులను మోహరించేందుకు వీలుగా అనువైన వాతావరణం ఉందా? లేదా? అనే విషయం తెలుసుకునేందుకు వచ్చేనెలలో ఒక సాంకేతిక నిపుణుల బృందాన్ని కూడా యూరోపియన్ యూనియన్ పంపిస్తోంది. ఢాకాలోని ఎన్నికల కార్యాలయంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ ఎఎంఎం నజీర్ ఉద్దీన్‌తో మంగళవారం మధ్యాహ్నం బంగ్లాదేశ్‌లో యూరోపియన్ యూనియన్ దౌత్యవేత్త మైఖేల్ మిల్లర్ పత్రికాగోష్ఠిలో ఈ పరిణామాలను వివరించారు. మిల్లర్ నాయకత్వంలో ఆరుగురు సభ్యులుగల యూరోపియన్ యూనియన్ ప్రతినిధిబృందం గంటన్నరసేపు ఎన్నికల కమిషనర్‌తో సమావేశం జరిపింది. బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల ప్రక్రియ జరుగుతోందో లేదో తెలుసుకోవడానికి, ఆ ప్రక్రియను పరిశీలించడానికి ఆ దేశం తో కలిసి యూరోపియన్ యూనియన్ సంయుక్త కృషి చేస్తోంది.

**ఈవారంలోనే కార్యాచరణ ప్రణాళిక విడుదల**

బంగ్లాదేశ్ పార్లమెంటుకు సార్వత్రిక ఎన్నికలు నిర్వహించేందుకు ఉద్దేశించిన కార్యాచరణ ప్రణాళికను ఈ వారంలోనే తాత్కాలిక ప్రభుత్వం ప్రకటించే అవకాశం ఉందని సీనియర్ అధికారులు మంగళవారంనాడు చెప్పారు. ఎన్నికల సంఘం సీనియర్ సెక్రటరీ అఖ్తర్ అహ్మద్ మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణపై ఒక కార్యాచరణ ముసాయిదా ప్రణాళికను సిద్ధం చేశామని, తుది ఆమోదం కోసం ఎన్నికల సంఘానికి సమర్పిస్తామని చెప్పారు. అన్ని ప్రభుత్వ విభాగాలతో అనుసంధానమైన ఈ ప్రణాళిక అమలు చేస్తారు. దేశంలో శాంతి భద్రతల పరిస్థితి గురించి ఎలాంటి ఆందోళనా చెందాల్సిన అవసరం లేదని కూడా ఆయన చెప్పారు.

**యూనస్ ప్రభుత్వం ఫిబ్రవరిలో వైదొలగుతుంది**

బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేతగా వ్యవహరిస్తున్న ప్రధాన సలహాదారు, నోబెల్ బహుమతి గ్రహీత మహ్మద్ యూనుస్ 2026 ఫిబ్రవరిలో ఆ పదవి నుండి వైదొలగుతారు.

దేశంలో 13వ సారి పార్లమెంటుకు ఎన్నికలు జరిగిన ప్రభుత్వ ఏర్పాటు ఖరారు కాగానే యూనుస్ సారథ్యంలో ఉన్న ప్రభుత్వం పదవి నుండి వైదొలతుగుతుందని తాత్కాలిక ప్రభుత్వంలో లా సలహాదారుగా ఉన్న ఆసిఫ్ నజ్రుల్ మంగళవారంనాడు సచివాలంయలో జరిగిన పత్రికాగోష్ఠిలో పునరుద్ఘాటించారు. మహ్మద్ యూనుస్ నిర్దేశించిన గడువు ప్రకారం దేశంలో ఎన్నికలు నిర్వహించే బాధ్యత తాత్కాలిక ప్రభుత్వానిదేతప్ప రాజకీయపార్టీలది కాదని ఆయన చెప్పారు.

## కూకట్‌పల్లిలో విద్యార్థిని హత్య కేసులో పురోగతి

***శరీరంపై 20 కత్తిపోట్లు * దర్యాప్తు రంగంలోకి ఐదు బృందాలు**

*** పోలీసుల అదుపులో ఇద్దరు అనుమానితులు**



**ప్రజాపక్షం/హైదరాబాద్:** కూకట్‌పల్లిలో ఇంట్లో దారు ణ హత్యకు గురైన 6వ తరగతి విద్యార్థిని సహస్త్ర (11) దారుణ హత్య కేసులో పోలీసులు పురోగతి సాధించినట్లు బాలనగర్ డిసిపి కె.సురేష్‌కుమార్ మీడియాకు తెలియజేశారు. హతురాలి శరీరంపై అగంతకులు పదునైన ఆయుధంతో 20 కత్తిపోట్లు చేశారన్నారు. పాఠశాలకు సెలవు ఉండడం..తల్లిదండ్రులు డ్యూటీకి వెళ్లడంతో ఇంట్లో సహస్త్ర ఒంటరిగా ఉన్న సమయంలో పట్టపగలు మధ్యాహ్నం 12 గంటలకు దారుణ హత్యకు గురైంది.వీరి ఇంటి రెండో అంతస్తులో ఉన్న ఓ యువకుడు అనుమానాస్పదంగా కనిపించడంతో అతన్ని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అదే బస్తీకి చెందిన మరో యువకుడిని కూడా విచారిస్తున్నారు. కేసు ఛేధించేందుకు ఐదు పోలీసు బృందాలు రంగంలోకి దించామని డిసిపి తెలిపారు. తమకు కీలక సిసిటివి ఫుటేజి అందిందని దాన్ని పరిశీలిస్తున్నామన్నారు.సహస్త్ర మృతదేహానికి గాంధీ మార్చురిలో మంగళవారం పోస్టుమార్టం పూర్తి కావడంతో కుటుంబ సభ్యులకు అప్పగించామన్నారు. సహస్త్ర గొంతుపై 15 కత్తిపోట్లు ఉండడంతో మృతి చెంది ఉండవచ్చన్నారు. సంగారెడ్డిలో హతురాలి అంత్యక్రియలు పూర్తయ్యాయన్నారు. ఎవరెవరిపై అనుమానాలు ఉన్నాయనే విషయంపై బాధితురాలి తల్లిదండ్రులను కూడా అడుగుతున్నామన్నారు.

## నన్ను ప్రతిపాదించడం సంతోషకరం

(మొదటి పేజీ తరువాయి)

కూటమికి ధన్యవాదాలు తెలియజేశారు. ఇండియా కూటమి దేశంలో 60 శాతం జనాభాకు ప్రాతినిధ్యం వహిస్తుందని, అందుకు తాను సంతోషంగా ఉన్నానని తెలిపారు. ఈ ఎన్నికలు రాజకీయ పార్టీలు ఓట్లు వేయబోవని, ఎంపిలు వేస్తారని, కాబట్టి అభ్యర్థిగా తనకు ఓటు వేయాల్సిందిగా గౌరవ ఎంపిలందరికీ వినయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నానని జస్టిస్ సుదర్శన్‌రెడ్డి అన్నారు.

## తెలంగాణ బిడ్డ

(మొదటి పేజీ తరువాయి)

సుదర్శన్‌రెడ్డి భారతదేశంలోని అత్యంత విశిష్ట, ప్రగతిశీల న్యాయనిపుణులలో ఒకరుని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి, గౌహతి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, సుప్రీంకోర్టు న్యాయమూర్తి వంటి పదవులలో ఆయన సుదీర్ఘమైన, ప్రముఖ న్యాయవాద వృత్తిని కలిగి ఉన్నారని చెప్పారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కోసం స్థిరమైన, ధైర్యవంతమైన పోరాట యోధుదని కొనియాడారు. 'ఈ ఉపరాష్ట్రపతి పోటీ ఒక సైద్ధాంతిక పోరాటం. మన దేశ స్వాతంత్ర్య ఉద్యమాన్ని ఎంతగానో రూపొందించిన విలువలను, మన దేశ రాజ్యాంగం, ప్రజాస్వామ్యం ఆధారపడిన విలువలను ఆయన పూర్తిగా ప్రతిబింబిస్తున్నందున ప్రతిపక్ష పార్టీలు బి. సుదర్శన్ రెడ్డిని తమ ఉమ్మడి అభ్యర్థిగా నామినేట్ చేశాయి. విలువలన్నీ దాడికి గురవుతున్నందున ఈ ఎన్నికల్లో పోరాడాలనే మా సమష్టి, దృఢ సంకల్పం' అని ఖర్గే పేర్కొన్నారు. ఆయన పేదల అనుకూల వ్యక్తి అని, అనేక తీర్పులలో... పేద ప్రజలకు అనుకూలంగా వ్యవహరించారన్నాను. రాజ్యాంగం, ప్రాథమిక హక్కులను కూడా కాపాడారని చెప్పారు. కాంగ్రెస్ చీఫ్ వెంట ఎన్‌సిపి (ఎస్‌పి) నాయకుడు శరద్ పవార్, సిపిఐ (ఎం) ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబీ, టిఎంసి నేత డేరక్ ఓ బ్రెయిన్, డిఎంకె నేత తిరుచ్చి శివ, ఎస్‌పి నాయకుడు ధర్మేంద్ర యాదవ్ వంటి వివిధ ప్రతిపక్ష నాయకులు ఉన్నారు. ఉపరాష్ట్రపతి పోటీ 'ఒక సైద్ధాంతిక యుద్ధం' అని ఆయన నొక్కి చెప్పారు మరియు అందుకే అన్ని ప్రతిపక్ష పార్టీలు ఐక్యంగా పోటీ చేస్తున్నాయి. కాగా, ఇటీవల ఇండియా కూటమి నుండి నిష్క్రమించిన ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కూడా ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో సుదర్శన్‌రెడ్డికి ఇస్తోందని ఓ బ్రెయిన్ వెల్లడించారు. జులై 1946లో జన్మించిన సుదర్శన్‌రెడ్డి మే 2, 1995న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా, డిసెంబర్ 5, 2005న గౌహతి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు. జనవరి 12, 2007న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదవీ విరమణ చేసి, జులై 8, 2011న పదవీ విరమణ చేశారు. డిసెంబర్ 27, 1971న ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్‌లో హైదరాబాద్‌లో న్యాయవాదిగా చేరారు.

**దక్షిణాది వర్సెస్ దక్షిణాది**

ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా సుదర్సన్‌రెడ్డిని ఎంపిక చేయడం వల్ల ఉపరాష్ట్రపతి ఎన్నిక దక్షిణాది వర్సెస్ దక్షిణాది మధ్య పోటీగా మారింది. దేశంలో రెండవ అత్యున్నత రాజ్యాంగ పదవికి ప్రతిపక్షాలు రాజకీయేతర వ్యక్తిని తమ అభ్యర్థిగా ఎంచుకోవాలని కూడా కోరుకున్నాయి. బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ తన ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఆర్‌ఎస్‌ఎస్ నేపథ్యం కలిగిన తమిళనాడుకు చెందిన అనుభవజ్ఞుడైన బిజెపి నాయకుడు మహారాష్ట్ర గవర్నర్ సి పి రాధాకృష్ణన్‌ను ఎంపిక చేసింది. డిఎంకె తనను వ్యతిరేకించకుండా చూసుకోవడానికి ఎన్‌డిఎ తమిళనాడు నుండి రాధాకృష్ణన్‌ను తన అభ్యర్థిగా ఎంచుకుంటే, ప్రతిపక్షాలు తన సొంత వ్యూహంతో ప్రముఖ తెలుగు వ్యక్తిని తన అభ్యర్థిగా నిలబెట్టడం ద్వారా ప్రతిఘటించాయి. దీని వలన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని పార్టీలు టిడిపి, వైఎస్‌ఆర్‌సిపి, బిఆర్‌ఎస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతు ఇవ్వకుండా ఉండటం కష్టమే. అయితే ఇప్పటికే వైఎస్‌ఆర్‌సిపి ఎన్‌డిఎ అభ్యర్థికి మద్దతు ప్రకటించింది.

## కాల్పుల విరమణ

(మొదటి పేజీ తరువాయి)

అల్ తహానీ, ఈజిప్టు అధ్యక్షుడు ఎల్ సిసిలు సోమవారంనాడు హమాస్ ప్రతినిధులతో మరోసారి మాట్లాడినట్లు రాయిటర్స్ వార్తాసంస్థ పేర్కొంది. కానీ ప్రధానమంత్రి బెంజిమన్ నెతన్యాహూ తిరస్కరించినట్లు ఇజ్రాయెల్ పత్రిక నుండి అనధికార వార్త వెలువడింది. మొత్తం 50 మంది బందీలను ఒకేసారి విడుదల చేయాలన్న తమ వైఖరిలో మార్పులేదని నెతన్యాహూ స్పష్టం చేశారన్న సమాచారాన్ని మీడియా ఖరాఖండీగా ధృవీకరించలేదు. ఐతే బందీలు,గల్లంతైనవారి కుటుంబీకుల వేదిక (ఇజ్రాయెల్) ఈ పరిణామాలపై ఇంకా స్పందించవలసి ఉంది.

60 రోజుల కాల్పుల విరమణతోపాటు సజీవులైన 10 మంది బందీల విడుదలకు హమాస్ అంగీకరించిందని మధ్యవర్తిత్వం చేస్తున్న ఖతార్ మంగళవారం ప్రకటించింది. హమాస్ ఉగ్రవాద సంస్థ సీనియర్ అధికారి బస్సెమ్ నైమా కూడా సోమవారం రాత్రి పొద్దుపోయాక తాజా ప్రతిపాదనకు అంగీకరిస్తున్న విషయం ధృవీకరించారు. హమాస్ తాజా ప్రతిపాదన తమ వద్దకు వచ్చిందని ఇజ్రాయెల్ అధికారి ఒకరు జెరూసలెంలో ప్రకటించారు. ఈ ప్రతిపాదన ప్రకారం ఇజ్రాయెల్ బందీలను విడుదల చేసినందుకు ప్రతిగా పాలస్తీనా ఖైదీలను కూడా ఇజ్రాయెల్ ప్రభుత్వం విడుదల చేస్తుంది. ఇజ్రాయెల్ ప్రభుత్వం లెక్కల ప్రకారం హమాస్ వద్ద 50 మంది బందీలు ఉన్నారు. వీరిలో సగం మంది మాత్రమే సజీవులుగా ఉన్నారని నెతన్యాహూ ప్రభుత్వం అంచనా వేస్తున్నది. పాలస్తీనాలో అతిపెద్ద నగరం గాజా సిటీని స్వాధీనం చేసుకుని అక్కడి ప్రజలను దక్షిణ భాగంవైపుకు నెట్టేయాలనే ప్రణాళికతో తమ ప్రభుత్వం ముందుకు వెళుతోందని హమాస్ ఆలోచనలతో తమకు సంబంధం లేదని నెతన్యాహూ సంకేతాలు ఇచ్చారు. ఇటీవల దేశంలో నెతన్యాహూకు తీవ్ర వ్యతిరేకత ఎదురవుతున్నది. ప్రజలు ఆయనకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు చేస్తున్నారు. హమాస్‌తో ఒక ఒప్పందం చేసుకోవాలని కోరుతూ రెండు రోజులక్రితం లక్షలమందితో ఇజ్రాయెల్‌లో జాతీయ సమ్మె జరిగిన తర్వాత హమాస్ నుండి సానుకూల స్పందన వచ్చింది. ట్రంప్ వ్యాఖ్యలు కూడా ఇందుకు తోడయ్యాయి. గాజా సమస్య పరిష్కరించేందుకు అమెరికా మద్దతుతో ఖతార్,ఈజిప్టు దేశాలు ఈ ఏడాది మే నెల నుండి హమాస్‌తో ముమ్మరంగా సంప్రదింపులు చేస్తున్నాయి. ఇజ్రాయెల్–హమాస్ ప్రతినిధుల మధ్య పరోక్ష చర్చలు జరిగినప్పటికీ రెండు వైపులా ప్రతినిధులు మొండి పట్టుదల ప్రదర్శించడంతో కాల్పుల విరమణ ఒప్పందం చివరి వరకూ వచ్చి ఆగిపోయింది. గాజా సిటీని పూర్తిగా ఆక్రమించేందుకు ఉద్దేశించిన ప్రణాళికను ఆమోదించామని ఇజ్రాయెల్ సైనిక దళాల అధికారి లెఫ్టినెంట్ ఏయల్ జామిర్ ప్రకటించగా, హమాస్‌ను పూర్తిగా నిర్మూలిస్తే తప్ప గాజా నుండి ఇజ్రాయెల్ బందీలు విడుదలయ్యే అవకాశం లేదని రెండు రోజులక్రితం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్ర హెచ్చరిక వ్యాఖ్యలు చేసిన తర్వాత హమాస్ నుండి సానుకూలమైన స్పందన వచ్చిందని భావిస్తున్నారు. హమాస్‌ను పూర్తిగా తుడిచిపెడతామని, గాజాలో హమాస్ వాసన లేకుండా చేస్తామని, వారి పరిపాలన ప్రమేయం లేకుండా పౌర పాలకులకు అధికారం అప్పగించాలని భావిస్తున్నామని, అప్పగివరకూ గాజాను పూర్తిగా ఆక్రమిస్తామని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి నేతన్యాహూ కొత్త ప్రణాళిక ముందుకు తెచ్చారు. గాజా సంపూర్ణ ఆక్రమణ ప్రణాళికను ప్రపంచదేశాలు తీవ్రంగా ప్రతిఘటించినప్పటికీ నేతన్యాహూ వెనక్కు తగ్గడం లేదు. దీంతో పలు యూరప్‌దేశాలు పాలస్తీనాను స్వయంప్రతిపత్తిగల స్వతంత్ర,సార్వభౌమాధికార దేశంగా సెప్టెంబరునెలలో గుర్తించేందుకు సంసిద్ధత వ్యక్తం చేశాయి.

2023 అక్టోబరు 7 వ తేదీన ఇజ్రాయెల్‌లో జరిగిన భారీ మ్యూజిక్ ఫెస్టివల్‌పై హమాస్ ఉగ్రవాదులు సామూహిక దాడిచేసి 1200 మందిని కాల్చి చంపారు. మరో 250 మందిని బందీలుగా తీసుకెళ్ళారు. వీరిలో వివిధ దేశాలకు చెందిన ఇజ్రాయెల్ జాతీయులున్నారు. తర్వాత గాజాలో ఐ డి ఎఫ్ యుద్ధం ప్రారంభించింది. ఈ యుద్ధంలో ఇప్పటివరకూ 61,827 మంది పాలస్తీనియన్లు, హమాస్ నాయకులు, కార్యకర్తలు మరణించగా, మరో లక్షన్నరమంది గాయపడ్డారు. ఆహార కేంద్రాలవద్ద ఆహారం కోసం ఎదురుచూస్తున్న సాధారణ పాలస్తీనా పౌరులు మరో 1200 మంది గడచిన మే నెల నుండి మరణించారు. మరో 200 మంది ప్రజలు ఆకలిబాధలతో గాజాలో మరణించారు.

## ముఖాముఖీ!

(మొదటి పేజీ తరువాయి)

నాయకులతో ట్రంప్ నిర్వహించిన సమావేశం ఎంతో విజయవంతమైందన్నారు. ఈ సమావేశంలో ఆయన కూడా పాల్గొన్నారు.

ఉక్రేన్‌లో కాల్పుల విరమణ ఒప్పందం చేసేందుకు అలాస్కాలో ఆగస్టు 15వ తేదీన పుతిన్‌తో జరిగిన సమావేశంలో పూర్తి సానుకూల ఫలితాలు రాకపోవడంతో ట్రంప్ తన వ్యూహం మార్చుకున్నారు. నేరుగా పుతిన్–జెలెన్‌స్కీ మధ్య ముఖాముఖీ సంప్రదింపులు జరిగితేనే శాశ్వత శాంతి ఒప్పందం సాధ్యపడుతుందని అలాస్కా సమావేశం తర్వాత ట్రంప్ సరికొత్త ఆలోచన ప్రారంభించారు. యూరప్ నాయకులతో సమావేశంలో కూడా ట్రంప్ ఇదే విషయం ఉద్ఘాటించారు. ఈనెల 22వ తేదీన పుతిన్,జెలెన్‌స్కీ,ట్రంప్‌లతో త్రైపాక్షిక సమావేశం జరుగుతుందని అమెరికామీడియా మరోవైపు ప్రచారం చేస్తోంది.

## అపార నష్టం

(మొదటి పేజీ తరువాయి)

పత్తి పంట రైతులను కోలుకోలేని దెబ్బతీశాయి. తిరిగి పంటలు వేసుకుందామన్నా ఇసుక మెటలతో పోలాలన్ని నిండిపోయ్యాయి. కూరగాయ పంటలు చేతికి రాకుండ పోయ్యాయి. పలు జిల్లాలో వరికి సైతం నష్టం వాట్లిలింది.. ఈ ఏడాది రుతుపవనాలు ముందస్తుగానే రావడంతో అన్నదాతలు ముందుగానే పంటలు వేసుకున్నారు. అయితే పంటలు వేసుకున్న తర్వాత నెల రోజులు వర్షం ముఖం చాటేయడంతో రైతులు అష్టకష్టాలు పడి పంటలను రక్షించుకున్నారు.

కొంతమేర కొలుకున్నమకున్న సమయంలో భారీ వర్షాలు తీవ్రంగ దెబ్బతిశాయి. దీంతో రైతులు బిక్కుబిక్కుమంటున్నారు. ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 45లక్షల ఎకరాల్లో (92శాతం) మేర ఇప్పటీవరకు పత్తి పంట వేశారు. వరికి సంబంధించి 46 లక్షల ఎకరాలు (73శాతం) మేర పంట సాగు చేశారు. భారీవర్షా ల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా లక్షల ఎకరాలలో పంట నష్టం చేసుకుంది.

**పంటలకు అపార నష్టం :**

భారీ వర్షాలు, వరదల కారణంగా వాణిజ్య పంటలకు ఆపార నష్టం కలిగింది.. ప్రధానంగా ఉత్తర తెలంగాణలో తీవ్ర నష్టం చోటుకుంది.. కేవలం ప్రాథమిక అంచనాల మేరకే ఆదిలాబాద్ జిల్లాలో సుమారు 11,900 ఎకరాల్లో పంట నష్టం, జరిగింది. ఇందులో అత్యధికంగా పత్తి పంటకు నష్టం వాట్లిలింది.. ఇందులో అధికంగా అదిలాబాదు రూరల్ (2,600ఎకరాలు), తళమదుగు (2,100ఎకరాలు ), ఉట్నూర్ (800ఎకరాలు) పంట నష్టం వాట్లినట్లు అధికారులు ప్రాథమిక అంచన.. ఈ జిల్లాలో సుమారు 4.25లక్షల ఎకరాలు, కుమురం బీమ్ ఆసిఫాబాద్ జిల్లాల 3.26లక్షలు, మంచిర్యాల1.56 లక్షలు నిర్మల్ జిల్లాలో 1.38 లక్షలు, పత్తి సాగు చేశారు. భారీ వర్షాల కారణంగా ఈ జిల్లాలో ఆపార నష్టం చోటు చేసుకుంది..

అదేవిధంగా ఖమ్మం, వరంగల్, సూర్యాపేట, మహాబూబాబాద్, ములుగు, జిల్లాలో పత్తిపంటలతో పాటు వరికి సైతం తీవ్ర నష్టం వాట్లిలింది.. కరీంనగర్, మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట్, రంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాలో కూరగాయాల పంటలు పూర్తిగా దెబ్బతినంగా వరి నీట మునుగడం, పొల్లాల్లో ఇసుక మెటలు వేయడంతో నష్టం చోటు చేసుకుంది...

**నష్టపరిహారం ఎకరాకు రూ.25 వేలు ?**

భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా భారీగా పంట నష్టం చోటు చేసుకోవడంతో ప్రభుత్వం అప్రమత్తమైంది.. జిల్లాల వారికి వ్యవసాయ శాఖ అధికారులు ఇప్పటికే పంటల నష్టానికి సంబంధించిప్రాథమిక అంచన వివరాలను ప్రభుత్వానికీ అందజేశారు. వర్షాలు ఇకా కొనసాగుతున్న నేపథ్యంలో తుది అంచనకు అధికారులు రాలేకపోతున్నారు. మొత్తం అంచనాలు అందిన తర్వాత ప్రభుత్వం ఎకరాకు రూ.25 వేలు పంట నష్టం అందించేందుకు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం.

## రాష్ట్ర ప్రజల్లో గౌరవం పెరిగింది

(మొదటి పేజీ తరువాయి)

తమ అభ్యర్థిగా ప్రకటించడం తెలుగు ప్రజల, ముఖ్యంగా తెలంగాణ ప్రజల గౌరవాన్ని పెంచిందన్నారు. రాజకీయాలకు అతీతంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని గెలిపించాలని రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన బిఆర్‌ఎస్, ఎంఐఎం, టిడిపి, వైఎస్‌ఆర్‌సిపి, సిపిఐ, సిపిఐ(ఎం) లను సిఎం కోరారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని సిఎం నివాసంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు, టిపిసిసి అధ్యక్షులు బి.మహేష్ కుమార్ గౌడ్‌తో కలిసి సిఎం రేవంత్‌రెడ్డి మాట్లా డారు.

ఈ నెల 21వ తేదీన ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి నామనేషన్ వేస్తారని, ఆ తరువాత ఇండియా కూటమి నేతలు సమావేశమై భవిష్యత్తు కార్యాచరణను నిర్ణయిస్తా రని సిఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. ఓటు చోరీకి పాల్పడి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన ఎన్‌డిఎ కూటమి ఒక వైపు, మహాత్ముడి స్ఫూర్తితో రాజ్యాంగాన్ని పరిరక్షించేం దుకు పోరాడుతున్న ఇండియా కూటమి మరో వైపు ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తలపడుతున్నాయని సిఎం అన్నారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డిని గెలిపిం చాల్సిన బాధ్యత ప్రతీ తెలుగువాడిపై ఉందన్నారు. మాజీ ప్రధానమంత్రి పి.వి. నర్సింహారావు తరువాత ఒక తెలుగువాడిని ఆ స్థాయిలో ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించడం మనందరికి గర్వకారణమని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం జస్టిస్ సుదర్శన్ రెడ్డిని గెలిపించాల్సిన అవసరం ఇప్పుడు ఉందని, రాజకీయాలకు అతీతంగా తెలుగు వారందరూ ఏకం కావాల్సిన సందర్భమని, ఎపి సిఎం చంద్రబాబు నాయుడు, మాజీ సిఎం, బిఆర్‌ఎస్ అధ్యక్షులు కెసిఆర్, జన సేన అధినేత పవన్ కళ్యాణ్, కమ్యూనిస్టు మిత్రులు, ఉభయ రాష్ట్రాల ఎంపిలు జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఏ పార్టీకి చెందిన వ్యక్తి కాదని, ఆయనకు ఏ పార్టీలో సభ్యత్వం, ఏ పార్టీతో సంబంధం లేదని, ఆయన ఇండియా కూటమి ద్వారా ఉప రాష్ట్రపతి పదవి కోసం ప్రతిపాదించిన న్యాయ నిపుణులు అని సిఎం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కులగణన కోసం ఏర్పాటు చేసిన ఇండిపెండెంట్ నిపుణుల కమిటీకి ఆయన చైర్మన్ అని సిఎం గుర్తు చేశారు. ఉప రాష్ట్రపతి ఎన్నికలో ఎన్‌డిఎ అభ్యర్థి రాధాకృష్ణన్ గెలిస్తే రాజ్యాంగాన్ని రద్దు చేసి రిజర్వేషన్లు ఎత్తివేసే ప్రమాదం ఉందని సిఎం హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఎన్ డి ఎ అభ్యర్థి గెలుపును అడ్డుకునేందుకు ఇండియా కూటమి అన్ని ప్రయత్నాలనూ చేస్తుందని చెప్పారు.

**ఎన్ టి ఆర్ ను స్ఫూర్తిగా తీసుకోవాలి**

1991లో ప్రధాని రేసులో ఉన్న పి.వి. నరసింహారావు నంద్యాల ఎంపిగా పోటీ చేసినపుడు, నాటి మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావు ఆయనపై పోటీ పెట్టకుండా మద్దతు పలికి రాజకీయ విజ్ఞతను ప్రదర్శించారని సిఎం రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు.

ఈనాడు ఒక తెలుగు వ్యక్తి ఉప రాష్ట్రపతి అయ్యే అవకాశం వచ్చిన నేపథ్యంలో రెండు రాష్ట్రాలకు చెందిన రాజకీయ పార్టీలు ఎన్‌టిఆర్‌ను ఆదర్శంగా తీసుకుని విజ్ఞత ప్రదర్శించి ఆత్మ ప్రబోధానుసారం ఓటు చేయా లని సిఎం విజ్ఞప్తి చేశారు. తెలుగు ప్రజలంతా ఏకమై ప్రజాస్వామ్యాన్ని పరి రక్షించుకోవాల్సిన అవసరం వచ్చిందన్నారు.

## సర్వం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

సిపిఐ జాతీయ కార్యదర్శులు డాక్టర్.కె.నారాయణ, సయ్యద్ అజీజ్‌పాషా హాజరుకానున్నారు. సిపిఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ సౌహార్ద్ర సందేశాలు ఇస్తారు. ఉదయం 9 గంటలకు జీడిమెట్ల పోలీసు స్టేషన్ నుంచి మహాసభల ప్రాంగణం వరకు 'రెడ్ ఫ్లాగ్ మార్చ్' నిర్వహిస్తారు. అనంతరం 10 గంటలకు మహాసభల ప్రాంగణంలో సిపిఐ సీనియర్ నాయకులు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు కందిమళ్ల ప్రతాప రెడ్డి అరుణ పతాకాన్ని ఎగురవేస్తారు. తరువాత 10.15 గంటలకు ప్రముఖ కవి, నవచేతన పబ్లిషింగ్ హౌజ్ సంపాదకులు ఏటుకూరి ప్రసాద్ అమరవీరుల స్థూపాన్ని ఆవిష్కరించనున్నారు. మూడు రోజుల పాటు జరగనున్న మహాసభల్లో 743 మంది ప్రతినిధులతో పాటు సిపిఐ సీనియర్ నాయకులు, ప్రత్యేక ఆహ్వానితులు పాల్గొననున్నారు.

**మధ్యాహ్నం 3.15గం.కు ప్రతినిధుల సభ ప్రారంభం**

మధ్యాహ్నం 3.15 గంటలకు ప్రతినిధుల సభ ప్రారంభమౌతుంది. ప్రతినిధుల సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌ఎ కూనంనేని సాంబశివరావు చర్చనీయాంశాల ఎజెండాను, కమిటీలను ప్రతిపాదించనున్నారు. అనంతరం సభాఅధ్యక్షవర్గం, స్టీరింగ్ కమిటీ, తీర్మానాల కమిటీ, మినిట్స్ కమిటీ, అర్హతల కమిటీని ఎన్నుకోనున్నారు. అనంతరం గత మహాసభల నుంచి ఇప్పటివరకు మరణించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రముఖలకు సంతాపాన్ని తీర్మానాన్ని పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాగం హేమంతరావు ప్రవేశపెట్టనున్నారు. అనంతరం ఆహ్వాన సంఘం అధ్యక్షులు ఎండి. యూసుఫ్ స్వాగతోపన్యాసం చేస్తారు. సాయంత్రం 4 గంటలకు ప్రతినిధుల సభను ఉద్దేశించి ముఖ్య అతిథులు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా ప్రసంగించనున్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు 5 గంటలకు కార్యదర్శి నివేదికను సమర్పించనున్నారు.

**కార్యదర్శి నివేదికపై చర్చలు**

రాష్ట్ర మహాసభలలో భాగంగా రెండవరోజు గురువారం ఉదయం 9.30 గంటలకు ప్రతినిధుల సభ ప్రారంభమౌతుంది. ప్రతినిధుల సభను ఉద్దేశించి ఉదయం 10.30 గంటలకు సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్.కె.నారాయణ ప్రసంగించనున్నారు. భోజన విరామం తర్వాత తిరిగి 3.30 గంటలకు ప్రతినిధుల సభ ప్రారంభంకానుంది. సాయంత్రం 4.30 గంటలకు ప్రతినిధుల సభను ఉద్దేశించి సిపిఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా మాట్లాడుతారు. అనంతరం వివిధ అంశాలపై చర్చలు, తీర్మానాలు చేయనున్నారు.

**కమిటీల నివేదికల సమర్పణ, చర్చలు**

మహాసభలలో భాగంగా మూడవ రోజు శుక్రవారం ఉదయం 9.00 గంటలకు ప్రతినిధుల సభ ప్రారంభం కానుంది. ఉదయం 10.30 గంటలకు ప్రతినిధుల సభను ఉద్దేశించి సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి ప్రసంగిస్తారు. అనంతరం ఉదయం 11 గంటలకు ఆడిట్ కమిటీ, అర్హతల కమిటీ, కంట్రోల్ కమిషన్ నివేదికలు సమర్పణ, 11.30గంటలకు చర్చలకు కార్యదర్శి సమాధానం ఇస్తారు. మధ్యాహ్నం12.30 గంటలకు నూతన సమితి ఎన్నిక, జాతీయ మహాసభలకు ప్రతినిధుల ఎన్నికతో పాటు ఆహ్వాన సంఘానికి ధన్యవాదాల కార్యక్రమం ఉంటుంది. భోజన విరామం తర్వాత నూతన సమితి సమావేశమై రాష్ట్ర కార్యవర్గం, కార్యదర్శివర్గాన్ని ఎన్నుకోనున్నారు.

**ప్రత్యేక ఆకర్షణగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఫొటో ఎగ్జిబిషన్**

'భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి' లక్ష్యంగా మట్టి మనుషులు బంధూకులు పట్టి దొరల గడీలను గడగడలాండించడమే కాకుండా రజాకార్ ముష్కరులను తరిమికొట్టిన మహోత్తరమైన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్ర ఘట్టాలతో ఫొటో ఎగ్జిబిషన్ సిపిఐ రాష్ట్ర మహాసభల ప్రాంగణంలో ఏర్పాటు చేశారు.

సాయుధ పోరాట ఘట్టాలు, చరిత్రతో కూడిన ఛాయాచిత్రాలతో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. నాటి మహోత్తర పోరాట చరిత్రను భావి తరాలకు తెలియజేసేందుకు నాటి సాయుధ పోరాటంలో అసువులు బాసిన వీర యోధుల ఫొటోలను ఏర్పాటు చేశారు. మరోవైపు అమరవీరుల స్థూపాన్ని ఏర్పాటు చేశారు.



# జనరల్
STATE & REGIONAL NEWS

## తాండూర్ మున్సిపల్ కార్యాలయంలో ఏసిబి దాడులు

### 15వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఆర్ఐ రమేష్



**ప్రజాపక్షం/తాండూర్ :** వికారాబాద్ జిల్లా తాండూర్ మున్సిపల్ కార్యాలయంలో ఏసిబి అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిబి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిఎస్పి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి 15వేలు లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకోవడం జరిగింది అని తెలిపారు. తాండూర్ మున్సిపల్ పరిధిలోని హైదరాబాద్ రోడ్డు మార్గంలో షెడ్‌కు నెంబర్ కోసం మున్సిపల్ అధికారులను సంప్రదించగా ఆర్ఐ రమేష్ 20 వేలు లంచం డిమాండ్ చేసినట్లు తెలిసింది. బాధితుడు రూ.15వేలు నగదు ఇస్తుండగా పట్టుకోవడం జరిగింది అని తెలిపారు. విచారణ అనంతరం రిమాండ్‌కు పంపడం జరుగుతుంది అని అన్నారు.



## ప్రాధాన్యతాక్రమంలో
# అభివృద్ధి పనులు పూర్తి చేయండి

**ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు**

**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందేందుకు పెట్టుబడులు కీలకమని, ఉన్న వనరులను జాగ్రత్తగా వినియోగించుకుంటూ ప్రాధాన్యత క్రమంలో వివిధ శాఖల్లో అభివృద్ధి పనులు పూర్తి చేయాలని ఉపముఖ్యమంత్రి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, క్యాపిటల్ వర్క్స్ క్యాబినెట్ సబ్ కమిటీ చైర్మన్ భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రులు, క్యాబినెట్ సబ్ కమిటీ సభ్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీతక్క లతో కలిసి డిప్యూటీ సిఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం మాట్లాడుతూ సహజంగా రాబడికి, బడ్జెట్ కేటాయింపులకు అనుగుణంగా 1:3 వంతుల పద్ధతిన పనుల కేటాయింపు అనేది కొన్ని దశాబ్దాలుగా పాలనలో పాటిస్తున్న విధానమని తెలిపారు. అయితే గత 10 ఏళ్లు పరిపాలించిన వారు ఆదాయంతో, బడ్జెట్ కేటాయింపులతో సంబంధం లేకుండా కొన్ని శాఖల్లో 1:25 వంతున అభివృద్ధి పనులకు అనుమతులు ఇచ్చి వాటిని ప్రారంభించి వెళ్లిపోయారని, ఫలితంగా నిధుల కొరతతో ఎక్కడి పనులు అక్కడ నిలిచిపోయాయని పేర్కొన్నారు. కొత్తగా వచ్చిన మంత్రులు వారి శాఖలో పనులు ప్రతిపాదించే పరిస్థితి లేకుండా పోయిందని డిప్యూటీ సీఎం అధికారులకు తెలిపారు. గత ప్రభుత్వ పెద్దల నిర్ణయాల మూలంగా ప్రస్తుతం ఏ పనికి నిధులు ఇవ్వలేని పరిస్థితి నెలకొందని, ఆ పనులు పూర్తయ్యే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. వివిధ శాఖల్లో నెలకొన్న అనారోగ్యకర పరిస్థితులను వివిధ శాఖల కార్యదర్శులు సరిచేయాలని డిప్యూటీ సీఎం ఆయా శాఖల కార్యదర్శులను ఆదేశించారు. ముందుగా 95శాతం పూర్తయిన పనులను గుర్తించి. ఈ తరహాలోనే పనుల ప్రాధాన్యతను గుర్తిస్తూ, ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు పోవాలని డిప్యూటీ సీఎం అధికారులకు తెలిపారు.

సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఆర్ అండ్ బి ప్రిన్సిపల్ సెక్రెటరీ వికాస్ రాజ్, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్, విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితా రానా, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ టి.కె.శ్రీదేవి, గృహ నిర్మాణ శాఖ ఎండి గౌతం, హోం శాఖ సెక్రెటరీ రవి గుప్తా, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రెటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ మరింత బలోపేతమే లక్ష్యం

**సిపిఐ రాష్ట్ర మహాసభల ఏర్పాట్లను పరిశీలించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని**



**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి:** రానున్న మూడేళ్ల కాలంలో అనుసరించాల్సిన విధి విధానాలను రూపొందించుకొని పార్టీని మరింత బలోపేతం చేస్తూ ముందుకెళ్లే లక్ష్యంగా సిపిఐ రాష్ట్ర నాలుగవ మహాసభలు జరుగనున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు స్పష్టం చేసారు. మేడ్చల్ జిల్లా గాజులరామారంలోని మహారాజ గార్డెన్స్‌లో మూడు రోజుల పాటు జరుగనున్న ఈ మహాసభల్లో రాష్ట్రంలోని 33 జిల్లాల ప్రతినిధులు, రాష్ట్ర, జాతీయ నేతలు పాల్గొని కూలంకుషంగా చర్చించి విధి విధానాలు రూపొందించుకోనున్నామన్నారు. మంగళవారం మహాసభల ఏర్పాట్లను పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హన్మంతరావు, పార్టీ కొత్తగూడెం జిల్లా కార్యదర్శి షబ్బీర్, మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమామహేష్, ఏఐటియుసి జాతీయ ఉపాధ్యక్షులు ఎండి యూసూఫ్, ఆహ్వాన కమిటీ కార్యనిర్వహణ అధ్యక్షులు ఏసురత్నం తదితరులతో కలిసి ఆయన పరిశీలించారు.

ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ మహాసభలను ముఖ్య అతిథిగా విచ్చేయనున్న సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా లాంఛనంగా ప్రారంభిస్తారన్నారు. తొలుత జీడిమెట్ల పోలీస్ స్టేషన్ నుండి సభావేదిక వరకు రెడ్ ఫ్లాగ్ మార్చ్ పేరిట ర్యాలీగా చేరుకొనే ఈ మహాసభలో అన్ని జిల్లాల నుండి వచ్చే 743 ప్రతినిధులతో పాటు ప్రత్యేక ఆహ్వానితులు మొత్తం 1000 మందికి పైగా పాల్గొంటారన్నారు. వందేళ్ల చరిత్ర కలిగిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ఉద్యమ కార్యాచరణ, విధి విధానాలను ఈ మహాసభల్లో రూపొందించుకోనున్నామన్నారు. గత వందేళ్లుగా సిపిఐ ప్రతి మూడేళ్లకు ఒకసారి మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి మహాసభలను నిర్వహిస్తూ రానున్న మూడేళ్ల కాలంలో ఏ విధంగా ముందుకు సాగాలన్న దిశగా నిర్ణయాలు తీసుకోవటమనేది సంప్రదాయంగా వస్తోందన్నారు. ఇదే తరహాలో గత మూడు మాసాలుగా తెలంగాణాలోని 33 జిల్లాలో మండల స్థాయి నుండి మహాసభలు ప్రారంభమై అన్ని జిల్లాల్లోనూ మండల ప్రతినిధులతో జిల్లా స్థాయి మహాసభలు పూర్తయ్యాయని, తదుపరి దశగా బుధవారం నుండి మూడు రోజుల పాటు జరిగే రాష్ట్ర స్థాయి మహాసభల్లో జిల్లా స్థాయి పార్టీ ప్రతినిధులు పాల్గొంటారన్నారు. మండల, జిల్లా స్థాయిలో జరిగిన చర్చల అంశాలన్నిటిని రాష్ట్ర స్థాయి సమావేశంలో పాల్గొనే ప్రతినిధులు మరోసారి చర్చించటం ద్వారా రానున్న మూడేళ్ల కాలంలో తీసుకోవాల్సిన విధి విధానాలను అందరి సమక్షంలో రూపకల్పన జరుగుతుందన్నారు.

ఏఐటియుసి జాతీయ ఉపాధ్యక్షులు ఎండి యూసూఫ్ మాట్లాడుతూ కోటి 20 లక్షల మంది కార్మికులకు లబ్ది చేకూరే కనీస వేతనాలను గత 13 ఏళ్లుగా పెంచకపోగా కనీస వేతనాలు, సెలవులు, కార్మిక హక్కులకు దూరంగా ఉండే విధంగా కాంట్రాక్టు కార్మిక విధానాలు కొనసాగుతుండటం విచారకరమన్నారు.

## పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి

**డిజిపి డాక్టర్ జితేందర్**



**ప్రజాపక్షం/హైదరాబాద్:** పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ హామీ ఇచ్చారు. డిజిపి కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం మంగళవారం నాడు జరిగింది. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ ...పోలీసు శాఖలోని సిబ్బంది సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డా. జితేందర్ భరోసా ఇచ్చారు. సిబ్బందికి అనుకూల వాతావరణం కల్పించడం, సంక్షేమ కార్యక్రమాలను విస్తృత స్థాయిలో అమలు చేయడం, పదోన్నతులు, ఇతర పరిపాలనా అంశాలను వేగవంతంగా పరిష్క రించడం కోసం చేస్తున్న ప్రయత్నాలు సంఘం ప్రతినిధులకు తెలుసని అన్నారు. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు తమ సమస్యలను అధికారుల దృష్టికి దృష్టికి తీసుకువెళ్ళారు. ముఖ్యంగా ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ చర్యలకు మద్దతు అవసరం వంటి కొన్ని విషయాలను ప్రతిపాదించారు. ఇంటెలిజెన్స్ డిజిబి. శివధర్ రెడ్డి ఐపిఎస్, అదనపు డిజిపిలు, మహేశ్ ఎం. భగవత్ ఐపిఎస్, అనిల్ కుమార్ ఐపిఎస్, ఐజి పిఎం. రమేశ్ ఐపిఎస్, అసోసియేషన్ ప్రతినిధులు హాజరయ్యారు.ఇంటెలిజెన్స్ డైరెక్టర్ జనరల్ బి. శివధర్ రెడ్డి మాట్లాడుతూ... పోలీస్ సిబ్బంది పనిచేసే యూనిట్ కేంద్రాలలో వైద్య సిబ్బంది సదుపాయాలను కల్పించా లన్నారు. అసోసియేషన్ సూచనలను పరిశీలించి, అవసరమైన స్థాయిలో తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. శాంతిభద్రతల అదనపు డిజిపి మహేష్ భగవత్ మాట్లాడుతూ మెడికల్ క్యాంపులను విస్తృత స్థాయిలో నిర్వహించి సిబ్బందికి వైద్య పరీక్షలు చేయాల్సి ఉందన్నారు. పర్సనల్ అడిషనల్ డిజిపి అనిల్ కుమార్ మాట్లాడుతూ మెడికల్ ఇన్వాల్యుడేషన్ సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

## మరో ఐదు రోజులు వర్షాలు

**కొమరంభీమ్ ఆసిఫాబాద్‌కు రెడ్ అలెర్ట్ జారీ**

**ప్రజాపక్షం/హైదరాబాద్:** వాయుగుండం ప్రభావంతో రాష్ట్రంలో ఐదురోజులు భారీ వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు హెచ్చరించారు. దక్షిణ ఒడిశా తీరంలో ఏర్పడిన వాయుగుండం పశ్చిమ, వాయువ్య దిశగా కదిలి భవానీపట్నానికి 50 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందన్నారు. దక్షిణ ఒడిశా, దక్షిణ ఛత్తీస్‌గఢ్ మీదుగా పశ్చిమ వాయువ్యదిశగా కదులుతూ రాబోయే 12గంటల్లో అల్పపీడనంగా మారే అవకాశం ఉందని తెలిపారు. మంగళవారం ఆసిఫాబాద్ లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయన్నారు. ఈ క్రమంలో రెడ్ అలెర్ట్ జారీ చేశామన్నారు.

ఆదిలాబాద్, మంచిర్యాల జిల్లాలో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, నిర్మల్, జగిత్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, ములుగు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. బుధవారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని, ఎల్లో అలెర్ట్ జారీ చేశామన్నారు.

గురువారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం అధికారులు వివరించారు.





## ఐజెయు జాతీయ అధ్యక్షుడిగా బల్వీందర్ సింగ్

**సెక్రటరీ జనరల్‌గా డి. సోమసుందర్ ఏకగ్రీవ ఎన్నిక**

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజెయు) జాతీయ అధ్యక్షులుగా పంజాబ్‌కు చెందిన బల్వీందర్ సింగ్ జమ్ము, సెక్రటరీ జనరల్‌గా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన డి.సోమసుందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు సోమవారం ఐజెయు 2025 ఎన్నికల అధికారి మహేష్ కుమార్ సిన్హా ప్రకటించారు. త్వరలో జరగనున్న 11వ ఇండియన్ జర్నలిస్టుల యూనియన్ ప్లీనరీలో వీరు పదవీ బాధ్యతలు స్వీకరిస్తారు. అప్పటి నుంచి వీరి పదవీ కాలం ప్రారంభం కానున్నది. ఈ ఎన్నిక ప్రక్రియ జూన్ 30వ తేదీన ప్రారంభం కాగా, అధ్యక్షులుగా బల్వీందర్ సింగ్ జమ్మును, సెక్రటరీ జనరల్‌గా డి. సోమసుందర్‌ను బలపరుస్తూ 14 రాష్ట్రాల కమిటీలు ప్రతి పాదించాయి. ఈ నెల 11వ తేదీన ఐజెయు జాతీయ అధ్యక్షులు కె.శ్రీనివాసరెడ్డి, మాజీ అధ్యక్షులు ఎస్.ఎన్. సిన్హాల సమక్షంలో పాట్నాలో ప్రధాన ఎన్నికల అధికారి మహేష్ సిన్హాకు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఐజెయు జాతీయ అధ్యక్ష, సెక్రటరీ జనరల్ పదవులకు వీరి ఇద్దరి అభ్యర్థిత్వాలు తప్ప ఇతరులు ఎవరూ నామినేషన్లు దాఖలు చేయకపోవడంతో వీరు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి మహేష్ కుమార్ సిన్హా ప్రకటించారు. ఇదిలా ఉండగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో డి.సోమసుందర్, ఎపియుడబ్ల్యూజె సంఘానికి రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేశారు. ప్రస్తుతం ఐజెయు కార్యదర్శిగా ఉన్న సోమసుందర్, ఇప్పుడు సెక్రటరీ జనరల్‌గా ఎన్నికయ్యారు. ఐజెయు జాతీయ అధ్యక్షులు బల్వీందర్ సింగ్ జమ్ము, సెక్రటరీ జనరల్గా డి. సోమసుందర్‌లు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల ఐజెయు రాష్ట్ర కమిటీలు, జాతీయ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యుదాఘాతంతో 8మంది మృతి

**కోమాలో ఉన్న మరో యువకుడు..**
**చికిత్స పొందుతున్న మరో నలుగురు**



**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో 48 గంటల్లో వేరు వేరు ఘటనల్లో ఎనిమిది మంది విద్యుదాఘాతంతో మృతిచెందగా మరొకరు కోమాలో ఉన్నారు. మరో నలుగురు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆదివారం రాత్రి రామంతాపూర్‌లోని గోఖలేనగర్‌లో క్రిష్ణాష్టమి సందర్భంగా రథాన్ని లాగే క్రమంలో కరెంట్ వైర్లకు తగలడంతో రథంపై ఉన్న పదిమందిలో ఆరుగురు మృతి చెందగా మరో నలుగురు తీవ్రంగా గాయపడి గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. ఈ ఘటన నగర ప్రజలు మరవకముందే పాతబస్తీలో మరో విషాదం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. బండ్లగూడలో మంగళవారం తెల్లవారుజామున ఇద్దరు యువకులు విద్యుదాఘాతంతో ప్రాణాలు కోల్పోయారు. భారీ వర్షంలో వినాయకుడి విగ్రహం తీసుకెళ్తుండగా.. ట్రాక్టర్‌పై ఉన్న విగ్రహం కిరీటానికి హై టెన్షన్ వైర్లు తగిలాయి. ఈ దుర్ఘటనలో టోనీ(21), వికాస్ (20) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో యువకుడు అఖిల్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.ఇ క మూడో ఘటన బాగ్‌అంబర్‌పేట్‌లో చోటుచేసుకుంది. వినాయక మండపం ఏర్పాటు సందర్భంగా అదే బస్తీకి చెందిన రామ్ చరణ్ (24) విద్యుదాఘాతానికి గురయ్యాడు. ప్రస్తుతం అతను కాచిగూడలోని సాయికృష్ణ న్యూరో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. సాయి చరణ్ కోమాలోకి వెళ్లినట్లుగా అక్కడి డాక్టర్లు ప్రకటించారు.

# అంగన్‌వాడీ సేవల్లో తెలంగాణ అగ్రగామి


- 75 శాతం లబ్ధిదారులకు ఎఫ్ఆర్ఎస్ నమోదు ద్వారా హోం రేషన్
- కేంద్ర పోషణ్ ట్రాకర్‌లో వెల్లడి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** అంగన్‌వాడీ సేవల్లో తెలంగాణ మరో ముందడుగు వేసింది. లబ్ధిదారులకు నిజమైన పారదర్శకతతో పోషకాహారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక సాంకేతికతను వినియోగిస్తోంది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పోషణ్ ట్రాకర్ యాప్‌లో ఫేస్ రికగ్నిషన్ సిస్టంను సమగ్రంగా అనుసంధానం చేసింది. అంగన్‌వాడీ సిబ్బంది లబ్ధిదారుల వివరాలను మొదటిసారి నమోదు సమయంలో ఇకెవైసి, లైవ్ ఫోటో క్యాప్చర్ ద్వారా నమోదు చేస్తారు. ఆ తరువాత ప్రతి నెల హోం రేషన్ (టిహెచ్ఆర్) పంపిణీ సమయంలో ఫేస్ మాచింగ్ ప్రక్రియను అనుసరించి సరైన లబ్ధిదారునికే సరకులు అందజేస్తారు. ఈ విధానం వలన నిజమైన లబ్ధిదారులకే పోషకాహారం చేరుతుంది. పోషకాహారం పక్కదారి పట్టకుండా అడ్డుకట్ట వేయడంతో పాటు పారదర్శకత మరింత పెరుగుతుంది.తెలంగాణలో అంగన్‌వాడీల ద్వారా పోషకాహారాన్ని మెరుగు పరిచేందుకు ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తున్నారు. అయితే లబ్దిదారులకే పోషకాహారం అందించాలన్న ఉద్దేశంతో ఎఫ్ఆర్ఎస్ విధానాన్ని తెలంగాణలో పక్కాగా అమలు చేస్తున్నారు. మంత్రి ధనసరి అనసూయ సీతక్క వరుస సమీక్షలతో ఎఫ్ఆర్ఎస్ నమోదు శాతం గణనీయంగా పెరుగుతోంది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 18,59,978 మంది హోమ్ రేషన్ (టిహెచ్ఆర్) లబ్దిదారులు ఉన్నారు. వీరిలో 74.32 శాతం మందికి ఇప్పటికే ఫేస్ రికగ్నిషన్ సిస్టం (ఎఫ్ఆర్ఎస్) ద్వారా పోషకాహారం పంపిణీ జరుగుతోందని కేంద్ర పోషణ్ ట్రాకర్‌లో వెల్లడైంది. అంటే లక్షిత లబ్ధిదారులే సద్వినియోగం చేసుకునే విధంగా తెలంగాణ ప్రభుత్వం పారదర్శకతను అమలు చేస్తోంది. ఈ విధానం వలన పాలు, గుడ్లు, బాలామృతం వంటి పోషకాహార సరుకు లు ఎటువంటి దారి మళ్లింపులు లేకుండా నేరు గా లబ్ధిదారుల చేతికి చేరుతున్నాయి. ప్రభుత్వం దీన్ని ఇంకా విస్తరించి 90 శాతం కవరేజ్ లక్ష్యం గా నిర్ణయించుకుంది. ఆ దిశగా అంగన్ వాడీ సిబ్బందికి శిక్షణ ఇచ్చి, సాంకేతిక వనరులను మరింతగా వినియోగించేందు కు చర్యలు ప్రారంభించింది. రాబోయే నెలల్లో మరింత మంది లబ్ధిదారులు ఈ వ్యవస్థలో నమోదు కాబోతున్నారు. ఈ సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.ధనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ, ఫేస్ రికగ్నిషన్ సిస్టం వలన లబ్ధిదారులకే సరుకులు అందుతున్నాయి. ఇది పోషకాహారం పంపిణీని మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మార్చింది. తెలంగాణ ఈ విషయంలో దేశానికే ఆదర్శంగా నిలిచింది. మా లక్ష్యం 90 శాతం కంటే ఎక్కువ నమోదు సాధించడం. ప్రతి చిన్నారికి, ప్రతి తల్లికి సరైన సమయానికి పోషకాహారం చేరేలా ప్రభుత్వం చేపట్టిన చర్యలు సానుకూల ఫలితాలనిస్తున్నాయి అని పేర్కొన్నారు. అంగన్‌వాడీ సేవల్లో ఎఫ్ఆర్ఎస్ వినియోగంతో విశేష ప్రగతిని సాధించిన మహిళా, శిశు సంక్షేమ శాఖ సిబ్బందిని మంత్రి సీతక్క ప్రత్యేకంగా అభినందించారు.



# ఫోటో జర్నలిస్టుల సంక్షేమానికి చర్యలు చేపడుతాం

**ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**




**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఒక్క ఫోటో వెయ్యి భావాలను తెలియచేస్తుందని, రాష్ట్రంలో ఫోటో జర్నలిస్టుల వృత్తి నైపుణ్యాన్ని మరింతగా పెంపొందించేందుకు, వారి సంక్షేమానికి చర్యలు చేపడుతామని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫి దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంగళవారం హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ నిర్వహించిన ఫొటోగ్రఫి పోటీలలో విజేతలకు నగదు బహుమతులు అందజేసి దుశ్శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు. కార్యక్రమానికి అతిధులుగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస రెడ్డి, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ సి.హెచ్.ప్రియాంక, సిఎం కార్యాలయం సిపిఆర్ఓ గుర్రం మల్సూర్ హాజరయ్యారు. సభలో మంత్రి మాట్లాడుతూ కాలాన్ని బంధించి మధుర స్మృతులను అందించే శక్తి ఒక్క ఫోటోజర్నలిస్టులకే ఉంటుందని, ఈ ఫొటో జర్నలిస్టులను ప్రోత్సహించే దిశగా ప్రతీ ఏటా ప్రపంచ ఫోటోగ్రఫి డే అధికారికంగా నిర్వహించి, ఫోటో కాంపిటిషన్‌లో విజేతలకు నగదు బహుమతులు, జ్ఞాపికలను ప్రదానం చేస్తున్నామన్నారు. మాయని జ్ఞాపకాల, తీయని కల ఫొటోగ్రఫీ అని, ఎన్నో దశాబ్దాలు గడిచినా ఒక్క ఫోటో మాయని గత స్మృతులను తెలియచేస్తుందని అన్నారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్యోదంతాన్ని మంత్రి ప్రస్తావిస్తూ ఆ సంఘటనలో ఉన్న ఫోటోగ్రాఫర్ తీసిన ఫొటో ద్వారానే హంతకులను పట్టుకున్నారని గుర్తుచేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేది ఫోటోజర్నలిస్టులన్నారు. స్వాతంత్ర్యోద్యమం నుండి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రచార మాధ్యమాలు కీలక పాత్ర వహిస్తున్నాయని, వీటిలో ఫోటోగ్రఫీకి అత్యంత ప్రాధాన్యత ఉందన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక మాట్లాడుతూ కాలం గడచినా, ఫోటోలు మాత్రం చెక్కుచెదరకుండా ఉండి మధుర స్మృతులను మిగులుస్తాయన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని సమాచార శాఖ ఆధ్వర్యంలో గత 28 ఏళ్లుగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈసారి 5 విభాగాలకు నిర్వహించిన ఫోటో కాంపిటీషన్ కు 94 మంది పాల్గొని 744 ఫోటోలను పంపించారని చెప్పారు. ఫోటోగ్రఫీరంగంలో నిష్ణాతులైన వారితో ఏర్పాటుచేసిన ప్రత్యేక కమిటీ విజేతలను ఎంపిక చేసిందని వివరించారు. ప్రధానంగా, రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్ళు, చేయూత, రాజీవ్ యువ వికాసం, జనరల్ అనే ఐదు విభాగాలుగా ఎంట్రీలను ఆహ్వానించి ప్రతీ విభాగానికి 8బహుమతులను ప్రకటించామని తెలియచేశారు.


**గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్**

EE-Div16/EE/Divn.16//(SBN)/GHMC

NIT No. 22/Cir-16/Engg-Div-16/SBZ/GHMC/2025-26 తేది: 18.08.2025

**పని వివరణ:** జిహెచ్ఎంసి, సికింద్రాబాద్ జోన్, అంబర్‌పేట్ సర్కిల్-16లో సివిల్ పనులు, **మొత్తం టెండర్ విలువ:** రూ.14.00 లక్షలు **క్ర.సం.1 నుండి 3 వరకు, ప్రారంభ తేది:** 18.08.2025న మ.3.00గం.ల నుండి, **బిడ్ స్వీకరణకు ఆఖరి తేది & సమయం:** 21.08.2025న మ.3.15గం.ల వరకు, **శ్రీమతి డి.ఆశలత, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,** డివిజన్-16, సర్కిల్-16, అంబర్‌పేట్, సికింద్రాబాద్ జోన్, జిహెచ్ఎంసి. **సెల్: 9963550657 / 6309919062.** సంప్రదించవలసిన చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-16, ఎస్‌బిజెడ్, జిహెచ్ఎంసి అబిడ్స్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్. మరిన్ని వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.tender.telangana.gov.inలో చూడవచ్చు.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-16, ఎస్‌బిజెడ్, జిహెచ్ఎంసి.

DIPR R.O. No. : 6673-PP/CL/ADVT/1/2025-26, Date: 19-08-2025



**గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్**

సూపరింటెండింగ్ ఇంజనీర్, చార్మినార్ జోన్.

NIT No. 17/SE(M)/CRZ/GHMC/25-26 టెండర్ ప్రకటన తేది: 18.08.2025

**క్ర.సం.1, పని వివరణ:** నెం.15 సివిల్ పనులు, **అంచనా విలువ:** రూ.1380.00 లక్షలు, **బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది / ఆఖరి తేది & సమయం:** డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 20.08.2025న సా.05.00గం.ల నుండి, బిడ్స్ స్వీకరణకు ఆఖరి తేది & సమయం: 28.08.2025న మ.03.30గం.ల వరకు, **అధికారి పేరు & చిరునామా:** శ్రీ వై.మహేశ్వర్‌రెడ్డి, సూపరింటెండింగ్ ఇంజనీర్, చార్మినార్ జోన్, జిహెచ్ఎంసి, పూల్‌బాగ్, బాబానగర్. ఫోన్: 7993354273. మరిన్ని వివరాలకు https://tender.eprocurement.gov.in లో చూడవచ్చు.

సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎం), చార్మినార్ జోన్, జిహెచ్ఎంసి.

DIPR R.O. No. : 6724-PP/CL/ADVT/1/2025-26, Date: 19-08-2025



**సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం**

తెలంగాణ రాష్ట్ర విద్య & సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్ : హైదరాబాద్

ఇ-ప్రొక్యూర్‌మెంట్ నోటీస్

టెండర్ నోటీస్ నెం. SE/TGEWIDC/HYD/NIT/460 to 470/2025-26, తేదీ: 18-08-2025

అర్హత కలిగిన కాంట్రాక్టర్లు అందరి నుంచి ఈ క్రింది వాటి కోసం టెండర్లు ఆహ్వానించబడ్డాయి.(1) మక్తల్ వద్ద నున్న కెజిబివికి 2 నుండి 6వరకు C/o CRs. ల్యాబ్ & టాయిలెట్లు, పూర్వపు మహబూబ్‌నగర్ కెజివిబిలో 7నుండి 9 వరకు మరమ్మతులు, జోగులాంబ గద్వాల్‌లోని TGSWRSలో 10నుండి 12వరకు M&R వర్క్స్, మహబూబ్‌నగర్ జిల్లాలోని నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట్ మరియు కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గాలలో C/o టాయిలెట్ బ్లాక్‌లు (రూ.12లక్షలు నుండి 350.00లక్షలు).

**టెండర్ల స్వీకరణ చివరి తేదీ మరియు సమయం : 04.09.2025 సాయంత్రం 4గంటల వరకు**

పూర్తి వివరాల కోసం https://tender.telangana.gov.inలో చూడవచ్చు. లేదా సూపరింటెండెంట్ ఇంజినీర్, TGEWIDC, 3rd బ్లాక్, 4th ఫ్లోర్, రాజీవ్ విద్యా మిషన్ బిల్డింగ్, SCERT కాంపౌండ్, Opp: E-Gate, ఎల్.బి.స్టేడియం, హైదరాబాద్‌లోని కార్యాలయంలో స్వయంగా గానీ, ఫోన్ నెంబర్: 29565991లో కానీ సంప్రదించవచ్చు.

సం/- సూపరింటెండింగ్ ఇంజినీర్, TGEWIDC, హైదరాబాద్.

DIPR R.O. No. : 6692-PP/CL/ADVT/1/2025-26, Date: 19-08-2025



**వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయము: సూర్యాపేట :: జిల్లా సూర్యాపేట**

నెం.వ్య,మా.క./సూ/ఎ/టెండర్/09/2025-26 టెండర్ నోటీసు తేది: 19.08.2025

సూర్యాపేట మార్కెట్ యార్డులో ఈ క్రింద తెలిపిన పనుల నిర్వాహణకు ఆసక్తి గల వారి నుండి టెండర్లు (తేది:01-09-2025 నుండి తేది: 31-08-2026 కాలపరిమితికి ఆహ్వానించనైనది.

| క్ర.సం. | పని పేరు | షెడ్యూల్ ధర రూ. | ధరావత్తు రూ. |
|---|---|---|---|
| 1. | పారిశుద్ధ్య నిర్వహణ (యార్డు క్లీనింగ్) | రూ. 2,000/- | రూ. 10,000/-లు |
| 2. | మరుగుదొడ్ల నిర్వహణ | రూ. 1,000/- | రూ. 5,000/-లు |
| 3. | క్యాంటీన్ నిర్వహణ | రూ. 500/- | రూ. 3,000/-లు |

**ధరావతు:-** డి.డి. రూపంలో 'సెలక్షన్ గ్రేడ్ సెక్రెటరీ, వ్యవసాయ మార్కెట్ కమిటి, సూర్యాపేట గారి పేరున సమర్పించగలరు.
**షెడ్యూళ్ళ అమ్మకం:** తేది: 21.08.2025 నుండి తేది: 28.08.2025 వరకు (టెండరు షెడ్యూల్ ధర మొత్తము రూపాయలు తిరిగి చెల్లించబడదు మరియు మరొకరి పేరున మార్చబడదు).
**టెండర్ షెడ్యూళ్లు సమర్పించుట:** తేది: 29.08.2025న ఉదయం. 10.30 ని.ల నుండి మధ్యాహ్నము 3.00గం.ల వరకు.
**టెండర్ షెడ్యూళ్లు తెరచుట:** తేది: 29.08.2025న సాయంత్రం గం.3.30 ని.లకు.
టెండర్ షెడ్యూళ్ళు మరియు ఇతర వివరముల కొరకు కార్యాలయము పని దినములలో సంప్రదించగలరు. టెండరు అమోదించుటకు లేదా ఏ కారణము చూపకనే తిరస్కరించుటకు లేక వాయిదా/రద్దు వేయుటకు ఈ క్రింది సంతకము దారునకు అధికారం కలదు.

సం/- ఉన్నత శ్రేణి కార్యదర్శి, వ్యవసాయ మార్కెట్ కమిటి, సూర్యాపేట.

DIPR R.O. No. : 6700-PP/CL/ADVT/1/2025-26, Date: 19-08-2025



# జనరల్
STATE & REGIONAL NEWS

## ఎన్‌టిఆర్ కుమారుడు జయకృష్ణ భార్య పద్మజ కన్నుమూత

ప్రజాపక్షం/హైదరాబాద్ : నందమూరి కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటుడు ఎన్.టి.రామారావు తనయుడు నందమూరి జయకృష్ణ సతీమణి పద్మజ మంగళవారం ఉదయం మృతి చెందారు. హైదరాబాద్‌లోని ఫిలింనగర్‌లో ఉన్న వారి నివాసంలో ఆమె తుది శ్వాస విడిచినట్లు కుటుంబ వర్గాలు వెల్లడించాయి. రాజమండ్రి ఎంపి, బిజెపి నాయకురాలు దగ్గుబాటి పురందేశ్వరి భర్త, మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావుకు పద్మజ స్వయానా సోదరి. పద్మజ మరణ వార్త తెలియగానే నందమూరి, దగ్గుబాటి కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. పద్మజ మరణవార్త తెలుసుకున్న ఏపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆయన కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జయకృష్ణ కుటుంబాన్ని పరామర్శించేందుకు, పద్మజ భౌతిక కాయానికి నివాళులు అర్పించేందుకు వారు అమరావతి నుంచి హైదరాబాద్‌కు చేరుకున్నారు.

# కీలక ఖనిజ రంగంలోకి సింగరేణి

### వేలంలో కర్ణాటక దేవదుర్గ్ లోని బంగారం, రాగి గనుల అన్వేషణ లైసెన్స్ సొంతం



ప్రజాపక్షం/హైదరాబాద్ : సింగరేణి సంస్థ కీలక ఖనిజరంగంలోకి ప్రవేశించాలన్న రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం కార్యరూపం దాల్చింది. కర్ణాటకలోని దేవ దుర్గ్‌లోని బంగారం, రాగి గనుల అన్వేషణ లైసెన్స్ కోసం కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని గనుల మంత్రిత్వ శాఖ నిర్వహించిన ఆన్‌లైన్ వేలంలో 37.75 శాతం రాయల్టీ ని కోట్ చేయడం ద్వారా సింగరేణి ఎల్1 బిడ్డర్‌గా నిలిచినట్లు సంస్థ సిఎండీ ఎన్.బలరామ్ మంగళవారం తెలిపారు. తద్వారా కీలక ఖనిజాన్వేషణలో సింగరేణి శుభారంభం చేసినట్లు అయిందన్నారు.సింగరేణిని ఇతర రంగాల్లోకి విస్తరించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా చేస్తున్న ప్రయత్నంలో తొలి విజయాన్ని సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. రానున్న ఐదేళ్లలో ఈ గనుల్లో అన్వేషణను పూర్తి చేస్తామని ఆయన వెల్లడించారు.

**ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అభినందనలు**

బొగ్గు మైనింగ్‌లో 136 ఏళ్ల సుదీర్ఘ అనుభవం ఉన్న సింగరేణి సంస్థ తొలిసారిగా బంగారం, రాగి గనుల అన్వేషణ లైసెన్సును వేలం ద్వారా దక్కించుకోవడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు హర్షం ప్రకటించారు. సింగరేణి సంస్థ తనకున్న అపారమైన అన్వేషణ అనుభవం, బొగ్గు తవ్వకం అనుభవంతో కీలక ఖనిజాల అన్వేషణలోనూ దేశంలో ఒక అగ్రగామి సంస్థగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో సింగరేణి అంతర్జాతీయ సంస్థగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని సంస్థ సిఎండి ఎన్.బలరాముకు, ఉద్యోగులందరికీ అభినందనలు తెలియజేశారు.

**త్వరలోనే కర్ణాటకలో సింగరేణి అన్వేషణ**

కర్ణాటక దేవదుర్గ్ లోని బంగారం, రాగి నిక్షేపాలు ఉన్న ఈ ప్రాంతంలో సింగరేణి అన్వేషణ విభాగం ఆధ్వర్యంలో త్వరలో పరిశోధలను ప్రారంభించనుంది. అన్వేషణల అనంతరం తుది ఫలితాలను కేంద్ర ప్రభుత్వానికి నివేదిక రూపంలో సమర్పించనుంది. అనంతరం కేంద్రం ఈ గనులను మైనింగ్ కోసం వేలంలో వేస్తుంది. ఈ వేలంలో ఆ గనులను సింగరేణి, ఇతర సంస్థలు దక్కించుకోవడానికి అవకాశం ఉంటుంది . అయితే మైనింగ్ కోసం ఈ గనులను దక్కించుకున్న సంస్థలు రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయల్టీలో 37.75 శాతాన్ని ఆ గని జీవిత కాలం పాటు సింగరేణికి చెల్లించాల్సి ఉంటుంది. ఈ అన్వేషణ కోసం సుమారు రూ.90 కోట్ల వ్యయం కానుండగా ఇందులో రూ.20 కోట్లను కేంద్ర ప్రభుత్వం సబ్సిడీగా చెల్లించనుంది.

**మూడు గనుల వేలంలో పాల్గొన్న సింగరేణి...**

కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది మార్చి 13వ తేదీన మొత్తం 13 కీలక ఖనిజాల అన్వేషణ లైసెన్స్‌ల కోసం వేలం ప్రక్రియను ప్రారంభించింది. ఇందులో సింగరేణి సంస్థ పాలుపంచుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించింది. ఈ నేపథ్యంలో అన్వేషణకు అనువైన బ్లాక్లపై సింగరేణి నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేసి అధ్యయనం చేశారు.. అనంతరం మధ్య ప్రదేశ్ లోని పదార్‌లోని ప్లాటినమ్ గ్రూప్ ఎలిమెంట్స్ బ్లాక్, ఆంధ్రప్రదేశ్‌లోని చంద్రగిరి వద్ద ఉన్న ఒంటిల్లులోని రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ బ్లాక్, కర్ణాటకలోని బంగారం, రాగి బ్లాక్లు తమకు అనువైనవని గుర్తించారు.. వీటి కోసం ఈ నెల 13, 14, 19 తేదీల్లో కేంద్ర ప్రభుత్వం ఆన్లైన్ వేలం నిర్వహించింది. ఇందులో ఈ నెల 19వ తేదీన జరిగిన వేలంలో కర్ణాటకలోని దేవదుర్గ్లోని బంగారం, రాగి బ్లాక్ల అన్వేషణ లైసెన్సును సింగరేణి దక్కించుకుంది.

# వారంలో రాష్ట్రానికి 62 వేల మెట్రిక్ టన్నుల యూరియా

### తెలంగాణ ఎంపిలకు హామీనిచ్చిన కేంద్ర మంత్రి జె.పి. నడ్డా హామీ



ప్రజాపక్షం/హైదరాబాద్ : తెలంగాణలో నెలకొన్న యూరియా కొరతపై కేంద్ర ఎరువుల శాఖ మంత్రి జె.పి. నడ్డాను తెలంగాణ కాంగ్రెస్ ఎంపిలు కలిశారు. ఈ సందర్భంగా ఆయన వచ్చే వారం రోజుల్లో రాష్ట్రానికి 62 వేల మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ఎంపిల ఫోరమ్ చైర్మన్ డాక్టర్ మల్లు రవి ఆధ్వర్యంలో ఎంపిలు మంగళవారం మంత్రిని కలిశారు. ఈ సమావేశం అనంతరం ఎంపి చామల కిరణ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కేంద్ర మంత్రి ఇప్పటికే 14 వేల మెట్రిక్ టన్నుల యూరియాను రాష్ట్రానికి పంపించారని, ఇది ఒకటి రెండు రోజుల్లో రాష్ట్రానికి చేరుకుంటుందని చెప్పారు. మిగిలిన 48 వేల మెట్రిక్ టన్నుల యూరియాను వారం రోజుల్లోగా అందిస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. గత వారం రోజులుగా తాము యూరియా సమస్యపై పోరాడుతున్నామని, పార్లమెంట్‌లో వాయిదా తీర్మానం కూడా ప్రవేశపెట్టామని ఎంపి కిరణ్ రెడ్డి చెప్పారు. ఈ సమస్య పరిష్కారం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వర రావు నేరుగా కేంద్ర మంత్రి జె.పి. నడ్డాను కలిశారని, తాము కూడా పలుమార్లు ఆయనను కలిసి ఒత్తిడి తేవడం వల్లే కేంద్రం యూరియా సరఫరా చేసేందుకు ముందుకొచ్చిందని ఆయన వివరించారు. ఈ పోరాటం వల్ల రైతులకు కొంత ఉపశమనం లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

**తెలంగాణకు యూరియా వాటా ఇవ్వాలి : మహేశ్ కుమార్ గౌడ్**

తెలంగాణకు రావలసిన యూరియా వాటాను తక్షణమే విడుదల చేయాలని టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గాంధీ భవన్‌లో విలేకరులతో మాట్లాడిన ఆయన, కేంద్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీపై ఉన్న అక్కసుతోనే రాష్ట్రానికి రావలసిన వాటాను అడ్డుకుంటోందని ఆరోపించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై కేంద్రం సవితి తల్లిలా వ్యవహరిస్తోందంటూ ఆరోపించారు. తెలంగాణకు రావాల్సిన యూరియా కోసం తమ పార్టీ ఎంపీలు పార్లమెంట్ వద్ద ఆందోళన చేస్తున్నారన్నారు. పార్టీ ఎంపిల ఆందోళనకు ప్రియాంక గాంధీ కూడా మద్దతు పలికారన్నారు. యూరియా కోసం రైతులు రహదారి పైకి వచ్చి ఆందోళన చేస్తున్నారని తెలిపారు. యూరియా కొరతతో రాష్ట్రంలోని రైతులు తీవ్ర ఆందోళన చెందుతుంటే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఢిల్లీలో పడుకున్నారని మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ వంటి నాయకుల తీరు సరికాదని ఆయన అన్నారు. యూరియా సమస్యపై ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రానికి లేఖలు రాశారని ఆయన తెలిపారు. ఈ యూరియా కొరత వెనుక బిజెపి, బిఆర్‌ఎస్ మధ్య రహస్య ఒప్పందం ఉందని మహేశ్ కు మార్ గౌడ్ ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయడానికి బిజెపి, బిఆర్ ఎస్ పార్టీలు కలిసి కుట్రలు స్తున్నాయని ఆ యన తీవ్రంగా విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఇటువంటి రాజకీయాలు మంచి పద్ధతి కాదని ఆయన హితవు పలికారు. తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన యూరియా వాటా ఇవ్వాల్సిందిగా ఈ సందర్భంగా కేంద్రానికి ఆయన విజ్ఞప్తి చేశారు.

**ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ప్రకటించడం సంతోషంగా ఉంది..**

ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సుదర్శన్ రెడ్డిని ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. అయితే జస్టిస్ సుదర్శన్ రెడ్డి నీతికి నిజాయితీకి ప్రతీక అని అన్నారు. అలాంటి వ్యక్తిని ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేయడం పట్ల మహేష్ కుమార్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు.. సుప్రీంకు ఆధారాలు సమర్పించనున్న సిట్ అధికారులు

### ఎ1 ప్రభాకర్‌రావు బెయిల్ రద్దుపై 25న విచారణ

ప్రజాపక్షం /హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎ1 నిందితుడైన ఎస్ఐబి మాజీ చీఫ్ ప్రభాకర్ రావును అరెస్టు చేసేందుకు కావాల్సిన ఆధారాలను సిట్ అధికారులు సిద్ధం చేశారు. ఈ ఆధారాలను ఈ నెల 25న సుప్రీం కోర్టుకు సమర్పించే పనిలో సిట్ అధికారులు నిమగ్నమయ్యారు. ప్రభాకర్‌రావును 25 వరకు అరెస్టు చేయవద్దని సుప్రీం మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే ప్రభాకర్‌రావు బెయిల్ రద్దు చేయాలని, ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్‌రావు చేసిన నేరాలకు సంబంధించి పూర్తి చిట్టాను సిట్ అధికారులు విచారణ సందర్భంగా సుప్రీం కోర్టుకు తెలియజేయనున్నారు. గత నెల 22న మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని సిట్ అధికారులు విచారణ చేసి ఆమె వాంగ్మూలాన్ని రికార్డు చేశారు. ప్రత్యేక ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబి) మాజీ అధికారి ప్రభాకర్ రావు, ఫోన్ టాపింగ్ కోసం సమర్పించిన 618 ఫోన్ నంబర్ల జాబితా ఫోన్ ట్యాపింగ్ సమీక్ష కమిటీకి వచ్చిన సందర్భంలో తాను సంతకం చేశారని తెలిపారు. ఆ ఫోన్ నెంబర్లు అన్ని కూడా మావోయిస్టుల అనుబంధం ఉన్నవిగా ప్రభాకర్‌రావు చూపించారని వాంగ్మూలం ఇచ్చారు. ఆ నెంబర్లపై సమీక్ష చేయడానికి సమయం లేకుండా వాటిని డిపార్ట్మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ (డిఓటి)కి పంపించారు. ఫలితంగా, ఈ ఫోన్లపై టాపింగ్ అనుమతులు పొందడం జరిగిందన్నారు. ప్రభాకర్ రావు, ఈ ట్యాపింగ్ ఆదేశాలు ‘తదుపరి అధికారుల‘ సూచనల మేరకు చేశానని సిట్‌కు తెలిపిన విషయం తెలిసిందే. ఫోన్ ట్యాపింగ్ రివ్యూ కమిటిని పక్కదారి పట్టించి ప్రభాకర్‌రావు అనుమతులు పొందారని తెలిస్తుంది. దీంతో సిట్ అధికారులు ప్రభకర్‌రావు చేసిన ఈ తప్పిందాన్ని కూడా సుప్రీం కోర్టుకు వివరించనున్నారు. ఇందుకు డిజిపి జితేందర్, మాజీ సిఎస్ శాంతికుమారిల వాంగ్మూలాను విచారణ సందర్భంగా కోర్టుకు సిట్ అధికారులు తెలపనున్నారు. ఏదిఏమైనా ఈ కేసులో ప్రభాకర్‌రావు అరెస్టు తప్పదని సిట్ అధికారులు ధైర్యంగా ఉన్నారు. అందుకు కావాల్సిన సాక్ష్యాధారాలను వారు సేకరించినట్లుగా తెలిసింది.

## రాష్ట్రంలో 23 నుండి 31 వరకు జాతీయ క్రీడా దినోత్సవాలు

### క్రీడా వేడుకల పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి



ప్రజాపక్షం/హైదరాబాద్: దేశంలో ఏ రాష్ట్రం నిర్వహించనంత ఘనంగా తెలంగాణ రాష్ట్రం జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు నిర్వహించబోతుందని రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. మినిస్టర్స్ క్వార్టర్స్ లోని ఆయన నివాసంలో మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలపోస్టర్ ను అయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రిగా మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రం కూడా నిర్వహించినంత ఉత్సాహభరితంగా దాదాపు తొమ్మిది రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా జాతీయ క్రీడ దినోత్సవ వేడుకలను నిర్వహించబోతున్నామని ఆయన అన్నారు. ఈ నెల 23వ తేదీ నుండి 31వ తేదీ వరకు హైదరాబాద్ నగరంలోని స్పోర్ట్స్ అథారిటీ క్రీడా ప్రాంగణాలతో పాటు అన్ని జిల్లా కేంద్రాల్లో వివిధ క్రీడా కార్యక్రమాలకు రూపకల్పన చేశామని తెలిపారు. ఈ ఉత్సవాలలో ఏడాది వయసున్న పిల్లల నుంచి 70 ఏళ్లకు పైబడిన సీనియర్ సిటిజన్స్ వరకు ఈ కార్యక్రమాలలో పాల్గొనే విధంగా రోజుకొక కార్యక్రమం చొప్పున రూపకల్పన చేశామని తెలిపారు. క్రీడల పట్ల అవగాహన ఆలోచన ఆచరణ అన్న విధంగా ఈ జాతీయ క్రీడా దినోత్సవాల సం దర్భంగా పెద్ద ఎత్తున క్రీడాభిమానులు పాల్గొనే వి ధంగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు యావత్ క్రీడా కుటుంబ సభ్యులు మద్దతు తెలియజేయాలని ఆయన కోరారు. స్పోర్ట్స్ అథారిటీ చై ర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ.. గత సంవత్సరం జాతీయ క్రీడా దినోత్సవాన్ని మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించిన ఘనత తెలంగాణ రాష్ట్రానికి దక్కిందని అదేవిధంగా ఈ సంవత్సరం కూడా తొమ్మిది రోజులపాటు ఉత్సవాలు నిర్వహించబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున క్రీడాకారులను క్రీడాభిమానులను భాగస్వామ్యం చేయబోతున్నామని తెలిపారు.

## ఫొటోలు కళాత్మకంగా తీయడం అంత సులభం కాదు

### బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



ప్రజాపక్షం/హైదరాబాద్ : ఫోటోలు సందర్భాన్నిబట్టి కళాత్మకంగా బంధించచడం అంత సులభం కాదని, దానికి మంచి నైపుణ్యం, గ్రహణశక్తి ఉండాలని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. 186 వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా తెలంగాణ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ నిర్వహించిన 23వ రాష్ట్రస్థాయి న్యూస్ ఫోటో కాంటెస్ట్ ఫోటో ఎగ్జిబిషన్‌ను బషీర్‌బాగ్‌లోని టియూడబ్ల్యూజె కార్యాలయ ఆడిటోరియంలో మంగళవారం బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ ఫోటో కాంటెస్ట్ లో ప్రతిభ కనబరిచిన ఫోటో గ్రాఫర్లను మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫోటోజర్నలిస్టులందరికి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి మాట్లాడుతూ తను విద్యార్థి సంఘ నాయకుడిగా టిడిపి ప్రభుత్వ హాయంలో, ఆ తర్వాత తెలంగాణ ఉద్యమ సమయంలో, బిఆర్‌ఎస్ ప్రభుత్వం హయాంలో చేసిన అనేక పోరాటాలకు సంబంధించిన చిత్రాలను చూస్తున్నపుడు గతాన్ని గుర్తు చేస్తుంటాయని, అవే మన జ్ఞాపకాలని అన్నారు. ఫోటోగ్రఫి అభిరుచి అందరికీ రాదని, మంచి నైపుణ్యం ఉండాలని, ఫోటోగ్రాఫర్స్ లో వుండే కళాత్మకత, క్షణాల్లో ఆలోచించే నైపుణ్యంతో కెమెరాలో బంధించే చిత్రం చిరస్థాయిగా మిగులుతాయన్నారు. 1995 నుండి 30 సంవత్సరాలుగా ఉన్న తను ఉద్యమంలో పాల్గొన్న చిత్రాలను ఫైల్ చేసుకుని ఆ స్మృతులను సమీకరించుకుంటానన్నారు. ఫోటో గ్రాఫర్ ల సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి పొంగులేటి సానుకూలంగా ఉన్నారని, సమస్యలను మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకు పోతామనితెలిపారు. మీడియా అకాడమీ చైర్మన్ మాట్లాడుతూ కృతిమ మేధస్సు రాకతో ఫోటో గ్రాఫర్లకు భాద్యత మరింత పెరిగిందన్నారు. ఫోటో గ్రాఫర్లు తమ నైపుణ్యాన్ని మరింత మెరుగు పర్చు కోవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎంఎల్‌ఎ డాక్టర్ రాజేష్ రెడ్డి, తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టియుడబ్ల్యూజె) రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ, తెలంగాణ రాష్ట్ర ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు గంగాధర్, ప్రధాన కార్యదర్శి హరి, టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.రాజేష్, అనీల్ తదితరులతో పాటు పలువురు సీనియర్ ఫోటో జర్నలిస్టులు పాల్గొన్నారు.

## విద్యుత్ స్తంభాలపై కేబుల్ వైర్లు తొలగించండి

### అధికారులను ఆదేశించిన డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు



ప్రజాపక్షం/హైదరాబాద్:విద్యుత్ స్తంభాలపై ప్రాణాంతకంగా మారిన కేబుల్ వైర్లను వెనువెంటనే యుద్ధ ప్రాతిపదికన రాష్ట్రవ్యాప్తంగా తొలగించాలని డిప్యూటీ సిఎం, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఉన్నతాధికారులను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో మంగళవారం విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని డిప్యూటీ సిఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. మానవీయ కోణంలో ఆలోచించి కేబుల్ వైర్లను తొలగించాలని గత సంవత్సర కాలంగా కేబుల్ ఆపరేటర్లకు పలుమార్లు నోటీసులు ఇచ్చాం, కావలసిన సమయం ఇచ్చాం అయినావారు స్పందించకపోవడంతో ప్రజల ప్రాణానికి ముప్పు ఏర్పడిందని డిప్యూటీ సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని యావత్ అధికారులు, సిబ్బంది విద్యుత్ స్తంభాలపై కేబుల్ వైర్లను తొలగించే కార్యక్రమంపై దృష్టి పెట్టాలని డిప్యూటీ సిఎం ఆదేశించారు. ఎలాంటి అనుమతులు లేకుండా విద్యుత్తు కనెక్షన్లు ఏర్పాటు చేసుకుంటే అధికారులు, సిబ్బంది వెంటనే కఠినంగా స్పందించాలని వాటిని తొలగించాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఎక్కడైనా విద్యుత్ కనక్షన్ తీసుకునేవారు విద్యుత్ శాఖ సిబ్బంది సహాయంతోనే ఏర్పాటు చేసుకోవాలని, సాంకేతిక పరిజ్ఞానం లేని వ్యక్తుల ద్వారా విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేసుకోవడం మూలంగా ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో అండర్ గ్రౌండ విద్యుత్ కేబుల్ ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని అధికారులకు డిప్యూటీ సీఎం ఆదేశించారు. అండర్ గ్రౌండ విద్యుత్ కేబుల్ ఏర్పాటుకు సంబంధించి కన్సల్టెంట్ సమర్పించిన డిపిఆర్ (డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్) పై సమావేశంలో చర్చించారు. సాగునీరు సమృద్ధిగా అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో వివిధ ఎత్తిపోతల పథకాల కింద విద్యుత్ సరఫరా, వినియోగం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, ట్రాన్స్‌కో సిఎండి కృష్ణ భాస్కర్, జెన్‌కో సిఎండి. హరీష్, ఎస్‌పిడిసిఎల్ సిఎండి ముషారఫ్ ఫారుకి, ఎన్‌పిడిసిఎల్ సిఎండి వరుణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జస్టిస్ సుదర్శన్‌రెడ్డిది ఉన్నత వ్యక్తిత్వ

### డాక్టర్ కె.నారాయణ



హైదరాబాద్ : భారత ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఇండియా కూటమి ప్రతిపాదించిన అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ఉన్నతమైన వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి అని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ అన్నారు. ఆయన అత్యంత గౌరవనీయులైన వారు అని, తనకు బాగా తెలుసునని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన అభ్యర్థిత్వానికి సిపిఐ మద్దతు తెలియజేస్తున్నదని అన్నారు.

## మాజీ ఎంపి రంజిత్‌రెడ్డి ఇంట్లో ఐటి సోదాలు

### హైదరాబాద్, నెల్లూరు, బెంగళూరు తదితర చోట్ల సోదాలు

ప్రజాపక్షం/హైదరాబాద్: బిఆర్‌ఎస్ మాజీ ఎంపి రంజిత్ రెడ్డి నివాసంలో ఆదాయపు పన్ను శాఖ అధికారులు సోదాలు నిర్వహించారు. డిఎస్ఆర్ గ్రూప్ కన్‌స్ట్రక్షన్ సంస్థతో లావాదేవీలు జరిపిన కారణంగా ఐటీ అధికారులు ఈ సోదాలు చేపట్టారు. సంస్థ సిఇఒ సత్యనారాయణ రెడ్డి, ఎండి సుధాకర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి ఇళ్లు, కార్యాలయాల్లో కూడా సోదాలు జరిగాయి. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఎస్ఆర్ నగర్, సూరారంతో పాటు నెల్లూరు, బెంగళూరు తదితర ప్రాంతాల్లో మొత్తం 15 బృందాలుగా విడిపోయి సోదాలు చేశారు. గత కొన్నేళ్లుగా సంస్థ చేసిన చెల్లింపులు, బకాయిలు వంటి అంశాలపై అధికారులు ఆరా తీస్తున్నారు. ఉదయం 5 గంటల ప్రాంతం నుంచి సిఆర్‌పిఎఫ్ సెక్యూరిటీ మధ్య సోదాలు కొనసాయి. రాత్రి వరకు ఈ సోదాలు కొనసాగుతునే ఉన్నాయి.

## కాళేశ్వరం కమిషన్‌ను రద్దు చేయండి

### హైకోర్టుకు కెసిఆర్, హరీష్‌రావు

ప్రజాపక్షం/హైదరాబాద్ : మేడిగడ్డ బేరేజీ కుంగుబాటు ఘటన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టులో అక్రమాలపై ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను రద్దు చేయాలంటూ బీఆర్‌ఎస్ చీఫ్, మాజీ సీఎం కేసీఆర్, ఇరిగేషన్ మాజీ మంత్రి టి. హరీశ్ రావు హైకోర్టులో పిటిషన్లు వేశారు. వాళ్లిద్దరూ వేర్వేరుగా వేసిన పిటిషన్లకు నెంబర్ కేటాయింపు వ్యవహారం రిజిస్ట్రీ పరిశీలనలో ఉన్నాయి. ఇందులో ప్రతివాదులుగా రాష్ట్ర చీఫ్ సెక్రటరీ, ఇరిగేషన్ ముఖ్య కార్యదర్శి, జస్టిస్ ఘోష్ కమిషన్‌లను పేర్కొన్నారు.

## కేంద్రానికి చిత్తశుద్ధి ఉంటే.. పెట్రోల్, డీజిల్, ఎల్‌పిజి ధరలు తగ్గించాలి

### జిఎస్‌టి కౌన్సిల్ సమావేశం నేపథ్యంలో కేంద్రానికి లేఖ రాసిన కెటిఆర్



ప్రజాపక్షం/హైదరాబాద్ : ధరల తగ్గింపుపై కేంద్రానికి నిజమైన చిత్త శుద్ధి ఉంటే, పెట్రోల్, డీజిల్, ఎల్‌పిజి ధరలను తగ్గించాలని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.రామారావు డిమాండ్ చేశారు. జిఎస్‌టి కౌ న్సిల్ సమావేశం నేపథ్యంలో కెటిఆ ర్ కేంద్ర ప్రభుత్వానికి బహిరంగ లేఖ రాశారు. పెట్రో ఉత్పత్తులపై పన్నులు తగ్గించి, వాటిపై విధించే సెస్సులను పూర్తిగా ఎత్తివేయాలని కెటిఆర్ తన లేఖలో పేర్కొన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గితే రవాణా ఖర్చు తగ్గి దాదాపు అన్ని వస్తువుల ధరలు తగ్గుతాయన్నారు. జిఎస్‌టి స్లాబ్ రద్దు లేదా మార్పు ద్వారా ప్రజల జీవితాల్లో దీపావళి వస్తుందని కేంద్రం ప్రచారం చేసుకోవడంపై కెటిఆర్ విమర్శలు గుప్పించారు. గత పన్నెండేళ్లుగా పెట్రోల్, డీజిల్, ఎల్‌పిజి ధరలు విపరీతంగా పెంచి ప్రజల నుంచి లక్షల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. ఒకవైపు పెట్రోల్, డీజిల్, ఎల్‌పిజి రూపంలో ప్రతి నెలా వేలాది రూపాయల భారం మోపుతూ, జిఎస్‌టి స్లాబ్ మార్పు వల్ల కేవలం పదుల రూపాయల భారం తగ్గిస్తామని ప్రచారం చేసుకోవడం మరొక ‘జుమ్లా’ అవుతుందని కెటిఆర్ తన లేఖలో విమర్శించారు. చేనేతపై జిఎస్‌టిని పూర్తిగా రద్దు చేయాలని, అన్ని జీవిత, ఆరోగ్య బీమా పాలసీలపై జిఎస్‌టిని పూర్తిగా తొలగించాలని, విద్యకు సంబంధించిన ఫీజులపై విధించే జిఎస్‌టిని పూర్తిగా రద్దు చేయాలని, క్యాన్సర్ చికిత్సకు అవసరమైన మందులు, ఇతర ప్రాణాధార ఔషధాలపై జిఎస్‌టిని పూర్తిగా తొలగించాలని లేఖలో కెటిఆర్ డిమాండ్ చేశారు.

## దక్షిణ మధ్య రైల్వే చరిత్రలో విశిష్ట ఘట్టం

### ఐదు కీలక విభాగాలకు అధిపతులు మహిళలే




ప్రజాపక్షం/హైదరాబాద్: దక్షిణ మధ్య రైల్వే చరిత్రలో విశిష్టమైన ఘట్టం ఆవిష్కృతమైంది. దక్షిణ మధ్య రైల్వే చరిత్రలో తొలిసారిగా మహిళా అధికారులు రికార్డు స్థాయిలో అధికారాలు చేపట్టారు. ఐదు కీలక విభాగాలైన కమర్షియల్, ఆపరేటింగ్, ఫైనాన్స్, సెక్యూరిటీ, మెడికల్ విభాగాలను మహిళా అధికారులు అధికాపతులుగా నియమితులు కావడం విశేషం. ఈ జోన్‌లోని అత్యంత కీలకమైన ఐదు ప్రధాన విభాగాలైన వాణిజ్య, ఆపరేటింగ్, ఆర్థిక, భద్రతా, వైద్య శాఖలు ప్రస్తుతం అర్హత కలిగిన మహిళా ఉన్నతాధికారుల నేతృత్వంలో పరిపాలన కొనసాగుతున్నాయి. ఇవన్నీ అత్యంత సంక్లిష్టతతో కూడిన, వ్యూహాత్మక నిర్ణయాలతో నడిచే విభాగాలుగా పేరుగాంచినవే. ప్రస్తుతం ఈ విభాగాలకు బాధ్యతలు చేపట్టిన మహిళా అధికారులు వివరాలు ఇలా ఉన్నాయి. ఆపరేటింగ్ శాఖకు కె. పద్మజ (ఐఆర్‌టిఎస్ ) ప్రిన్సిపాల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్ గా వ్యవహరిస్తున్న ఆమె, రైళ్ల రాకపోకలు , షెడ్యూలింగ్, ట్రాఫిక్ నిర్వహణ తదితర కీలక కార్యకలాపాలను సమర్థంగా ముందుకు తీసుకెళ్తున్నారు. భద్రతా విభాగానికి అరోమా సింగ్ ఠాకూర్ (ఐఆర్‌పిఎఫ్ఎస్) ఐజి, ప్రిన్సిపాల్ చీఫ్ సెక్యూరిటీ కమీషనర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆమె, రైల్వే ఆస్తి, ప్రయాణికుల భద్రతకు దీటుగా నిలుస్తున్నారు. ఆర్థిక విభాగానికి టి.హేమ సునీత (ఐఆర్ఏఎస్) ప్రిన్సిపాల్ ఫైనాన్సియల్ అడ్వైసర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆమె, జోన్ ఆర్థిక వ్యవస్థను సమర్థంగా నడిపిస్తూ, వృద్ధికి తోడ్పడుతున్నారు. వాణిజ్య విభాగానికి ఇటీ పాండే (ఐఆర్‌టిఎస్ ) ప్రిన్సిపాల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్‌గా పనిచేస్తున్న ఆమె, ప్రయాణికులుసరుకుల రవాణా విభాగాల్లో ఆదాయ వృద్ధికి దోహదపడుతున్నారు. వైద్య విభాగానికి డా. నిర్మల నరసింహన్ ( ఐఆర్‌హెచ్ఎస్ ) ప్రిన్సిపాల్ చీఫ్ మెడికల్ డైరెక్టర్ గా ఉన్న ఆమె, ఉద్యోగులు, వారి కుటుంబాల ఆరోగ్యం కోసం సేవలందిస్తూ, అత్యాధునిక వైద్య వసతులను అందుబాటులోకి తెచ్చారు.

## ఎరువులు, అరుదైన ఖనిజ వనరుల ఎగుమతులపై ఆంక్షల సడలింపునకు చైనా హామీ

న్యూఢిల్లీ : ఎరువులు, అరుదైన ఖనిజ వనరులు, టన్నెల్ బోరింగ్ యంత్రాల సరఫరాలపై ఆంక్షలు సడలించేందుకు చైనా అంగీకరించింది. భారత్ ఆందోళన వ్యక్తంచేస్తున్న మూడు సమస్యల పరిష్కారానికి చైనా వాగ్దానం చేసిందని అధికారవర్గాలు తెలియజేశాయి. ఐతే చైనా వర్గాల నుండి ఎలాంటి అధికారిక ప్రకటనా లేదు. చైనా విదేశాంగమంత్రి వాంగ్ యీ రెండోరోజు మంగళవారం భారత్ పర్యటనలో భాగంగా మంత్రులు, ఉన్నతస్థాయి అధికారులతో సమావేశాలు జరిపారు. ఎరువులు, అరుదైన ఖనిన వనరుల సరఫరాలపై విధించిన ఆంక్షల సమస్యపై భారత్ ఆందోళను పరిష్కరిస్తామని, ఆంక్షలు సడలిస్తామని వాంగ్ యీ భారత విదేశాంగమంత్రి ఎస్.జైశంకర్‌తో చెప్పినట్లు సంబంధిత వర్గాలు తెలియజేశాయి. భారత్ వ్యక్తం చేస్తున్న కీలకమైన ఆందోళనను పరిష్కరిస్తామని సోమవారంనాటి చర్చల్లో జైశంకర్‌కు చైనామంత్రి హామీ ఇచ్చారు. భారత్‌లో అత్యున్నతస్థాయి సాంకేతిక ఉత్పత్తులు చేయడానికి అత్యంత విలువైన ఖనిజ వనరులు చైనా నుండి సరఫరా అవుతాయి. వీటిపై చైనా ఆంక్షలు విధించింది. ఎలక్ట్రిక్ వాహనాలు, డ్రోన్లు, బ్యాటరీ స్టోరేజీ వస్తువులను తయారు చేయడానికి ఈ అమూల్యమైన ఖనిజవనరులు ఎంతో అవసరం. ప్రపంచవ్యాప్తంగా అమెరికా సహా అనేక దేశాలకు ఇలాంటి అమూల్యమైన ఖనిజ వనరులను చైనా దేశమే సరఫరా చేస్తున్నది. భారతదేశ ఆర్థిక పురోగతి వేగం పుంజుకోవాలంటే ఈ విధమైన ఖనిజ వనరుల సరఫరా నిలకడగా కొనసాగుతూ ఉండాలి. ప్రపంచవ్యాప్తంగా 70 శాతం మేరకు ఇలాంటి అమూల్య ఖనిజ వనరులను సరఫరా చేయడంతో చైనా దేశమే ప్రథమస్థానంలో ఉంది. అదేవిధంగా 2023 వరకూ చాలా భారీ పరిమాణంలో ఎరువులను చైనా ప్రభుత్వమే బారత్‌కు సరఫరా చేస్తూ వచ్చింది. కానీ గత ఏడాదిలో అనేక దేశాలకు ఎరువుల సరఫరాలను చైనా నిలిపివేసింది. ఆ తర్వాత ఈ ఏడాది జూన్ నెలలో ఈ ఆంక్షలను చైనా ప్రభుత్వం ఎత్తివేసింది. ఐతే భారతదేశానికి మాత్రం ఎరువుల సరఫరాల పునరుద్ధరణపై ఉన్న ఆంక్షలను తొలగించలేదు. అదేవిధంగా టన్నెల్ బోరింగ్ యం త్రాల ఎగుమతులను కూడా భారత్‌కు నిలిపివేసిందన్నది ప్రధానమైన విషయం. దీంతో చైనాతో వాణిజ్య సంబంధాలను పునరుద్ధరించుకునేందుకు భారత్ ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. అ దేవిధంగా సరిహద్దుల్లో సైన్యాలను వెనక్కు మళ్ళించే విషయాల ను కూడా వాంగ్ యీ వద్ద విదేశాంగమంత్రి ప్రస్తావించారు.

**తొమ్మిది నెలలుగా సరిహద్దులు ప్రశాంతంగా ఉన్నాయి**

జాతీయ భద్రతా సలహాదారుడు అజిత్ దోవల్‌తో చైనా విదేశాంగమంత్రి వాంగ్ యీ మంగళవారం చర్చలు జరిపారు. సరిహద్దు సమస్యపై ప్రత్యేక ప్రతినిధుల యంత్రాంగం మధ్య జరగాల్సిన తాజా చర్చల గురించి కూడా వాంగ్ యీ చర్చించారు. ఈనెలాఖరులో ఎస్‌సిఒ సమావేశంలో పాల్గొనేందుకు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ చైనాలో పర్యటిస్తున్న నేపథ్యంలో ముందుగానే రెండు దేశాల విదేశాంగమంత్రులూ సరిహద్దు సమస్యలపై చర్చించారు. రెండు దేశాలమధ్యా గడచిన తొమ్మిది నెలలుగా సంబంధాలు పురోగతి సాధిస్తున్నాయని, సరిహద్దుల వెంట కూడా చాలా ప్రశాంత వాతావరణం నెలకుని ఉందని వాంగ్ యీతో చర్చల సందర్భంగా అజిత్ దోవల్ అన్నారు.



# జాతీయం
NATIONAL & GENERAL NEWS

## చైనా విదేశాంగ మంత్రితో ప్రధాని భేటీ..

**న్యూఢిల్లీ :** భారత్, చైనా మధ్య సంబంధాలు స్థిరమైన పురోగతిని సాధించాయని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. గత ఏడాది రష్యాలోని కజాన్‌లో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో తన భేటీ అనంతరం పరిస్థితుల్లో సానుకూల మార్పు వచ్చిందన్నారు. భారత పర్యటనలో ఉన్న చైనా విదేశాంగశాఖ మంత్రి వాంగ్‌యీ మంగళవారం ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. అనంతరం ప్రధాని ఈ మేరకు ట్వీట్ చేశారు. వాంగ్‌యీని కలవడం ఆనందంగా ఉంది. గతేడాది కజాన్‌లో జిన్‌పింగ్‌తో సమావేశమైనప్పటినుంచి.. ఇరుదేశాల సంబంధాలు స్థిరమైన పురోగతిని సాధించాయి. పరస్పర ప్రయోజనాలు, సున్నిత అంశాలను గౌరవించడం ద్వారా ఇది సాధ్యమైంది.



# ఓట్ల తస్కరణకు బిజెపి, ఎన్నికల కమిషన్ మధ్య పొత్తు

### 'ఓటరు అధికార్ యాత్ర'లో రాహుల్‌గాంధీ



**నవాడ :** ఓట్ల తస్కరణకు బిజెపి, ఎన్నికల కమిషన్ మధ్య పొత్తు కుదిరిందని ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. బిహార్‌లో ఒక ఓటును కూడా దొంగిలించడానికి మహాఘట్బంధన్ అనుమతించదని ఉద్ఘాటించారు. బిహార్‌లో చేపట్టిన ఓటరు అధికార్ యాత్ర మూడవ రోజు మంగళవారం నవాడలోని భగత్ సింగ్ చౌక్‌కు చేరింది. అక్కడ రాహుల్‌గాంధీ మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా ప్రజలకు ఓటు హక్కు సంక్రమించిందని, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్ షా, ఎన్నికల కమిషనర్లు కుమ్మక్కై ఓట హక్కును ప్రజల నుంచి లాగేసుకుంటున్నారని ఆరోపించారు. 'ఇది మీరు పోరాడిన రాజ్యాంగం ద్వారా మీకు ఇచ్చిన మీ హక్కు, మోడీ, షా ఎన్నికల కమిషనర్లు మీ నుంచి ఓటును లాక్కుంటున్నారు. తేజస్వీ, నేను ఇక్కడ నిలబడి ఉన్న ఇతర (మహాఘట్బంధన్) నాయకులు (బీహార్) ఒక్క ఓటును కూడా దొంగిలించనివ్వమని వారికి చెప్పాలనుకుంటున్నామని రాహుల్ అన్నారు. హర్యానా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లలో ఎన్నికలను ఇసి, బిజెపి దొంగిలించిందని ఆయన ఆరోపించారు.

మహారాష్ట్రలో, లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల మధ్య మ్యాజిక్ ద్వారా సుమారు కోటి మంది ఓటర్లు చేర్చబడ్డారన్నారు. మెషిన్‌రీడబుల్ ఓటర్ల జాబితా సిసి టివి ఫుటేజ్‌లను అందించమని కాంగ్రెస్ ఇసిని కోరిందని, కానీ ఎన్నికల సంఘం అందుకు నిరాకరించిందన్నారు. ఇప్పుడు బిహార్‌లో కొత్త పద్ధతిలో 'ఓటు చోరీ' చేస్తున్నారని, మన కళ్ల ముందే ఈ పనిచేస్తున్నారని, అందుకు తాము అంగీకరించబోమన్నారు. ముందుగా మీ ఓటరు కార్డు పోతుంది, తర్వాత రేషన్ కార్డులు పోతాయి, ఆపై మీ భూమి అదానీ, అంబానీలకు అప్పగిస్తారని హెచ్చరించారు. ఈ దేశం రైతులు, కార్మికులు, చిన్న వ్యాపారులు, యువతకు చెందినది, అదానీ, అంబానీ వంటి కొంతమంది బిలియనీర్లకు కాదని ఆయన అన్నారు. అన్ని తప్పుడు చట్టాలు, జిఎస్‌టి, నోట్ల రద్దు కొంతమంది బిలియనీర్లకు ప్రయోజనం చేకూర్చే లక్ష్యంతో ఉన్నాయని గాంధీ ఆరోపించారు. మీరు డబ్బు, వనరులు ఇస్తారు, కానీ ఈ దేశం మీకు ఉపాధి ఇవ్వదు, ఇది మారారని, అందుకే తాము ఈ ఓటరు అధికార్ యాత్రను ప్రారంభించామని ఆర్‌జెడి నేత తేజస్వీ, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్‌కు చెందిన దీపాంకర్ భట్టాచార్యలతో కలిసి ప్రజలను ఉద్దేశించి రాహుల్ ప్రసంగించారు.

**రాహుల్‌ను ప్రధానిని చేయాలి :** తేజస్వీ యాదవ్ వచ్చే లోక్‌సభ ఎన్నికల తర్వాత రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయాలని ఆర్‌జెడి నాయకుడు తేజస్వి యాదవ్ బిహార్ ప్రజలను కోరారు. ఈ ఏడాది చివర్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో రాష్ట్రం నుండి ఎన్‌డిఎ సమూలంగా సాగనంపాలని యువతకు పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్త యాత్రను చేపట్టినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి రాహుల్‌గాంధీని నిద్రలేని రాత్రులు ఇచ్చిన వ్యక్తిగా తేజస్వీ అభివర్ణించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో, గత 20 సంవత్సరాలుగా పాత కారు ('ఖతారా')తో సమానమైన ప్రభుత్వాన్ని నడుపుతున్న ఎన్‌డిఎను తాము సమూలంగా నిర్మూలిస్తామని, తదుపరి లోక్‌సభ ఎన్నికలో రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేస్తామని ప్రజల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. బేస్‌బాల్ క్యాప్, టీషర్టు ధరించిన యాదవ్, సంప్రదాయం, ఆధునికత కలయికను తాను కోరుకుంటున్నానని నొక్కి చెప్పడానికి స్పష్టంగా తన మెడలో 'గాంచా' చుట్టుకున్నాడు. తమకు కొత్త బీహార్ కోసం ఒక దార్శనికత ఉంది అని మాజీ ఉప ముఖ్యమంత్రి నొక్కి చెప్పారు.

# ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు బిజెపి సర్కారు కుట్ర

### వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య




**న్యూఢిల్లీ :** తెలంగాణలో యూరియా కొరత సృష్టించడాన్ని నిరసిస్తూ.. మంగళవారం పార్లమెంట్ ఆవరణలో ప్రియాంక గాంధీ ఆధ్వర్యంలో తెలంగాణ ఎంపీలతో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆందోళన చేపట్టారు. 'మా వాటా మాకు ఇవ్వండి తెలంగాణ రైతుల్ని కాపాడండి అని రాసి ఉన్న ప్లకార్డు పట్టుకొని నినదించారు. ఈ సందర్భంగా ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు కేంద్రంలోని బీజేపీ సర్కారు రాజకీయ కుట్రలు చేస్తున్నదని వరంగల్ ఎంపీ కడియం కావ్య ఆరోపించారు. ఇందులో భాగంగానే తెలంగాణకు యూరియాను రిలీజ్ చేయడం లేదని మండిపడ్డారు. తాము తెలంగాణ రాష్ట్రానికి అదనంగా యూరియా ఇవ్వాలని కోరడం లేదని, కేటాయించిన వాటానే రిలీజ్ చేయాలని అడుగుతున్నట్టు చెప్పారు. తెలంగాణకు మొత్తం 8.30 లక్షల టన్నుల యూరియాను కేంద్రం కేటాయిస్తే.. కేవలం 5.32 లక్షల టన్నులు మాత్రమే రిలీజ్ చేసినట్టు చెప్పారు. ప్రతి నెలా రావాల్సిన వాటా కన్నా తక్కువగా యూరియా సరఫరా చేసి... రాష్ట్రంలో కేంద్ర సర్కారు యూరియా కొరతను సృష్టించిందని అన్నారు. కేంద్ర సర్కారు కుట్రపూరిత చర్యలతో తెలంగాణ రాష్ట్ర రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. జూన్ చివరి వారంలో కేంద్రమంత్రి నడ్డాను తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి కలిసి జూలైలోనే మొత్తం యూరియాను కేటాయించాలని కోరారని గుర్తు చేసారు. ఏనాడూ రైతుల పక్షాన నిల్చోని బీజేపీ.. రైతు ద్రోహి అని ఫైర్ అయ్యారు. తెలంగాణకు కేటాయించిన యూరియాను తక్షణమే రిలీజ్ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఎంపీ డిమాండ్ చేశారు. రైతుల బాధలు రాష్ట్రంలోని బీజేపి మంత్రులు, ఎంపీలకు కనిపించడం లేదా? అని ఎంపీ మండిపడ్డారు. పార్లమెంట్ సమావేశాల ముగింపు వరకు యూరియా కోసం మకరద్వార్ ముందు ఆందోళన చేస్తామని స్పష్టం చేశారు.


సిపిఐ తమిళనాడు రాష్ట్ర మహాసభ ముగింపు పురస్కరించుకొని సేలంలో జరిగిన భారీ బహిరంగసభ దృశ్యం

# నిర్దిష్టకాలపరిమితి విధింపుపై... రాష్ట్రపతి అభిప్రాయాన్ని కోరితే తప్పేమిటి?

### కేరళ, తమిళనాడు ప్రభుత్వం తరపు న్యాయవాదులను ప్రశ్నించిన 'సుప్రీం'

### సీనియర్ న్యాయవాదులు కె.వేణు గోపాల్, అభిషేక్ సింఘ్వీ విజ్ఞప్తులను వ్యతిరేకించిన అటార్నీ జనరల్



**న్యూఢిల్లీ :** రాష్ట్ర శాసనసభలు ఆమోదించిన బిల్లులపై చర్య తీసుకోవడానికి గవర్నర్లు, రాష్ట్రపతిపై నిర్దిష్ట కాలపరిమితి విధించవచ్చా? అనే విషయమై సూచన ద్వారా రాష్ట్రపతి అభిప్రాయాన్ని కోరితే తప్పేమిటని సుప్రీంకోర్టు మంగళవారం ప్రశ్నించింది. ప్రతిపక్షపాలిత తమిళనాడు, కేరళ రాష్ట్రాల తరపున వాదించిన న్యాయవాది ప్రశ్నించినప్పుడు ప్రధాన న్యాయమూర్తి బిఆర్.గవాయ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఈ విధంగా ప్రశ్నించింది. రాష్ట్రపతి సూచనను కొనసాగించగలమని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ ధర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ పిఎస్.నరసింహ, జస్టిస్ ఏఎస్.చందుర్కర్ న్యాయమూర్తులు ఉన్నారు. 'రాష్ట్రపతి స్వయంగా రెఫరెన్స్ కోరుతున్నప్పుడు మీకు ఉన్న సమస్య ఏమిటి?. మీరు దీనిని నిజంగానే తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారా' అని సూచనపై కీలకమైన విచారణను ప్రారంభిస్తూ న్యాయవాదులను ధర్మాసనం అడిగింది. 'మేం అడ్వైజరీ జ్యూరీస్‌డిక్షన్‌లో ఉన్నామని చాలా స్పష్టంగానే ఉన్నది' అని ధర్మాసనం చెప్పింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, మే నెలలో రాష్ట్ర శాసనసభలు ఆమోదించిన బిల్లులను పరిష్కరించేటప్పుడు, రాష్ట్రపతి విచక్షణను వినియోగించడానికి న్యాయపరమైన ఉత్తర్వులు నిర్దిష్ట కాలపరిమితిని విధించవచ్చో లేదో సుప్రీం కోర్టు నుంచి తెలుసుకోడానికి ఆర్టికల్ 143(1) కింద తనకున్న అధికారాలపై కసరత్తు చేశారు. రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లులపై గవర్నర్లు, రాష్ట్రపతి చర్య తీసుకోవడం అంటే ప్రభుత్వానికి సంబంధించిన ఒక అంగం ద్వారా తనకు ఇవ్వబడని అధికారాలను స్వీకరించడం లాంటిది. అది' రాజ్యాంగం అపసవ్యతకు' దారితీస్తుంది' అని కేంద్రం తన లిఖితపూర్వక సమర్పణలో పేర్కొంది. కేరళ ప్రభుత్వం తరపున హాజరైన సీనియర్ న్యాయవాది కెకె.వేణుగోపాల్ తన వాదన వినిపిస్తూ గవర్నర్లు వీలైనంత త్వరగా రాష్ట్ర బిల్లులను అమలుచేయాల్సిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 గురించి ఇలాంటి ప్రశ్నలను పంజాబ్, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాలకు సంబంధించిన కేసుల్లో సుప్రీంకోర్టు ఇప్పటికే వివరించిందని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన పలు సుప్రీంకోర్టు తీర్పులను ప్రస్తావించారు. ఆర్టికల్ 200కింద ఉన్న అధికారాలను సుప్రీంకోర్టు పదేపదే వివరించింది. తమిళనాడు (స్టేట్ వర్సెస్ గవర్నర్) కేసులో మొదటిసారిగా అసెంబ్లీ ఆమోదించిన బిల్లుల ఆమోదానికి గడువు నిర్ణయించబడింది. భారత ప్రభుత్వం రాష్ట్రపతి సూచన కోసం ఆర్టికల్ 143ను అమలుచేయడానికి బదులుగా అధికారిక సమీక్షను కోరాల్సిందని ఆయన అన్నారు. ఆర్టికల్ 74 ప్రకారం మంత్రి మండలి సహాయం, సలహాలకు రాష్ట్రపతి కట్టుబడి ఉంటారని, విచక్షణకు తక్కువ స్థానం ఉందని వేణుగోపాల్ ధర్మాసనానికి తెలిపారు. ఆర్టికల్ 143కింద రెఫరెన్స్ దాఖలు చేయడం ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఇంట్రా కోర్టు అప్పీల్ చేయలేమని తమిళనాడు ప్రభుత్వం తరపున హాజరైన సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ ధర్మాసనం ముందు తన వాదన వినిపించారు. 'రెండు వేర్వేరు పార్టీల మధ్య తీర్పులను, ఉప అంశాన్ని మార్చమని ఈ కోర్టును అడుగుతున్నారు. ఇది సంస్థాగత సమగ్రతను దెబ్బతీయడం. మీరు దీనిని ఎంత చక్కగా మభ్యపెట్టినా ఇది ఒక విజ్ఞప్తి' అని అభిషేక్ సింఘ్వీ ప్రధాన న్యాయమూర్తి బిఆర్.గవాయ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం ముందు వాదించారు. జస్టిస్ నరసింహ మాట్లాడుతూ 'న్యాయనిర్ణయాత్మక నిర్ణయం సలహా ఆధారంగా కాకుండా పూర్తి ప్రాతిపదికన ఉంది. తీర్పు చెల్లదు అనే ఒక తీర్పును డివిజన్ బెంచ్‌లో ఎక్కడున్నదో మాకు చూపించండి. తమిళనాడు కరెక్ట్‌గా ఉందా లేదా అనే అంశాన్ని మేం నిర్ణయించడం లేదు' అని ప్రధాన న్యాయమూర్తి బిఆర్.గవాయ్ అడిగారు. ప్రారంభంలో, రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారం సూచనను కొనసాగించడంపై అభ్యంతరాలను ధర్మాసనం మొదట పరిశీలిస్తుందని ప్రధాన న్యాయమూర్తి చెప్పారు. కాగా, వేణుగోపాల్, అభిషేక్ సింఘ్వీ విజ్ఞప్తులను అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి వ్యతిరేకించారు. విచారణ జరుగుతోంది. జులై 22న రాష్ట్రపతి సూచన అంశాలు దేశం మొత్తాన్ని ప్రభావితం చేస్తాయని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.తమిళనాడు ప్రభుత్వం ఆమోదించిన బిల్లులను ఎలా పరిష్కరించాలనే విషయమై ఏప్రిల్ 8న సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. గవర్నర్ పరిశీలన కోసం రిజర్వ్ చేసిన బిల్లులపై రాష్ట్రపతి సూచన అందిన తేదీ నుంచి మూడు నెలల్లోపు నిర్ణయం తీసుకోవాలని తీర్పు మొదటిసారిగా నిర్దేశించింది. ఈ విషయమై ఐదు పేజీల సూచనలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సుప్రీం కోర్టుకు 14 ప్రశ్నలను సంధించి, ఆర్టికల్ 200, ఆర్టికల్ 201 ప్రకారం గవర్నర్, రాష్ట్రపతి అధికారాలపై దాని అభిప్రాయాన్ని తెలుసుకోవడానికి రాష్ట్రపతి ప్రయత్నించిన విషయం తెలిసిందే.

# సాగని కార్యకలాపాలు

### ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై చర్చకు విపక్షాల పట్టు

**న్యూఢిల్లీ :** పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఉభయ సభల్లోనూ కార్యకాలాపాలు ముందుకు సాగడం లేదు. బిహార్‌లో ఇసి చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై చర్చ చేపట్టాల్సిందేనంటూ ప్రతిపక్షాలు పట్టువీడకుండా నిరసన తెలియజేస్తున్నాయి. దీంతో లోక్‌సభ, రాజ్యసభల్లో వాయిదా పర్వం కొనసాగుతోంది. మంగళవారం భోజన విరామ సమయం నాటికి లోక్‌సభ రెండుసార్లు, రాజ్యసభ ఒకసారి వాయిదా పడింది. మంగళవారం ఉదయం 11 గంటలకు సభలు ప్రారంభం కాగానే ప్రతిపక్ష ఎంపిలు ఎస్ఐఆర్‌పై, ఈ ప్రక్రియలో జరిగిన అక్రమాలపై చర్చ చేయాలని డిమాండ్ చేస్తూ విపక్ష ఎంపిలు వెల్‌లో దూసుకెళ్లారు. కాగా లోక్‌సభలో తొలుత 12 గంటలకు వాయిదా పడగా, సభ తిరిగి ప్రారంభం కాగానే ట్రెజరీ బెంచ్ సభ్యులు ఎజెండాను ప్రవేశపెట్టారు. లోక్‌సభ కార్యకలాపాలకు అధ్యక్షత వహించిన కృష్ణ ప్రసాద్ టెన్నెటి నిరసన తెలుపుతున్న సభ్యులను తిరిగి తమ సీట్లకు వెళ్లి సభను నడపడంలో సహకరించాలని కోరారు. ఆయన మాటలు పట్టించుకోకుండా ప్రతిపక్ష సభ్యులు ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వెల్‌లోకి దిగడంతో, టెన్నెటి సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. అంతకుముందు ఉదయం 11 గంటలకు సభ సమావేశమైనప్పుడు, స్పీకర్ ఓం బిర్లా రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్ కింద ఉన్న 22 భాషలలో సభ్యులకు సభ కార్యకలాపాల అనువాదం అందుబాటులో ఉండటం సంతోషకరమైన విషయమని ప్రకటించారు. ఇప్పటివరకు 19 భాషలలో కార్యకలాపాలు అందుబాటులో ఉన్నాయని, ఇప్పుడు జాబితాలో మరో మూడు భాషలు చేర్చబడ్డాయని ఆయన అన్నారు. మూడు భాషలు కశ్మీరీ, కొంకణి, సంతాలి కొత్తగా చేర్చారు. మన పార్లమెంటు గురించి మనం గర్వపడాలని, భారత ప్రజాస్వామ్యం గురించి గర్వపడాలన్నారు. ఈ సంతోషకరమైన సందర్భంలో సభను సజావుగా నడపడానికి సభ్యులు సహకరిస్తారని ఆశిస్తున్నానన్నారు. బిర్లా ప్రకటన ముగించిన వెంటనే, కాంగ్రెస్ ఎంపిలు సహా ప్రతిపక్ష సభ్యులు లేచి నిలబడి, నినాదాలు చేస్తూ, ఎస్ఐఆర్‌పై చర్చ కోసం తమ డిమాండ్‌తో ప్లకార్డులు ప్రదర్శించారు. వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖలు, విభాగాలకు సంబంధించిన మూడు ప్రశ్నలు అడగడానికి సభ్యులను అనుమతించడం ద్వారా స్పీకర్ సభ ప్రశ్నోత్తరాల సమయం కార్యకలాపాలను కొనసాగించడానికి ప్రయత్నించారు. అయితే, ప్రతిపక్షాల స్వర నిరసనలు కొనసాగాయి. దాదాపు 20 నిమిషాల కార్యకలాపాలు ముగిసిన తర్వాత, బిర్లా సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు.

#### రాజ్యసభలోనూ ప్రతిష్టంభన

మరోవైపు ఎస్ఐఆర్ ప్రక్రియలో జరిగిన అవకతవకలపై చర్చించాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష ఎంపిలు ఆందోళన చేశారు. దీంతో సభ ప్రారంభమైన నిమిషాల్లోనే మధ్యాహ్నానికి వాయిదా పడింది. సభలో ఎజెండాను ప్రవేశపెట్టిన వెంటనే, ప్రతిపక్ష ఎంపిలు నినాదాలు చేస్తూ వెల్‌లోకి వెళ్లి ఎస్ఐఆర్ అంశాన్ని లేవనెత్తారు. ఫలితంగా మధ్యాహ్నం 2గంటల వరకు కార్యకలాపాలు వాయిదా పడ్డాయి. ఉపాధ్యక్షుడు హరివంశ్, నిబంధన 267 ప్రకారం 20 నోటీసులను తిరస్కరించారు.

#### ఇసిపై ప్రతిపక్షాల ముమ్మరదాడి

బిహార్‌లో ఓటర్ల జాబితా సవరణపై మంగళవారం ప్రతిపక్ష నాయకులు ఎన్నికల కమిషన్‌పై దాడిని తీవ్రతరం చేశారు. నిరసన తెలిపే ఎంపిలు ఎన్నికల కమిషనర్ల చిత్రాలను కలిగి ఉన్న భారీ బ్యానర్‌ను పట్టుకుని, ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సిఇసి జ్ఞానేష్ కుమార్, పోల్ ప్యానెల్‌లోని ఇతర ఇద్దరు ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్, వివేక్ జోషిల చిత్రాలతో పాటు 'ఓట్ చోర్', 'సైలెంట్ ఇన్విజిబుల్ రిగ్గింగ్' అని రాసి ఉన్న బ్యానర్‌ను ప్రదర్శించారు. పార్లమెంట్ కాంప్లెక్స్‌లో జరిగిన నిరసనకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నాయకత్వం వహించారు. ఆయనతో పాటు అఖిలేష్ యాదవ్, ప్రియాంక గాంధీ వాద్రాతో సహా ప్రముఖ ప్రతిపక్ష నాయకులు, ఎంపిలు కూడా ఉన్నారు. ఖర్గే తరువాత ఎక్స్ పోస్ట్‌లో పార్లమెంటులో వారి నిరసన వీడియోను పంచుకున్నారు. ఎన్నికల కమిషన్ తన రాజ్యాంగ బాధ్యత నుండి పారిపోదన్నారు. ఇండియా కూటమి స్వేచ్ఛా, న్యాయమైన ఎన్నికలపై ఆధారాలతో తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తిందని, ఎన్నికల కమిషన్ దర్యాప్తు ద్వారా సమాధానం చెప్పాలని, ప్రతిపక్షాలను బెదిరించడం ద్వారా కాదు అని ఖర్గే హిందీలో పోస్టు చేశారు. ఓటు హక్కు కోసం వీధుల నుండి పార్లమెంటు వరకు పోరాటం కొనసాగుతోందన్నారు. ఈ ఏడాది చివర్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీహార్‌లో 'ఓటర్ల ఓటు హక్కును తొలగించడం' లక్ష్యంగా ఇసి ఈ కసరత్తు చేస్తోందని ఆరోపిస్తూ, ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా పార్లమెంటు ఉభయ సభలలో ప్రతిపక్షాలు నిరసన తెలుపుతున్నాయి. ఈ అంశంపై రెండు సభలలో చర్చ జరగాలని డిమాండ్ చేస్తున్నాయి.




# ముంబయిలో భారీ వర్షాలు

### 200కుపైగా విమాన సర్వీసులపై ప్రభావం

**ముంబయి :** భారీ వర్షాలు ముంబయిని అతలాకుతలం చేస్తున్నాయి. గత రెండు రోజులు కురుస్తున్న భారీ వర్షాలకు వీధులు జలమయమయ్యాయి. రోడ్డు, రైలు రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది, విమాన సేవలపై కూడా ప్రభావం చూపిందని అధికారులు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే పరిస్థితిని సమీక్షించి, కేవలం ఆరు గంటల్లో నగరంలో దాదాపు 200 మి.మీ వర్షపాతం నమోదైందని పౌర సరఫరాల అధిపతి తనకు చెప్పారని చెప్పారు. కుండపోత వర్షాల తర్వాత నగరం గుండా ప్రవహించే మిథి నది ఉప్పొంగడంతో కుర్లా ప్రాంతం నుండి దాదాపు 350 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు మహారాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం తెలిపింది. పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ, సెమీ ప్రభుత్వ కార్యాలయాలను మూసివేశారు. బొంబాయి హైకోర్టు మధ్యాహ్నం 12.30 గంటల వరకు మాత్రమే పనిచేసింది. భారీ వర్షాలు సాధారణ జీవనాన్ని స్తంభింపజేశాయి. ఇక్కడి విమానాశ్రయంలో కనీసం ఎనిమిది విమానాలను దారి మళ్లించారు. చాలా విమానాలు ఆలస్యంగా నడిచాయి. ఎడతెరిపిలేని వర్షం కారణంగా విమానాల ఆలస్యం గురించి విమానయాన సంస్థలు ప్రయాణికులకు సమాచారం ఇచ్చాయి. ఇండిగో ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఆరు విమానాలు, స్పైస్‌జెట్, ఎయిర్ ఇండియాకు చెందిన ఒక్కొక్క విమానాన్ని సూరత్, అహ్మదాబాద్, హైదరాబాద్‌తో సహా సమీపంలోని విమానాశ్రయాలకు మళ్లించినట్లు వర్గాలు తెలిపాయి. అవసరమైతే మాత్రమే ఇళ్ల నుండి బయటకు రావాలని ముంబయి పోలీసులు, పౌర అధికారులు నివాసితులకు విజ్ఞప్తి చేశారు. ప్రైవేట్ రంగాన్ని ఇంటి నుండి పని చేయడానికి అనుమతించాలని కూడా కోరారు. ముంబయి, థానే, రాయ్‌గఢ రత్నగిరి, పాల్ఘర్ జిల్లాలు, మధ్య మహారాష్ట్రను ఆనుకుని ఉన్న ఘాట్ ప్రాంతాలతో సహా కొంకణ్ ప్రాంతానికి భారత వాతావరణ శాఖ (ఐఎండి) రెడ్ అలర్ట్ జారీ చేసింది. బుధవారం వరకు అతి భారీ వర్షపాతం ఉంటుందని హెచ్చరించింది. కొంకణ్, మధ్య మహారాష్ట్రలోని ఘాట్ ప్రాంతాలలో విస్తృతంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని, అనేక చోట్ల భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండి తెలిపింది. భారీ వర్షాల తర్వాత ఒక విభాగంలో పట్టాలు మునిగిపోవడంతో ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్ (సిఎస్ఎంటి), కుర్లా స్టేషన్ల మధ్య హార్బర్ లైన్‌లో స్థానిక రైలు సేవలను సెంట్రల్ రైల్వే నిలిపివేసిందని అధికారులు తెలిపారు. ముంబయికి వెళ్లే స్థానిక, దూరప్రాంత రైళ్లు రెండూ థానే స్టేషన్‌లో తాత్కాలికంగా నిలిపివేయబడ్డాయి. మితి నది పొంగిపొర్లుతున్నందున ట్రాక్‌లు నీటిలో మునిగిపోవడంతో థానే–సిఎస్ఎంటి, మంఖుర్ద్–సిఎస్ఎంటి మధ్య ఎటువంటి రైళ్లు నడపలేదని సెంట్రల్ రైల్వే తెలిపింది.

కుర్లాలోని క్రాంతి నగర్‌లో ఐదు ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలను మోహరించి సహాయక చర్యలు చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా నగరంలోని పాఠశాలలు, కళాశాలలు కూడా మూసివేయబడ్డాయి. మహారాష్ట్రలోని కొంకణ్ ప్రాంతంలోని అన్ని సీనియర్ కళాశాలలకు ఉన్నత విద్యా డైరెక్టరేట్ సెలవు ప్రకటించింది. ఈ ఉత్తర్వు పాల్ఘర్, థానే, రాయ్‌గడ రత్నగిరి, సింధుదుర్గ్ జిల్లాల్లోని కళాశాలలకు వర్తిస్తుంది.



అవసరమైతే మాత్రమే నివాసితులు ఇళ్ల నుండి బయటకు రావాలని ప్రజలు ముంబయి పోలీసులు విజ్ఞప్తి చేశారు. బోరివలి, అంధేరి, సియోన్, దాదర్, చెంబూర్‌తో సహా నగరంలోని అనేక ప్రాంతాలలో రాత్రిపూట భారీ వర్షం కురిసింది. మంగళవారం ఉదయం కూడా వర్షం కొనసాగింది. ఫలితంగా గాంధీ మార్కెట్‌తో సహా లోతట్టు ప్రాంతాలలో నీరు నిలిచిపోయింది. మంగళవారం ఉదయం 4 గంటల నుండి 11 గంటల వరకు సగటున 150 మి.మీ కంటే ఎక్కువ వర్షపాతం నమోదైంది. శివారు ప్రాంతాలలో ఇంకా ఎక్కువ మొత్తంలో వర్షపాతం నమోదైంది. మిథి నది నీటి మట్టం 3.9 మీటర్లకు పెరిగింది. కుర్లా క్రాంతినగర్ నుండి 350 మంది నివాసితులను సురక్షిత ప్రదేశాలకు తరలించారని సిఎంఒ ఎక్స్‌లో తెలిపింది. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ నిరంతరం పరిస్థితిని సమీక్షిస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తున్నట్లు పేర్కొంది. అధిక వర్షాల కారణంగా, ముందు జాగ్రత్త చర్యగా బిఎంసి అధికారులు దాదాపు 300 మందిని సురక్షిత ప్రదేశాలకు తరలించారని, డిప్యూటీ సీఎం షిండే విలేకరులకు తెలిపారు. ఆరు గంటల్లో ముంబైలో దాదాపు 200 మి.మీ వర్షపాతం నమోదైందంది. 24 గంటల్లో 300 మి.మీ వర్షపాతం నమోదైంది.

ప్రజాపక్షం
బుధవారం, 20 ఆగస్టు

## శాంతి దిశగా వేగంగా అడుగులు

ఉక్రేన్‌–రష్యా యుద్ధం ముగిసి శాంతి నెలకొనే దిశగా పరిణామాలు వేగవంతమైనాయి. గత సోమవారం నాడు అలస్కాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లదిమిర్ పుతిన్ మధ్య ఉక్రేన్ యుద్ధ పరిసమాప్తిపై చర్చల్లో కుదిరిన సుహృద్భావ అవగాహనను ట్రంప్ ముందుకు తీసుకెళుతూ ఈ సోమవారంనాడు తన ఓవల్ కార్యాలయంలో ఉక్రేన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీతో చర్చలు కొనసాగించారు. ఉక్రేన్‌కు మద్దతుగా నిలబడిన యూరోపియన్ నాయకుల్లో కొందరు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ముందుగా జెలెన్‌స్కీ, పుతిన్ ముఖాముఖి చర్చల్లో పరిష్కారాలు అన్వేషించాక, ఆ తదుపరి తనతో కలిసి త్రైపాక్షిక సమావేశంలో తుది ఒప్పందం జరుగుతుందని ట్రంప్ జెలెన్‌స్కీకి, యూరప్ నాయకులకు చెప్పారు. పుతిన్‌తో చర్చల వెనువెంటనే ట్రంప్ జెలెన్‌స్కీతో పాటు యూరప్ నాయకులకు చర్చల సారాంశాన్ని వివరించారు. అయితే ఉక్రేన్‌కు యూరప్ భద్రతను ఒప్పందంలో భాగం చేసే విషయంపై ఒత్తిడి చేసేందుకు ఫ్రాన్స్, బ్రిటన్, జర్మనీ, ఇటలీ, ఫిన్‌లాండ్ ప్రభుత్వ నేతలు, యూరోపియన్ యూనియన్ కమిషన్ అధ్యక్షురాలు, నాటో అధిపతి వాషింగ్టన్ వచ్చారు. ఉక్రేన్ భద్రతకు యూరప్ గ్యారెంటీలకు తాము అండగా ఉంటామని ట్రంప్ వారికి హామీ ఇవ్వడంతో వారంతా ట్రంప్‌ను ప్రశంసలతో ముంచెత్తారు.

ఉక్రేన్–రష్యా మధ్య మూడున్నర సంవత్సరాలుగా జరుగుతున్న యుద్ధాన్ని ముగించే అవకాశాలు ఈ వైట్‌హౌస్ సమావేశంతో ఎంతో మెరుగైనాయి. ఉక్రేన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి రెండు విషయాలు ట్రంప్ స్పష్టం చేశారు. 2014లో రష్యా స్వాధీనం చేసుకున్న క్రిమియా ప్రాంతం ఉక్రేన్‌కు తిరిగిరాదు. రెండు, నాటోలో సభ్యత్వ ఆకాంక్షను ఉక్రేన్ వదులుకోవాలి. ప్రస్తుత యుద్ధంలో రష్యా ఆక్రమించుకున్న భూభాగాలు మార్పిడి చేసుకునే విషయాన్ని జెలెన్‌స్కీ, పుతిన్ ముఖాముఖి చర్చల్లో నిర్ణయించుకోవాలి. అయితే ఉక్రేన్‌కు యూరప్ భద్రత హామీల విషయంపైనే వివాదం కొనసాగవచ్చు. రష్యా తమ భద్రతకు ఉక్రేన్‌కు యూరప్ నుంచి హామీలను కోరవచ్చు. ఉక్రేన్ నాటోలో చేరకపోయినా, "నాటో తరహా" భద్రత పొందుతుందని ట్రంప్ అన్నారు. ఉక్రేన్‌లో యూరప్ సైన్యాలు ఉండటాన్ని అనుమతించాలని యూరప్ నేతలు పట్టుబడుతుండగా రష్యా అందుకు ససేమిరా అంటోంది. ఉక్రేన్ సైన్యానికి అధునిక శిక్షణ, అధునాతన ఆయుధాలు సమకూర్చటానికి ట్రంప్ సంసిద్ధత వ్యక్తం చేశారు. ఎంతైనా వ్యాపారి కదా! ఫిబ్రవరిలో జెలెన్‌స్కీని బెదరగొట్టిన తొలి చర్చల అనంతరం అమెరికాకు అప్పులను చూపి మార్చి/ఏప్రిల్‌లో 500బిలియన్ డాలర్ల విలువ చేసే అరుదైన ఖనిజ నిక్షేపాలను అమెరికాకు తరలించుకుపోయే ఒప్పందం సాధించారు. ఇప్పుడేమో తమ ఆయుధ పరిశ్రమకు పుష్కలంగా ఆర్డర్లు సంపాదించే విధంగా ఉక్రేన్ నుంచి 90 బిలియన్ డాలర్ల ఆయుధాల కొనుగోలు అంగీకారం సాధించారు. ఇవాళ ప్రపంచమంతా వాణిజ్యం చుట్టూ తిరుగుతున్నందున వచ్చిన అవకాశాన్ని ట్రంప్ వదులుకుంటారా?

జెలెన్‌స్కీ –పుతిన్ సమావేశం కొద్దిరోజుల్లోనే మూడవ దేశంలో జరుగుతుందని భావించబడుతున్నది. "మనం ఈ సమస్యను పరిష్కరించగలుగుతామా లేక ఈ భయంకరమైన పోరాటం కొనసాగుతుందా" అనేది కొద్దికాలంలోనే, ఎంతో దూరంలో కాదు, ఒకట్రెండు వారాల్లోనే మనం చూస్తాం అని అన్నారు ట్రంప్. జెలెన్‌స్కీ కోరుకుంటే యుద్ధం ఆపుతారని, లేకపోతే కొనసాగుతుందని ట్రంప్ వ్యాఖ్యానించారు. జెలెన్‌స్కీ కూడా ఆదివారం రాత్రి పెట్టిన పోస్టులో, "ఈ యుద్ధాన్ని సత్వరం, విశ్వసనీయంగా ముగించాలన్న బలమైన కోరిక మా అందరిలో ఉంది. శాంతి చిరస్థాయిగా ఉండాలి" అన్నారు జెలెన్‌స్కీ. శాంతి నెలకొనాలని యావత్ ప్రపంచం కోరుకుంటోంది. అదిరించి, బెదిరించి వాణిజ్య ఒప్పందాలే కాదు, శాంతి ఒప్పందాలు కూడా సాధించగల దిట్టగా చరిత్రపుటల్లోకి ఎక్కాలని, సాధ్యమైతే ఈ సంవత్సరం నోబెల్ శాంతి బహుమతి దక్కించుకోవాలని ట్రంప్ ఆశిస్తున్నారు. గాజాలో కూడా 60 రోజుల కాల్పుల విరమణ ఇప్పుడే అమలులోకి రావడం ఆహ్వానించదగినది.

# ఎన్నికల కమిషన్ సంక్లిష్టతలోకి ఎందుకు దిగింది?

భారతీయ ఎన్నికల కమిషన్ ఏర్పడి సరిగ్గా 75 ఏళ్ళు పూర్తి అవుతుంది. మన రాజ్యాంగం లోని 324అధికరణ ప్రకారం స్వాతంత్ర్య అనంతరం మన స్వతంత్ర ఎన్నికల సంఘం 1950లో వ్యవస్థీకృతం అయ్యింది. అంటే, ఒకరకంగా ఎన్నికల సంఘం గోల్డెన్ జూబ్లీ జరుపుకోవాలసిన సమయం. ఇలాంటి సమయంలో సుప్రీం కోర్టు ఆదేశాలు చెంపపెట్టు, బీహార్ రాష్ట్రంలో తొలగించిన 65లక్షల ఓట్లు ప్రచురించాలని కోరడం ఎన్నికల చరిత్రలో ఇదో కొత్త అధ్యాయమే? అంతేకాదు, వివరణ పేరుతో ప్రతిపక్షాన్ని బుకాయించడం కూడా ఎన్నికల కమిషన్ కట్టు తప్పిన లెక్కనే బహిర్గతం చేస్తుంది? ఇది ఎన్నికల సంఘంకు మాత్రమే కాదు, స్వతంత్ర సంస్థలను భ్రష్టు పట్టించాలని చూసే రాజకీయ పక్షాలకు సరైన గుణపాఠమే! ఇలాంటి పరిస్థితుల్లో ఎన్నికల సంఘం చిత్రంగా, తన స్వతంత్రశైలికి భిన్నంగా తొలిసారి ప్రతిపక్షాలు, మేధావి వర్గం నుండి విమర్శలు ఎదుర్కోవాల్సి రావడం ఇబ్బందికర పరిణామమే. రాజకీయ పక్షాలు ఎన్ని ఆరోపణలు చేసుకున్నా ఎన్నికల సంఘం నిష్పాక్షిత విషయంలో పాలక, ప్రతిపక్షాలు చిన్న చిన్న ఆరోపణలు, అసంతృప్తి తప్ప! ఇంతవరకు విధానపరమైన విమర్శలు చేయలేదు? తొలిసారి ఎన్నికల సంఘం ప్రతిపక్షాల విమర్శలకు నోరు విప్పవలసిన స్థితి ఒకటి ఏర్పడింది. ఆధునిక ప్రపంచంలో ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మ ఎన్నికలే! ప్రజలు తమ ఓటు అనే ఇటుకలు పేర్చి అధికార పీఠంను నిర్మిస్తారు. అలాంటి అధికార పీఠం నిర్మించడంలో కీలక పాత్ర నిర్వహించే ఎన్నికల సంఘం స్వతంత్రతకు భిన్నంగా తనుకూర్చున్న కొమ్మను తానే నరుకున్న ఆలోచనలు తాజాగా ఎందుకు చేసింది? మన ఎన్నికల విధానం ఇప్పటి వరకు సరళీకరణ దిశగా, ఎక్కువ మంది వయోజనులు ఓటుహక్కు వినియోగం దిశగా ఉండగా, బీహార్ శాసనసభ ఎన్నికల ముందు ఎన్నికల సంఘం ఆలోచనా సరళిలో సంక్లిష్టత ఎలా చోటు చేసుకుంది? బిహార్ ఎన్నికల ముందు సహజసిద్ధంగా జరగాల్సిన ఓటర్ల జాబితా సవరణకు ప్రత్యేక శ్రద్ధ ఎన్నికల సంఘం పెట్టడంలో ఆంతర్యం ఏమిటి? బిహార్ ఓటర్ల జాబితా సవరణలో స్పెషల్ ఇన్‌టెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) చేయాల్సిన ప్రత్యేక ఆలోచన వెనుక ఉన్న శక్తులు, తాత్విక భూమిక అనుమానాలకు దారితీసింది. దేశంలో మునుపెన్నడూ లేని విధంగా సిటిజన్ షిప్ వెరిఫికేషన్ యాప్‌ను ఉపయోగించడం అనేది. అనేక అనుమానాలు, అభ్యంతరాలకు దారితీసింది. ఒకేసారి 65లక్షల ఓట్లు తొలగించడం మామూలు విషయం కాదు? సుప్రీం కోర్టు తీర్పు కూడా దానినే ప్రశ్నించింది. బీహార్ వెనుకబడిన రాష్ట్రంతో పాటు, భవన నిర్మాణ రంగంలో పనిచేయడం కోసం ప్రజలు దేశవ్యాప్తంగా కొన్ని నెలల పాటు ఇతర రాష్ట్రాలకు పనుల నిమిత్తం తాత్కాలిక వలస వెళ్తారు. ఇండ్ల వద్ద వృద్ధులు, పిల్లలు మాత్రమే ఉంటారు. స్పెషల్ డ్రైవ్‌లో అట్లాంటి వారి ఓట్లు తొలగించడం అంటే దరిదాపు శ్రామిక వర్గం ఓట్లు గంపగుత్తగా ఉద్దేశ్య పూర్వకంగానే తొలగించడం అవుతుంది. అంతే కాదు! బిహార్ ఓటర్లను ఉన్నపళంగా సిటిజన్‌షిప్ నిరూపించుకోవాలనడంలో కూడా అర్థం లేదు? ఎందుకంటే, విదేశాలకు వెళ్ళి నివసించే వారికి తప్ప, ఈ దేశంలో పుట్టిపెరిగిన వారెవరూ సిటిజెన్‌షిప్ పత్రాలు దగ్గర పెట్టుకోరు. అవిఏమిటో కూడా సామాన్య ప్రజలకు అర్థంకాని విషయం.

తన స్వతంత్రతను కాపాడుకోవాల్సిన ఎన్నికలసంఘం చర్యలకు నిరసనగా స్థానిక ప్రతిపక్షాలు ఎన్నికల బహిష్కరణ నినాదం వరకు వెళ్ళింది. అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సైతం ఈ విషయంలో సిటిజన్‌షిప్ అవసరం లేదు? ఆధార్‌కార్డు ప్రాతిపదిక తీసుకొని వెరిఫికేషన్ చేయవచ్చని స్పష్టంగా ప్రకటించింది. అంటే ఏస్థాయిలో ఎన్నికల సంఘం పప్పులో కాలు వేసిందో అర్థం అవుతుంది. ఈమధ్య కాలంలో సంఘ్ పరివార్ ఎజెండాను భుజానికి ఎత్తుకున్న బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మాత్రమే సిటిజన్ షిప్ వివాదాన్ని తరచు వివిధ రంగాల్లో అమలు కొరకు ప్రయత్నాలు చేస్తుంది. వివాదాస్పదం చేస్తుంది. స్వతంత్ర్య వ్యవస్థగా కొనసాగాల్సిన ఎన్నికల సంఘం విధానాల్లోకి రాజకీయ పరమైన ఎత్తుగడలు ప్రవేశించడమే వ్యవస్థీకృత పతనానికి నాందిగా చెప్పుకోవచ్చును. ప్రధాన ఎన్నికల కమీషనర్‌గా తనదైన ముద్ర వేసిన టియన్ శేషన్ లాంటి ముక్కుసూటి, నిక్కచ్చి నిబంధనలు అమలుపరిచిన, స్వతంత్ర ఆలోచనలు ముందుకు తీసుకెళ్ళిన ఎన్నికల సంఘం ఇదేనా అన్న సంశయం కూడా ఒక్కోసారి మనకు కలుగుతుంది.




నిరంతరం ఎన్నికల సరళీకరణ, ఎక్కువ మంది వయోజనులు ఓటు వేసే విధంగా ప్రచారం చేస్తూ వచ్చిన ఎన్నికల సంఘం విధానాలు రూపకల్పన పేరుతో ఎందరో వయోజనుల ఓట్లు తొలగించే సంక్లిష్టత వైపు హఠాత్తుగా మళ్ళడం అనేది దేనికి సంకేతం? మన భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు మాయని మచ్చ కాదా? విభిన్న బాషా, ప్రాంతీయ, కుల, మత వైరుధ్యాలు ఉన్న మన వ్యవస్థలో ప్రజాస్వామ్య మూలస్థంభం మన ఎన్నికల విధానమే. మన ఆలోచన ధోరణికి ప్రతిబింబంగానే మారిన ఎన్నికల సంస్కరణలు కనిపిస్తాయి.

గత డెబ్బది ఐదేళ్ల కాలం, అంతకు ముందు నుండి మనం ఎన్నికల సరళీకరణ, పరిణామక్రమం ఒకసారి గుర్తు చేసుకుంటే, అనేక అడ్డంకులను, వివక్షతను మన ఎన్నికల విధానం అధిగమిస్తూ వచ్చింది. ఓటు హక్కును ప్రజల చెంతకు చేర్చడంలో, ప్రాధాన్యత గుర్తింపు చేయడంలో సఫలం అయ్యింది. ప్రజాస్వామ్య వ్యవస్థ మూలం ఓటు హక్కు! ఒకనాడున్న వివక్షరూపం నుండి ఓటింగ్ వ్యవస్థ మారుతూ వచ్చింది. సమాజంలో సగభాగం ఉన్న స్త్రీలకు చాలా కాలం ఓటుహక్కు లేదు. బ్రిటీష్ పరిపాలనా కాలంలో మనదేశంలో జరిగిన ఎన్నికల్లో కూడా ఆస్తులు కలిగి ఉన్న ధనికులు, ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు, కొన్ని ప్రత్యేక నిభందనలతో సిక్కులు, ముస్లింలకు ప్రాతినిధ్యం కల్పించారు. మనకు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మాత్రమే 21 సంవత్సరాలు నిండిన వయోజనులందరికీ, పేద, ధనిక, స్త్రీ, పురుష బేధం లేకుండా ఓటుహక్కు కల్పించుకున్నాం. 1951–52 తొలిసాధారణ ఎన్నికల నాటికి పోటీ చేసిన అభ్యర్థులు అందరికీ తలో బ్యాలెట్ బాక్స్ ప్రతి ఓటింగ్ సెంటర్లో ఉండేది. ద్విసభ్య నియోజకవర్గం ఉనికిలో ఉంది. అటుతర్వాత 1969లో మన ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కండక్టు రూపుదిద్దుకొన్నది. 1970–80 దశకానికి మన ఎన్నికల విధానంలో సమగ్రత, పారదర్శకత చోటుచేసుకుంది. 1988 ఏడాదిలో 61వరాజ్యాంగ సవరణ ద్వారా మన వయోజన ఓటు హక్కును 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలకు తగ్గించుకున్నాము. 1993లో దొంగ ఓట్లు అరికట్టడానికి ఓటర్ ఐడి కార్డులు రూపకల్పన చేసుకున్నాము. 2004నాటికి మన బ్యాలెట్‌లో నోటా వచ్చి చేరింది. అభ్యర్థులు ఎవరూ నచ్చకపోతే నోన్ ఆఫ్ ఎబోవ్‌కు ఓటు వేసే సంస్కరణ తెచ్చుకున్నాం. 2010 నుండి ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్‌లు ఎన్నికల నిర్వహణలో పూర్తిగా వాడుతూ వచ్చాము. దీనితో కోట్లాది రూపాయల బ్యాలెట్ పేపర్ ముద్రణ ఖర్చు తగ్గించడంతోపాటు, పర్యావరణ పరిరక్షణ కాన్సెప్ట్ కూడా తెచ్చుకున్నాం. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల విశ్వసనీయత కోసం 2017లో వివిపాట్ స్లిప్పు వాడుకలోనికి వచ్చింది. 2018లో ఎన్నికల నిధులు పారదర్శకత పేరుతో బిజెపి తెచ్చిన ఎలెక్టోరల్ బాండ్లు అనే సంస్కరణ సుప్రీంకోర్టు తప్పు పట్టే వరకు అందులో ఏం జరుగుతుందో అర్థం కాలేదు. వివిధపార్టీలకు సమకూరిన నిధులు, వేలకోట్లు బాండ్లు కొనుగోలు చేసిన కార్పొరేట్ సంస్థలు తీరు చూస్తే, మీకిది, మాకిది అన్న రీతిగా వ్యవహారం మారింది. చట్టబద్ధమైన అవినీతి రూపమే ఎలక్ట్రానిక్ బాండ్లు అనే విషయం బహిర్గతం అయ్యింది. 2018లో ఎన్నికల సంఘం సువిధ పోర్టల్ రూపొందించడం, 2024 నాటికి 85ఏళ్ళు నిండిన సీనియర్ సిటిజన్స్‌కు ఇంటి వద్దనే ఓటు వేసే సౌకర్యం కల్పించడం లాంటి అనేక సంస్కరణలు సరళీకరణ విధానాలు ఎన్నికల సంఘం తీసుకువచ్చింది. ఒకనాడు సంక్లిష్ట దశలో ఉన్న ఓటుహక్కును, నిబంధనలు మారుతున్న కాలమానం ప్రకారం ప్రజాస్వామ్యంకు దగ్గరగా మెజారిటీ ఓటర్లు ఓటింగ్ ప్రక్రియలో పాలుపంచుకునేలా చూసిన, పౌర సమాజంలో ప్రచారం చేసిన ఎన్నికల సంఘం తాజాగా బిహార్ ఎన్నికల్లో సంక్లిష్టత వైపు ప్రయాణం చేయడంలో అంతర్యం ఏమిటి? మెజారిటీ ప్రజలు ఓటు వేసేలా ప్రజాస్వామ్యం పరిఢవిల్లేలా చూడాల్సిన ఎన్నికల సంఘం సిటిజన్‌షిప్ అనే సంక్లిష్టత నెత్తికెత్తుకోవడం వెనుక ఉన్న మతలబు ఏమిటి? సరళీకరణ వైపు నుండి సంక్లిష్టత వైపు, కొందరు శ్రామిక వర్గం ఓట్లు తొలగించే వైపు ఎన్నికల సంఘం ప్రయాణించడం అనేక విమర్శలకు దారితీసింది. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాతనే ఎన్నికల కమీషనర్ నియామక ప్రక్రియలో సమతౌల్యం తొలగించబడింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని ఎంపిక కమిటీ నుండి తొలగించి మరో మంత్రిని నామినేషన్‌లో భాగస్వామ్యం చేయడం ద్వారా రాజకీయ ఆధిపత్యానికి ఎన్నికల కమిషనర్ నియామకంలో పెద్దపీట వేయడం జరిగింది. ఫలితంగా ప్రధాన ఎన్నికల కమిషనర్ ఎంపిక ప్రక్రియ స్వతంత్రతనే అన్యాపదేశంగా ప్రశ్నార్థకంగా మారింది? ఇప్పుడు ఎన్నికల సంఘం నిర్ణయాలు సైతం వివాదాస్పదం అవుతున్నాయి. ప్రజలందరూ ఓటు వేయాలనే బావన ప్రజాస్వామ్య భావన. కనుక ఇప్పటికైనా ఎన్నికల సంఘం రాజ్యాంగం ప్రసాదించిన తన స్వాతంత్ర్యంతోపాటు, ప్రత్యేకత నిలబెట్టుకోవలసిన అవసరం ఉంది. మన ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడడం అనేది ఎన్నికల సంఘం సర్వ స్వతంత్రతపైనే ప్రధానంగా ఆధారపడి ఉంది. మన ఎన్నికల విధానం ఎల్లప్పుడూ సరళీకరణ వైపేకాని, సంక్లిష్టత వైపు లేనేలేదు? మనది ఎప్పుడూ ఓటర్ల పక్షాన నిలబడే సర్వ స్వతంత్ర ఎన్నికల విధానమే దాన్ని కాపాడుకోవాలి.

– ఎన్.తిర్మల్
9441864514

# గవర్నర్‌పై నినదించిన ధిక్కారస్వరం

ఇటీవలి కాలంలో విశ్వవిద్యాలయ స్నాతకోత్సవ వేడుకలలో చోటుచేసుకుంటున్న నిరసనలు ప్రజాస్వామిక గళాలను సమున్నతంగా ఎత్తిపడుతున్నాయి. అమెరికాలోని ప్రతిష్టాత్మక మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎం.ఐ.టి)లో అభ్యసించిన భారత సంతతి విద్యార్థిని మేఘా వేమూరి మే నెల 29 నాడు 'గ్రాడ్యుయేషన్ డే' సందర్భంగా ప్రసంగిస్తూ ప్రధానంగా పాలస్తీనాపై ఇజ్రాయిల్ యుద్ధ చర్యలను 'నరమేధం'గా పేర్కొనడం తద్వారా అంతర్జాతీయ దృష్టిని ఆకర్షించి స్వేచ్ఛా పాలస్తీనా కోసం సంఘీభావాన్ని ప్రకటించారు. తాజాగా అదే కోవలోనే ఈనెల 13న తిరునల్వేలిలోని మనోన్మణియం సుందరనార్ యూనివర్సిటీ (ఎం.ఎస్.యు) 32వ స్నాతకోత్సవ కార్యక్రమంలో నాగర్‌కోయిల్ ప్రాంతానికి చెంది న పిహెచ్.డి స్కాలర్ జీన్ జోసెఫ్ తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి నుంచి తన డాక్టరేట్ పట్టాను స్వీకరించడానికి నిరాకరించి ఉద్దేశపూర్వకంగా వైస్ ఛాన్సలర్ నుంచి డాక్టరేట్ పట్టాను స్వీకరించి స్నాతకోత్సవ వేదికగా ధిక్కారస్వరంతో నినదించడం విశిష్ట ప్రాధాన్యాన్ని చేకూర్చింది. జీన్ జోసెఫ్ ఎంబిఎ పట్టా పొందిన తర్వాత పిహెచ్‌డి కార్యక్రమంలో భాగంగా 'మైక్రో ఫైనాన్స్'పై పరిశోధన చేశారు. నేను




ద్రవిడ నమూనాను నమ్ముతాను. నేను తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి గురించి అనేకంగా శోధించాను. ఆయన తమిళనాడు సంస్కృతి పట్ల పక్షపాతంతో వ్యవహరిస్తున్నారు. అలాగే ఆయన తమిళులకు మరియు తమిళనాడుకు ఏమీ చేయకపోగా రాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకంగా మరియు తమిళ భాషకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు. అందువలన తమిళనాడు గవర్నర్‌గా ఆయన తమిళం మరియు తమిళనాడుకు పెద్దగా ఏమి చేయలేదు. ఆ విధంగా ఏమి చేయని ఆ గవర్నర్ నుండి నేను డాక్టరేట్ పట్టాను తీసుకోకూడదు అని బలంగా నిర్ణయించుకున్నాను. అందువలన గవర్నర్ నుండి డాక్టరేట్ పట్టాను స్వీకరించడానికి నా మనసు ఇష్టపడలేదు' అని ఆమె చాలా స్పష్టంగా వ్యాఖ్యానించడం గమనార్హం. గవర్నర్ ఆర్.ఎన్. రవి అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాలను ఆమె ఆ వేదికగా ద్వారా బాహాటంగానే ఎత్తిచూపారు' అని చాలా స్పష్టంగా చెప్పవచ్చు. ద్రవిడ నమూనా ప్రభుత్వ విధానాలపై గవర్నర్ ఆర్.ఎన్.రవి వ్యతిరేకతను కొనసాగిస్తున్న తరుణంలోను ఆయన నుండి జీన్ జోసెఫ్ పిహెచ్‌డి పట్టాను నిరాకరించిన సందర్భంగా ఆమె చేసిన వ్యాఖ్యలు చేయడం సంచలనం సృష్టించడమే కాకుండా విస్తృత చర్చకు దారితీస్తున్నాయి. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ చంద్రశేఖర్ చాలా మంచి పనులు చేశారు. అందువలన వైస్ ఛాన్సలర్ నుండి డాక్టరేట్ పట్టాని స్వీకరించాలని నేను ముందే నిర్ణయించుకున్నాను. నేను స్నాతకోత్సవ వేదిక నుండి నా సీటుకు తిరిగి వచ్చినప్పుడు నా చుట్టూ ఉన్న కొంతమంది నాతోటి అభ్యర్థులు గవర్నర్‌ను పట్టించుకోకుండా వైస్ ఛాన్సలర్ నుండి డాక్టరేట్ పట్టాను స్వీకరించిన నా నిర్ణయాన్ని అభినందించారు అని ఆమె పేర్కొనడాన్ని ప్రత్యేకంగా గమనించాలి.

జె.జె.సి.పి.బాబూరావు
9493319690

# సైబర్ నేరస్తుల పట్ల అప్రమత్తత అవసరం

నిత్యం మనం వాడే స్మార్ట్‌ఫోన్, ల్యాప్‌టాప్, డెస్క్‌టాప్, చార్జింగ్ కేబుల్ డివైజ్ ఏదైనా సరే వానిని ఏమార్చి కొల్లగొట్టేందుకు సైబర్ నేరగాళ్లు ప్రతిచోటా మాటు వేసి ఉంటున్నారు. వీరు చేసే మోసాల గురించి అవగాహన కలిగి ఉండటం, తగిన జాగ్రత్తలు తీసుకోవటం ద్వారానే వారికి అడ్డుకట్ట వేయగలమని సంబంధిత శాఖ అధికారులు, ఆయా బ్యాంక్ అధికారులు అంటున్నారు. నేటి ఆధునిక కాలంలో ఆన్‌లైన్ షాపింగ్, ఆన్‌లైన్ డబ్బు చెల్లింపులు అతి సర్వ సాధారణం అయినాయి. జేబులో డబ్బులు అవసరం లేకుండానే మొబైల్ ఫోన్ చేతిలో ఉంటే ఏ విధమైన చెల్లింపులైనా చేసే అవకాశం ఉంది. అతి తెలివిగా కేటుగాళ్లు(హ్యాకర్లు) మనం మన మొబైల్ వాడకంలో ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా డబ్బులు కొల్లగొట్టేస్తారు. పాస్‌వర్డ్‌లు సరిగ్గా పెట్టుకోకపోయినా, వారి మాయమాటలకు పడిపోయినా ఖాతా ల్లో ఉన్నదంతా ఊడ్చిపెట్టుకుపోతుందని హెచ్చరిస్తున్నారు. ప్రతీ రోజు ఏదో ఒక చోట సైబర్ క్రైమ్ జరుగుతూ వుంది. మన అలసత్వం, అమాయకత్వాన్నే ఆసరాగా చేసుకొని కూర్చున్నచోటి నుంచే కోట్ల రూపాయలు కొల్లగొడుతున్నారు సైబర్ నేరగాళ్లు. వీరి బారి నుంచి కాపాడుకోవడానికి తగిన జాగ్రత్తలు సూచిస్తూ ఆర్బీఐ కొన్ని సూచనలు చేసింది.

**ఆర్‌బిఐ సూచనలు :** ఆన్‌లైన్‌లో షాపింగ్ చేస్తున్నప్పుడు సెక్యూర్ పేమెంట్ గేట్‌వేస్‌ను ఎంచుకోవాలి. లేదంటే మన సమాచారం మూడో వ్యక్తికి చేరే ప్రమాదం ఉన్నట్టే. మీ పాస్‌వర్డ్‌లు, పిన్ నంబర్లు, క్రెడిట్, డెబిట్‌కార్డుల నంబర్లు, సీవీవీ నంబర్లు భద్రంగా ఉంచుకోవాలి. మీ బ్యాంకు ఖాతాల వివరాలు.. క్రెడిట్, డెబిట్‌కార్డుల నంబర్లు సహా ఇతర వివరాలు ఎప్పుడూ మీ ల్యాప్‌టాప్స్, డెస్క్‌టాప్స్, వెబ్‌సైట్స్‌లో సేవ్ చేసి పెట్టుకోవద్దు. మీకు తెలియని వ్యక్తులు, సంస్థల నుంచి వచ్చే ఈ మెయిల్స్‌లోని అటాచ్‌మెంట్లు, ఫైళ్లపై ఎట్టిపరిస్థితుల్లో క్లిక్ చేయవద్దు. వాటితో మీ కంప్యూటర్‌లోకి ఫిషింగ్ లింక్‌లు వచ్చే ప్రమాదం ఉంది. కొత్తవారితో మీ చెక్‌బుక్ కాపీలు, కేవైసీ డాక్యుమెంట్లు షేర్ చేయవద్దు.



### డివైజ్ లేదా కంప్యూటర్ సెక్యూరిటీ ఇలా..

తరచూ మీ పాస్‌వర్డ్‌లు మారుస్తూ ఉండాలి.మీ డివైజ్‌ల్లో మంచి యాంటీ వైరస్ సాఫ్ట్‌వేర్‌లు ఇన్‌స్టాల్ చేసుకోవడంతోపాటు తరచూ డివైజ్‌లను అప్‌డేట్ చేసుకోవాలి. మీ కంప్యూటర్, ల్యాప్‌టాప్, స్మార్ట్‌ఫోన్లకు తప్పక పాస్‌వర్డ్ పెట్టుకోవాలి. మనకు తెలియని సోర్స్‌ల నుంచి యాప్స్‌ను డౌన్‌లోడ్ చేయవద్దు. మనం సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయినట్టు గుర్తించిన వెంటనే సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేయాలి. అదేవిధంగా 24 గంటలపాటు పనిచేసే సైబర్‌క్రైం హెల్ప్‌లైన్ నంబర్ 155260కు ఫిర్యాదు చేయవచ్చు. మన తెలుగు రాష్ట్రాలతో సహా ఇతర రాష్ట్రాల్లోనూ ఈ హెల్ప్‌లైన్ సేవలు ఉంటాయి. మనం కాల్ చేసిన వెంటనే పోలీసులు మన బ్యాంక్ ఖాతాను స్తంభింపజేస్తారు. దీని వల్ల మరింత సొమ్ము మనఖాతా నుంచి పోకుండా కాపాడుకోవచ్చు. తర్వాత కేసు దర్యాప్తు ఉంటుంది.

### ఇంటర్నెట్ బ్యాంకింగ్‌లో కింది జాగ్రత్తలు

ఇంటర్నెట్ బ్యాంకింగ్ చేస్తున్నప్పుడు ఎల్లప్పుడు వర్చువల్ కీబోర్డు (కంప్యూటర్ స్క్రీన్‌పైన కీబోర్డు కనిపిస్తుంది)ను వాడాలి. సాధారణ కీబోర్డుపై మనం ఏయే నంబర్లు నొక్కామన్నది ఇతరులు తెలుసుకునే అవకాశం ఉంటుంది.. ఇంటర్నెట్ బ్యాంకింగ్ లాగిన్ చేసిన వెంటనే లాగ్అవుట్ కావాలి. తరచూ మీ పాస్‌వర్డ్‌ను మారుస్తూ ఉండాలి. ఇంటర్నెట్ బ్యాంకింగ్‌కు.. మీ ఈమెయిల్‌కు ఒకే పాస్‌వర్డ్‌ను ఎట్టి పరిస్థితుల్లో పెట్టకోవద్దు. సైబర్ కేఫ్‌లు, ఇతర పబ్లిక్ కంప్యూటర్లలో ఇంటర్నెట్ బ్యాంకింగ్ చేయకపోవడం ఉత్తమం. మీ పాస్‌వర్డ్ మీ ఆన్‌లైన్ బ్యాంకు ఖాతాలకు, సోషల్ మీడియా ఖాతాలకు తాళం వంటిది. ఇది పక్కాగా ఉండేలా చూసుకోవాలి. అవకాశం ఉన్న ప్రతి చోటా టూ ఫ్యాక్టర్ (రెండంచెల సెక్యూరిటీ) అథెంటికేషన్ పెట్టుకోవాలి.

### ఫోన్ హ్యాకింగ్ మార్గాలివే.. ఫేక్ యాప్స్‌తో జాగ్రత్త

సైబర్ క్రిమినల్స్, హ్యాకర్లు స్పైవేర్‌ను టార్గెట్ చేసిన ఫోన్లలో ప్రవేశపెట్టేందుకు చాలా ఈజీ మార్గం ఫేక్ యాప్స్. మామూలుగా స్మార్ట్‌ఫోన్ల యూజర్లకు అవసరమైన యాప్స్‌ను పోలినట్టుగానే ఉండే నకిలీ యాప్స్ ప్లే స్టోర్‌లో పెడతారు. వాటిలో వాస్తవానికి అసలైన యాప్ ఉండదు. మనం తెలియక ఆ యాప్స్‌ను డౌన్‌లోడ్ చేశామంటే ఆటోమేటిక్‌గా ఫోన్ హ్యాక్ అయిపోతుంది. సోషల్ మీడియాలో, కొన్ని రకాల వెబ్‌సైట్లలో, పోర్న్ సైట్లలో కూడా ఈ ఫేక్ యాప్స్‌కు సంబంధించిన లింక్ ఎక్కువగా కనిపిస్తూ ఉంటాయి. పొరబాటున కూడా వాటిని క్లిక్ చేయకూడదు. అలాగే కొత్త యాప్స్ డౌన్‌లోడ్ చేసేటప్పుడు ఒకటికి రెండు సార్లు చెక్ చేసుకోవడం మంచిది.

### వాట్సాప్, ఈ-మెయిల్, ఎస్ఎంఎస్

వాట్సాప్, ఈమెయిల్స్, ఎస్ఎంఎస్ ద్వారా కూడా హ్యాకర్లు స్పైవేర్ లింకులు పంపుతారు. లోన్లు ఇస్తామని, జాబ్ ఆఫర్ అని, సర్‌ప్రైజ్ గిఫ్ట్ అని, లక్కీ డిప్ అని, ఫోన్‌కు కొత్త ఫీచర్స్ అని ఇలా రకరకాల ఫేక్ లింక్స్ క్రియేట్ చేసి వాట్సాప్, ఈమెయిల్, లేదా ఎస్ఎంఎస్ ద్వారా పంపి, మీ ఫోన్‌ను హ్యాక్ చేసే ముప్పు ఉంటుంది. పొరబాటున ఆ లింక్‌ను క్లిక్ చేస్తే ఫోన్‌లో హ్యాకర్ పంపిన వైరస్ ఇన్‌స్టాల్ అవుతుంది. దీంతో అది మన డేటాను మొత్తం హ్యాకర్‌కు పంపేస్తుంది. ఫోన్ ఆ హ్యాకర్ కంట్రోల్‌లోకి వెళ్లిపోతుంది. అందుకే అనవసరంగా పనికిరాని లింక్‌లు ఓపెన్ చేయకుండా ఉంటే బెటర్.

### సిమ్ కార్డ్ స్వాప్

మన పర్సనల్ డేటా పొరబాటున హ్యాకర్లకు దొరికితే హ్యాకర్లు సిమ్ కార్డు స్వాప్ టెక్నిక్ వాడుతారు. ఆ డేటా సాయంతో హ్యాకర్లు టెలికాం ఆపరేటర్‌కు కాల్ చేసి సిమ్ రిప్లేస్‌మెంట్ కోసం డిమాండ్ చేస్తారు. ఒకవేళ సిమ్ ఇష్యూ అయితే మన ఫోన్‌లో ఉన్న పాత సిమ్ డీయాక్టివేట్ అవుతుంది. దీంతో ఇక హ్యాకర్‌కు మన ఫోన్ నంబర్ ఫుల్ యాక్సిస్ వచ్చేస్తుంది. దీంతో మన బ్యాంక్ లావాదేవీలు, ఓటీపీలు అన్నీ ఆ ఫోన్‌కే వెళ్తాయి. అయితే ప్రస్తుతం సిమ్ తీసుకోవాలంటే ఆధార్ లింక్, బయోమెట్రిక్ తప్పనిసరి కావడంతో ఈ ప్రమాదం కొంత వరకు తగ్గుతుంది. కానీ సిమ్ క్లోనింగ్ అనే మరో ప్రక్రియ ద్వారా మన సిమ్ యాక్టివ్‌లో ఉండగానే, మన నంబర్‌తోనే ఇంకో సిమ్ క్రియేట్ చేసే టెక్నాలజీ కూడా వచ్చింది. ఇది ఇంకా ప్రమాదకరం. అందుకే ఆధార్ నంబర్ లాంటి మన పర్సనల్ డేటాను లీక్ కాకుండా చూసుకోవాలి. బ్లూటూత్ సహాయంతో కూడా హ్యాకర్లు ఒక నిర్ణీత దూరంలో ఉన్న ఫోన్లు, ల్యాప్‌టాప్‌లను హ్యాక్ చేసే చాన్స్ ఉంది. ఇందుకోసం హ్యాకర్లు ప్రత్యేకమైన సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగిస్తారు. ఈ హ్యాకింగ్ ఎక్కువగా బహిరంగ ప్రదేశాల్లో జరుగుతుంది. పబ్లిక్ వైఫైని వాడే వాళ్లు హ్యాకర్లకు ఈజీ టార్గెట్ అవుతారు. అందుకే పబ్లిక్ వైఫైని వాడకపోవడం మంచిది. అలాగే మీ వైఫైని ఓపెన్‌గా వదిలేయకుండా ఉండాలి. కచ్చితంగా స్ట్రాంగ్ పాస్‌వర్డ్ పెట్టుకోవాలి. సైబర్ నేరాల గురించి సరైన అవగాహన పెంచుకుని ఎవరికి వారు రక్షించు కోవాల్సిన ఆవశ్యకత ఉంది.

– కామిడి సతీష్ రెడ్డి
9848445134

# మేల్కొనకపోతే ప్రజాస్వామ్యానికే ప్రమాదం!

'ఫాసిజం అనేది ఒక్క రాత్రిలో రాదు. మెల్లమెల్లగా దేశంలోకి చొచ్చుకు వస్తుంది. వ్యవస్థలను క్రమంగా బలహీనపరుస్తుంది. ఆ తర్వాత ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా సమాధి చేస్తుంది..' జర్మనీలో నాజీ అనుభవాలను దృష్టిలో ఉంచుకొని చాలా మంది చరిత్రకారులు, రచయితలు చేసిన వ్యాఖ్యలివి.. ప్రస్తుతం భారతదేశం అటువైపే ప్రయాణిస్తున్నదా? అనే తీవ్రమైన ఆందోళన ప్రజాస్వామ్యవాదులను కలచివేస్తున్నది. ఎన్నికల నిర్వహణలో ఎలక్షన్ కమిషన్ వ్యవహరిస్తున్న తీరును ఇటీవల రాహుల్ గాంధీ బయటపెట్టాక.. ఈ ఆందోళన మరింత పెరిగింది. ఇండియాలో కూడా అలాంటి సిద్ధాంతాలను అనుసరిస్తున్నారా అనే అనుమానం వ్యక్తమవుతున్నది. ఈ అనుమానం.. వాస్తవరూపం దాల్చే దారిలో అడుగులు పడక ముందే.. ప్రజలు, ముఖ్యంగా యువత మేల్కొనాల్సిన అవసరముంది. లేకుంటే ప్రజాస్వామ్యానికి ప్రమా దం ఏర్పడి.. ప్రజల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది.

### అనేక సారూప్యతలు..

దేశంలో ప్రస్తుతం జరుగుతున్న కొన్ని పరిణామాలు.. ఆనాటి జర్మనీలో నాజీల పాలనా లక్షణాలను గుర్తుకు తెస్తున్నాయని విమర్శకులు, మేధావులు, ఫ్రీలాన్స్ జర్నలిస్టు లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నాజీ పాలనలో హిట్లర్ ఒక్కడినే దేశరక్షకుడిగా చిత్రీకరించారు. అప్పుడు జర్మనీలో జాతీయతను ఒక ఆయుధంగా మలిచి.. ప్రశ్నించే, విమర్శించే వారిని దేశద్రోహులుగా ముద్రవేసేవారు. ఇప్పుడు ఇండియాలోనూ భారత్ మాతాకీ జై వంటి నినాదాలను జాతీయతకు, తమ రాజకీయ ఎజెండాకు ఒక సాధనంగా మలుచుకుంటున్నారు. భారత్‌లో విపక్ష పార్టీల నేతలు, వారి కుటుంబసభ్యులపై ఈడీ, సీబీఐ, ఐటీ వంటి ప్రభుత్వ సంస్థల ద్వారా వారిని బలహీనపర్చే కార్యక్రమం కొనసాగుతున్నది. ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించే నేతలు, మేధావులు, సామాజిక కార్యకర్తలపై దేశద్రోహం ముద్ర వేసి అనేక సంవత్సరాలుగా జైళ్లలో ఉంచుతున్నారు. మైనార్టీలైన ముస్లింలు, క్రైస్తవుల పట్ల వివక్ష పెరిగేలా కుట్రలు పన్ని అమలు చేస్తున్నారు. సీఏఏ, ఎన్ఆర్సీ వంటి చట్టాలు ఇందులో భాగమే అనే అభిప్రాయాలున్నాయి. గోరక్షకుల దాడులు, మతమార్పిడి ఆరోపణలతో దాడులు, మణిపూర్‌లో జాతి హింస వంటివి ఈ వివక్షను స్పష్టంగా సూచిస్తున్నాయి.

### వ్యవస్థలను బలహీనం చేసి..

ముఖ్యంగా ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాల్సిన ఎలక్షన్ కమిషన్‌పై వస్తున్న తీవ్రమైన ఆరోపణలు ఇందుకు నిదర్శనం. అయితే ప్రజల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేసేలా ఈసీ సరైన జవాబు ఇవ్వకపోవడం ఈ అనుమానాలను మరింత బలోపేతం చేస్తున్నది. కొన్నేళ్లుగా వెలువడుతున్న తీర్పులను చూస్తే న్యాయవ్యవస్థపైనా ఒత్తిడి ఉన్నట్లు స్పష్టమవుతున్నది. అంతేకాకుండా గతంలో బీజేపీ ప్రతినిధిగా పని చేసిన ఒక నాయకురాలిని బాంబే హైకోర్టు జడ్జిగా ప్రతిపాదించడం కూడా ఇందులో భాగమేననే చర్చ జరుగుతున్నది. 'ఎలాంటి నేరం చేయకున్నా దేశంలోని అనేక మంది కవులు, రచయితలు, ప్రొఫెసర్లు, న్యాయవాదులు జైళ్ల లో మగ్గుతున్నారు.. కానీ బహిరంగంగా మారణహోమానికి పిలుపునిచ్చేవారికి మాత్రం బెయిల్ దొరుకుతున్నది' అని అరుంధతి రాయ్ ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. విమర్శనాత్మక ఆలోచనలను అణచివేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. విమర్శలు చేసినందుకు జేఎన్ యూ వంటి వర్సిటీల్లో విద్యార్థులు, ప్రొఫెసర్లు దాడులకు గురైన సందర్భాలు ఉన్నాయి. ఇదీ జర్మనీలో నాజీల విధానాన్ని గుర్తుకు తెస్తున్నాయన్నారు. జోసెఫ్ గోబెల్స్ నాయకత్వంలోని ప్రచార మంత్రిత్వ శాఖ జర్మనీలో మీడియాను పూర్తిగా నియంత్రించింది. ఇప్పుడు భారతదేశంలో మీడియా స్వేచ్ఛ క్రమంగా క్షీణిస్తున్నదని రిపోర్టర్స్ విత్‌ఔట్ బోర్డర్స్ వంటి సంస్థలు గుర్తించాయి, 2025 వరల్డ్ ఫ్రీడమ్ ఇండెక్స్ ప్రకారం 180 దేశాల్లో మీడియా స్వేచ్ఛలో ఇండియా 151వ స్థానంలో ఉన్నది. అంతేకాకుండా ప్రతి సంవత్సరం వివి ధ కారణాలతో వందలాది మంది జర్నలిస్టులను అరెస్ట్ చేస్తున్నారు. జర్నలిస్టుల హత్యలు సైతం జరుగుతున్నాయి. నాజీల పాలనలో మీడియా అంతా ప్రభుత్వ అనుకూల వార్తలను మాత్రమే ప్రసారం చేసేది. భారత్ లోనూ ప్రస్తుతం మీడియా ప్రభుత్వ వ్యతిరేక వార్తలకు చోటివ్వకుండా ప్రభుత్వ భజననే చేస్తున్నది. భారత దేశ ప్రధాన ప్రతిపక్ష నేత లేవనెత్తిన సందేహాలను దేశవ్యాప్తంగా అనేక పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా కవర్ చేయకపోవడం, అప్రధాన వార్తగా ప్రచురించడం ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నది. ఇంటర్నెట్ షట్‌డౌన్‌లు, సోషల్ మీడియా కంటెంట్‌ను బ్లాక్ చేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నారు.

### ఏకమైతేనే ప్రజాస్వామ్య పరిరక్షణ..

ప్రస్తుతం దేశపాలకులు అనుసరిస్తున్న విధానాలు ప్రజ ల్లో ఒకరకమైన అనుమానం, భయాన్ని సృష్టిస్తున్నాయి. చరిత్ర చెప్పిన పాఠాల నుంచి ప్రజలు ఇప్పటికైనా నేర్చుకోవాలి. అందరూ ఏకమవ్వాలి. భారతదేశం ఫాసిజం వైపు జారకుండా కాపాడుకోవాలి. ప్రజాస్వామ్య పరిరక్షణకు ముందుకు కదలాలి. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని గుర్తించాలి.

– ఫిరోజ్‌ఖాన్
9640466464

## బంట్వారంలో ఘనంగా ఫోటోగ్రఫీ దినోత్సవం



**ప్రజాపక్షం/బంట్వారం :** బంట్వారం మండల కేంద్రంలో 186 వ ప్రపంచ ఫోటో మరియు విడియో గ్రఫీ దినోత్సన్ని మండల అధ్యక్షులు మోహన్ కూమార్ ఆధ్వర్యంలో లూయిస్ డాగ్యూరే చిత్ర పటానికి పూలమాల వేసి స్వీట్స్ పంచుకొని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లేడిస్ ఫోటోగ్రాఫర్ స్వరూప, ప్రవీన్, సుధకార్, శ్రీకాంత్, అర్జున్, శ్యామ్, శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

## నూతన డ్రైనేజీలను నిర్మించండి



**ప్రజాపక్షం/బోడుప్పల్ :** గత కొద్దిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఫీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పలు కాలనీలు జలమయమై ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఫీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి పలు లోతట్టు ప్రాంతాలలో పర్యటించి, ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, అవసరమైన చోట నూతన డ్రైనేజీ పైప్‌లైన్‌లు వేయాలని, సంబంధిత ఎఇ, ఇతర వర్కింగ్ ఇన్‌స్పెక్టర్లకు రవి సూచించారు. డెంగ్యూ, మలేరియా, వంటి వ్యాధులు రాకుండా ప్రజలు తమ పరిసరాలలో వర్షపు నీరు నిలవకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, మున్సిపల్ సిబ్బంది, వివిధ కాలనీల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.



## ఐఎస్ఓలను దక్కించుకున్న యాదగిరిగుట్ట

### దేశంలోనే ఎనర్జీ ఆడిట్ ను నిర్వహించిన తొలి ఆలయం

**ప్రజాపక్షం/హైదరాబాద్:** యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మి నరసింహా స్వామీ ఆలయానికి నాలుగు ఐఎస్ఓ సర్టిఫికేషన్ పురస్కారాలు యాదగిరి గుట్ట లయానికి లభించాయి. దేశంలోనే ఎనర్జి ఆడిట్ నిర్వహించిన మొట్ట మొదటి ఆలయంగా, స్వామివారి అన్న, ప్రసాదాల విషయంలో అత్యంత ఉన్నత ప్రమాణాలు, గుట్ట సందర్శనకు వచ్చే యాత్రికులకు మెరుగైన, సంతృప్తికర సౌకర్యాలు కల్పించడం, భక్తులకు సంతృప్తికరమైన దైవ దర్శనం కల్పించడం, తదితర అంశాలకు ఈ నాలుగు అవార్డులు లభించాయి. గత రెండు నెలలుగా విజయవంతంగా ఐఎస్ఓ ఇన్స్పెక్షన్ సర్టిఫికేషన్, ఆడిట్‌ను హెచ్ వైఎం ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ ఆధ్వర్యంలో గుట్టలో నిర్వహించారు.. కాగా ఈ ఐఎస్ఓ సర్టిఫికెట్లను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దనసరి అనసూయ, సి.ఎస్ రామకృష్ణారావు ల సమక్షంలో రాష్ట్ర దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్, ఎండోమెంట్ కమీషనర్, యాదగిరిగుట్ట కార్యనిర్వహణాధికారి వెంకట్ రావు లకు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎస్.ఓ సర్టిఫికేషన్ బాధ్యులు ఆలపాటి శివయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు సజావుగా జరగాలి

### అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరిః**రాబోయే ఖరీఫ్ సీజన్ 2526 సందర్భంగా రైతుల నుండి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగే విధంగా అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. తన ఛాంబర్‌లో మంగళవారం ప్యాడి యాక్షన్ ప్లాన్‌పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 14 ప్యాడి కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, వాటికి అవసరమైన ఖాళీ సంచుల సమీకరణ, పిపిసిల వద్ద అవసరమైన తూకం యంత్రాలు, తేమ కొలిచే పరికరాలు, షెడ్ల ఏర్పాట్లు, రైతులకు తాగు నీరు, మరగు దొడ్లు వంటి మౌలిక వసతులు, మిల్లుల వద్ద గన్నీలు, రవాణా వాహనాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్యాడీని విక్రయించే విధంగా పారదర్శక చర్యలు తీసుకోవాలన్నారు. మార్కెటింగ్ శాఖాధికారులు ప్యాడి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు సరైన అవగాహన కల్పించి క్రమపద్ధతిలో టోకెన్లు జారీ చేయాలని, సివిల్ సప్లయిస్ శాఖాధికారులు మిల్లర్లతో సమన్వయం చేసుకొంటూ ప్యాడి రవాణా,మరియు నిలువలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. వ్యవసాయ శాఖాధికారులు రైతులకు ముందస్తు సూచనలిస్తూ తేమ శాతం 17 శాతం మంచికుండా తెచ్చే విధంగా సరైన అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. అధిక తేమ ఉన్న పంటను తీవటం వల్ల రైతులకు నష్టాలు కలిగే అవకాశాలున్న విషయాన్ని రైతులకు తెలియచేయాలన్నారు. ఈ సమావేశంలో పౌరసరఫరా సంస్థ జిల్లా మేనేజర్ సుగుణబాయి. సివిల్ సప్లయిస్ అధికారి శ్రీనివాస్ రెడ్డి,మార్కెటింగ్, జిల్లా సహకార శాఖాధికారులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మారిన కేబుల్ వైర్ల తొలగింపు

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** విద్యుత్ స్తంభాలకు ఉన్న కేబుల్ వైర్లు ప్రమాదకరంగా మారడంతో తొలగిస్తున్నామని శామీర్‌పేట లైన్ ఇన్స్‌పెక్టర్ యాదగిరి అన్నారు. మంగళవారం శామీర్‌పేటలోని విద్యుత్ స్తంభాలకు ఉన్న కేబుల్, ఇంటర్ నెట్ వైర్లను తొలగించారు. ఇటీవల నగరంలోని రామంతపూర్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల సందర్భంగా ఉట్టి కొట్టె కార్యక్రమంలో కేబుల్ వైర్ల వలన విద్యుత్ ప్రమాదం జరిగి ఆరు మంది యువకులు మృతి చెందారు. ఈ సందర్భంగా లైన్ ఇన్స్‌పెక్టర్ యాదగిరి మాట్లాడుతూ



విద్యుత్ స్తంభాలకు టీవి, ఇంటర్నెట్‌లకు సంబందించిన వైర్లు అస్తవ్యస్తంగా ఉండటంతో తాము విధులు నిర్వహించేటప్పుడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెప్పారు. పలుమార్లు ఆపరేటర్లకు విన్నవించిన కేబుల్ వైర్లను సరిచేయలేదన్నారు. నిబంధలనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన కేబుల్ వైర్లను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు యుద్ధప్రాతిపదికన తొలగిస్తున్నామని చెప్పారు. వినియోగదారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ లైన్‌మెన్‌లు, హెల్పర్‌లు సిబ్బంది పాల్గొన్నారు.

### హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా..

# వైభవోపేతంగా గణేశ్ నవరాత్రి ఉత్సవాలు

### హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** హైదరాబాద్‌ల బ్రాండ్ ఇమేజ్‌ను మరింత పెంచేలా గణేశ్ ఉత్సవాలను వైభోపేతంగా నిర్వహిస్తామని హైదరాబాద్ ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల్లో గణేశ్ ఉత్సవాలు – 2025 ఏర్పాట్లపై మంగళవారం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం(ఎంసిహెచ్ఆర్‌డి)లో జరిగిన సమన్వయ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఎమ్మెల్సీ దయానంద్, డిజిపి డాక్టర్ జితేందర్, అదనపు డిజిపి మహేశ్ భగవంత్, హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్, హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్, సైబరాబాద్ కమిషనర్ అవినాస్ మహంతి, రాచకొండ కమిషనర్ సుధీర్ బాబులతో పాటు పలు ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు, గణేశ్ ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు. ఈ నెల 27న ప్రారంభమై సెప్టెంబర్ 6వ తేదీన ముగియనున్న గణేశ్ ఉత్సవాలు సజావుగా జరిగేందుకు ప్రజలు, నిర్వాహకులు పూర్తి సహకారం అందించాలని మంత్రి కోరారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శనంలో వినాయక విగ్రహాల ప్రతిష్ఠాపన, ఉత్సవాల నిర్వహణ, నిమజ్జనం కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీసులు పటిష్ఠ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్, అగ్ని ప్రమాదాలు జరగకుండా చూడాలని అధికారులకు స్పష్టం చేశారు. నిర్వాహకులు కూడా స్వీయ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**జిహెచ్ఎంసిది కీలక పాత్ర : మేయర్**

గణేశ్ ఉత్సవాల నిర్వహణలో జిహెచ్ఎంసి కీలక పాత్ర పోషిస్తుందని గ్రేటర్ హైదరాబాద్ నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి అన్నారు. గత ఏడాదితో పోలిస్తే మరింత ఘనంగా ఈ వేడుకలను నిర్వహిస్తామని ఆమె అన్నారు. వర్షాలు కురుస్తున్నందున అందరూ అప్రమత్తంగా ఉండి, ఎలాంటి ఆటంకాలు లేకుండా ఉత్సవాలు నిర్వహించుకోవాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో ఏమైనా సమస్యలు ఉంటే ఉత్సవ సమితి సభ్యులు లిఖిత పూర్వకంగా తనకు కానీ, కమిషనర్‌కు కానీ తెలిజేస్తే, వాటిని పరిష్కరిస్తామన్నారు.

గణేశ్ ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసు యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తోందని డిజిపి డాక్టర్ జితేందర్ తెలిపారు. గత సంవత్సరం కంటే అదనపు సిబ్బందిని విధుల్లోకి తీసుకుంటామని తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయం ఉంటే వేడుకలు విజయవంతంగా జరుగుతాయని ఆయన చెప్పారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించేందుకు పోలీస్ యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తుందన్నారు.

ఉత్సవాల సందర్భంగా పౌరుల సౌకర్యం, భద్రత కోసం జిహెచ్ఎంసి అన్ని విభాగాలతో కలిసి కృషి చేస్తుందని కమిషనర్ ఆర్.వి. కర్ణన్ తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో జరిగే గణేష్ ఉత్సవాలలో జిహెచ్ఎంసి కీలక పాత్ర పోషిస్తుందన్నారు. రోడ్ల మరమ్మతులు, శుభ్రత, వీధి దీపాలు, తాగునీటి సదుపాయం, మొబైల్ టాయిలెట్లు, వైద్య శిబిరాలు, కృత్రిమ చెరువుల నిర్మాణం వంటి ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ఈ ఏడాది నగర ప్రజలకు 2 లక్షల ఎకోఫ్రెండ్లీ గణేశ్ విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఇంజనీరింగ్ బృందాలు హుస్సేన్‌సాగర్‌తో పాటు ప్రధాన చెరువులు, నిమజ్జన స్థలాల్లో క్రేన్లు, పరికరాలను సిద్ధం చేస్తున్నాయన్నారు. కమిషనర్ మంత్రికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గణేశ్ మండపాలకు గత సంవత్సరం లాగే ఉచిత విద్యుత్ అందిస్తామని టిజిఎస్‌పిడిసిఎల్ సిఎండి ముషారఫ్ అలీ ఫరూఖీ తెలిపారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చూస్తామన్నారు.

**గణేశ్ నిమజ్జన కార్యాచరణ గైడ్ ఆవిష్కరణ**

ఈ సందర్భంగా, ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం కోసం జిహెచ్ఎంసి రూపొందించిన 'గణేష్ నిమజ్జన కార్యాచరణ' గైడ్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ గైడ్‌లో ఉత్సవాల నిర్వహణకు సంబంధించిన అన్ని వివరాలు, అధికారులు, గణేశ్ యాక్షన్ టీమ్ సభ్యుల మొబైల్ నెంబర్లను పొందుపరిచారు.




## రామంతాపూర్ ఘటనపై హెచ్‌ఆర్‌సి సీరియస్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** రామంతపూర్ శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో విద్యుత్ షాక్ ఘటనపై తెలంగాణ మానవ హక్కుల కమిషన్ (హెచ్‌ఆర్‌సి) సుమోటో కేసుగా స్వీకరించారు. ఈ ఘటనపై హెచ్‌ఆర్‌సి ఆగ్రహం వ్యక్తం చేసింది. విద్యుత్ లైన్లు సరిగా లేనందునే ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక నివేదికల ఆధారంగా హెచ్‌ఆర్‌సి సుమోటో కేసుగా నమోదు చేసింది.

హైదరాబాద్ రామంతపూర్‌లో కృష్ణ జన్మాష్టమి శోభ యాత్రలో ఆరుగురి ప్రాణాలు కోల్పోగా, తీవ్రంగా గాయపడిన విషాదకరం. ఘటనకు గల కారణం, అధికారుల నిర్లక్ష్యం, తక్షణ పరిష్కార చర్యలు, బాధితుల కుటుంబాలకు పరిహారం.. భద్రతా చర్యలపై సెప్టెంబర్ 22 వ తేదీ లోపు సమగ్ర నివేదిక సమర్పించాలని టిజిఎస్‌పిడిసిఎల్ సిఎండి కి ఆదేశాలు జారీ.



## స్పోర్ట్ అథారిటీ ఎండి సోనీ బాలదేవికి ఒయు డాక్టరేట్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ ప్రాధికార సంస్థ వైస్ ఛైర్మెన్ మేనేజింగ్ డైరెక్టర్ ఏ.సోనీ బాలాదేవి ప్రతిష్టాత్మక ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టా పొందింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ బాటనీ విభాగంలో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి సేకరించిన జిమ్నీమా సిల్వెస్ట్రేలోని ఫైటోకెమికల్ సమ్మేళనాల పెరుగుదలలో ట్రైకోడెర్మా ప్రభావిత్వంపై అధ్యయనాలు అన్న అంశంపై ఆమె పరిశోధనా పత్రానికి యూనివర్సిటీ డాక్టర్ రేట్ తో సత్కరించింది. తెలంగాణ రాష్ట్ర గవర్నర్, యూనివర్సిటీ ఛాన్సలర్ జిష్ణు దేవా శర్మ, ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం కుమార్ ల చేతుల మీదుగా ఈ డాక్టరేట్ పట్టా ప్రధానం జరిగింది. క్రీడలు, యువజన సేవల శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి,తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఛైర్మన్ శివసేన రెడ్డి , డాక్టర్ సోనిబాలా దేవికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## గంజాయి గుట్టు రట్టు రూ.4.5 లక్షల సొత్తు స్వాధీనం

### వివరాలు వెల్లడించిన డిసిపి శిల్పవల్లి

**ప్రజాపక్షం / హైదరాబాద్:** విజయవాడ నుంచి హైదరాబాద్ మీదుగా ఔరంగాబాద్‌కు స్మగ్లింగ్ చేస్తున్న ఓ గంజాయి ముఠా గుట్టును హైదరాబాద్ సెంట్రల్ జోన్ పోలీసులు రట్టు చేశారు. గంజాయి తరలిస్తున్న ఓ మహిళతో పాటు యువకుడిని దోమల్ గూడ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు మంగళవారం సెంట్రల్ జోన్ డిసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిసిపి శిల్పవల్లి వివరాలను వెల్లడించారు. మహారాష్ట్ర ఔరంగబాద్ కు చెందిన కోమల్ సోమినాథ్ పవార్ వరుసకు కొడుకు అయ్యే సాహిల్ మహేష్ సాలుంకే తో కలిసి గంజాయి వ్యాపారం చేస్తుంది. మంగళవారం ఉదయం దోమలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబేద్కర్ కాలనీ,లిబర్టీ చౌరస్తాలో అనుమానాస్పదంగా లాగేజ్ బ్యాగులతో ఉండగా, దోమల్ గూడ పోలీసులు అదుపులోకి



తీసుకొని విచారించరించడంతో అసలు విషయం బయటపడిందని తెలిపారు. వైజాగ్ బాబు అనే వ్యక్తి నుంచి విజయవాడలో కిలో రూ.25 వేల చొప్పున రూ. 4.5 లక్షలు విలువ చేసే 18 కేజీల గంజాయిని కొనుగోలు చేశారు. గత కొంతకాలంగా ఔరంగబాద్ లో ఈ గంజాయిని అధిక ధరకు విక్రయిస్తున్నట్లు విచారణలో తేలిందని పేర్కొన్నారు. గంజాయి విక్రయించిన బాబు అనే వ్యక్తి పరారీలో ఉన్నాడని, గంజాయితో పాటు, రెండు మొబైల్ ఫోన్లు సీజ్ చేసి , వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నామని శిల్పవల్లి వెల్లడించారు. ఈ సమావేశంలో ఎస్‌హెచ్ ఓ శ్రీనివాస్ రెడ్డి, అడిషనల్ డిసిపి సెంట్రల్ జోన్ బి.ఆనంద్, ఎసిపి గాంధీ నగర్ డివిజన్ ఏ.యాదగిరి, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ దోమలగూడ డి.శ్రీనివాస్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కే. శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ సిబ్బంది ఎస్.సాయి కుమార్, ఖలీల్, జె .సతీష్ కుమార్, ఆగ తాహెర్ అబ్బాస్, పి దుర్గా భవాని, అబ్దుల్ ఖాదర్ జిలాని, పాల్గొన్నారు.



## బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ రాధికా

**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి :** విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించటంలో పాఠశాల ఉపాధ్యాయులంతా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా సూచించారు. కీసర మండలంలోని అంకిరెడ్డిపల్లిలో ఉప్పల్, కుత్బుల్లాపూర్‌లకు నిర్వహిస్తున్న మహాత్మా జ్యోతిబాపూలే బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసారు. పాఠశాలలోని వంటగది, వంట సామగ్రిని నిలువ చేస్తున్న గదిని పరిశీలించి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యార్థులకు నాణ్యమైన పదార్థాలను ఇవ్వాలన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ రాజమణిని ఏవైనా సమస్యలున్నాయా అని ప్రశ్నించారు.

## తాళం వేసిన ఇంట్లో భారీ చోరీ

### 80 గంటల్లో ఛేదించిన పోలీసులు...బంగారం, నగదు స్వాధీనం




**ప్రజాపక్షం/చర్లపల్లిః** తాళం వేసిన ఇంట్లో గుర్తు తెలియని నిందితుడు తాళం పగలగొట్టి నగదు, బంగారం అపహరించిన సంఘటన కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎసిపి వెంకట్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కుషాయిగూడ పిఎస్ పరిధిలోని ఎఎస్ రావు నగర్ రుక్మిణీపురి కాలనీలో 15వ తేదీ మధ్యాహ్నం కుటుంబంతో కలసి వివాహ కార్యక్రమానికి వెళ్లిన ఓ ఇంట్లో తాళాన్ని పగలగొట్టిన రతిరామ్ తండా నెల్లికురురుల్ మహబూబాబాద్ జిల్లాకు చెందిన గుగులోత్ నవీన్(21) 15 లక్షల విలువైన పలకసర్లు (40 గ్రాముల బంగారం), గోల్డ్ చైన్ (38 గ్రాములు), బంగారు గాజులు (40 గ్రాములు),బంగారు గాజులు(245 గ్రాములు), బంగారు రింగ్ (3 గ్రాములు), పగడాలు చైన్, యాంటిక్యూ జ్యువెల్లరీ దొంగిలించాడు. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తుండగా 19వ తేదీ మంగళవారం ఉప్పల్ బస్ స్టాప్ వద్ద 80 గంటలలో బంగారు ఆభరణాలతో పాటు లక్ష 70 వేల నగదు ఉన్న నిందితుడిని పట్టుకున్నారు. దొంగిలించిన వాటిని పోలీసులు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. కేసును ఛేధించిన ఎసిపి వెంకట్‌రెడ్డి, సిఐ భాస్కర్‌రెడ్డి, డిఐ వెంకటేశ్వర్లు, సిబ్బందిని సిపి సుధీర్ బాబు అభినందించారు.

## డబుల్ బెడ్‌రూం నివాసితుల రిలే నిరాహార దీక్షలు



**ప్రజాపక్షం/మల్కాజిగిరి:** మేడ్చల్ జిల్లా కీసర మండల పరిధిలోని అహ్మద్‌గూడ ప్రాంతంలోని డబుల్ బెడ్‌రూం ఫేజ్1 ల నివాసితులకు మౌలిక వసతులు కల్పించాలంటూ ఇక్కడి నివాసితులు ఆందోళన బాట పట్టారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలన్న డిమాండ్‌తో సోమవారం నుండి రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తున్నారు.డబుల్ బెడ్‌రూంలలో ఖచ్చితంగా నివాసం ఉండాలంటూ నిర్దేశిస్తున్న అధికారులు మౌలిక వసతుల విషయం మాత్రం పట్టించుకొంటున్న పాపాన పోవటం లేదని ఫేజ్1 కమిటి ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డబుల్ బెడ్ రూంలలో భవనాలకు పగుళ్లు ఏర్పడి నీరు గదుల్లో నీరు కారుతోందని, నిర్మాణాల్లో కనీస నాణ్యతా ప్రమాణాలు పాటించలేదన్నారు. భవనాల్లో జనరేటర్లు ఏర్పాటు చేయాలని, పై అంతస్తుల్లో పగుళ్ల లీకేజిలకు మరమ్మత్తులు చేయాలని, లిఫ్టులను గ్రౌండ్ ఫ్లోర్‌కు పరిమితం అయ్యే పనులను వేగవంతం చేయాలని, ప్యానల్ బోర్డులకు గ్రిల్స్ ఏర్పాటు చేయాలని, ఎస్‌టిపిలు నిరంతరం పని చేసే విధంగా చూడాలని, సికింద్రాబాద్ వరకు ఆర్టీసీ బస్సులను నడిపించాలని, సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్న డిమాండ్లతో ఇక్కడి నివాసితులు సోమవారం నుండి దీక్షలు కొనసాగిస్తున్నారు. ఇక్కడ అసంపూర్తిగా వదిలేసిన పనులు చాలా ఉన్నాయని, వాటిని హౌసింగ్ బోర్డు అధికారులు పూర్తి చేయాలన్నారు. అదే విధంగా ఈ ప్రాంతంలో రేషన్ దుకాణాల ఏర్పాటు, అంగన్వాడి, బస్తీ దవఖానా, ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలన్నారు.

## ప్రపంచంతో పోటీపడేతత్వం విశ్వవిశ్వాణి కళాశాలతోనే సాధ్యం

### గవర్నర్ చేతుల మీదుగా బంగారు పతకం అందుకున్న విద్యార్థిని చిన్నారి



**ప్రజాపక్షం/శామీర్‌పేట :** ప్రపంచంతో పోటీపడే అవకాశాలను అందిపుచ్చుకోవడం విశ్వవిశ్వాణి కళాశాలతోనే సాధ్యమవుతుందని కళాశాల చైర్మన్ శ్రీనివాస్ ఆచార్య అన్నారు. మంగళవారం ఉస్మానియా విశ్వవిద్యాలయం నిర్వహించిన 84వ స్నాతకోత్సవంలో ఎంబిఏ ఫైనాన్స్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చినందుకుగాను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ , ఇస్రో చైర్మన్ శ్రీనివాసన్, వైస్ చాన్స్‌లర్ కుమార్, చేతుల మీదుగా చిన్నారికి సముద్రాల సత్యనారాయణమూర్తి మెమోరియల్ బంగారు పతకాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ శ్రీనివాస్ ఆచార్య మాట్లాడుతూ విశ్వవిశ్వాణి కళాశాల విద్యార్థుల ప్రతిభ పాఠవాలకు నిదర్శనం ఈ అవార్డు అని అన్నారు.


కళాశాల ప్రసిడెంట్ జిఎస్ఎస్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ ప్రపంచంతో పోటీపడి బంగారు పతకాలను సాదించడం విశ్వవిశ్వాణి కళాశాల గొప్పదనం అని పేర్కొన్నారు. విశ్వవిశ్వాణి డైరక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ ఉన్నత విద్యను బోధించడంతో పాటు ఉపాధి అవకాశాలను కల్పిస్తు ఎంతో మంది వ్యాపార వేత్తలను తీర్చిదిద్దిన ఘనత ఈ కళాశాలకే దక్కుతుందన్నారు.

డైరక్టర్ మదన్ మోహన్ మాట్లాడుతూ మా కళాశాల విద్యార్థినికి బంగారు పథకం రావడం చాల సంతోషంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీకాంత్, ఆద్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలతో ప్రజాప్రతినిధుల మూఖాముఖీ

### పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి





**ప్రజాపక్షం/తాండూర్ :** ప్రజలు ప్రజాప్రతినిధులతో ముఖాముఖీ కార్యక్రమంన్ని తాండూర్ ఎబమ్మెల్యే మనోహర్‌రెడ్డి ప్రారంభించి వివిధ గ్రామల నుండి వచ్చిన ప్రజల నుండి వినతులు స్వీకరించారు. అనంతరం అధికారులతో మాట్లాడి పలు సమస్యలను పరిష్కరించాలని అధికారులకు పంపించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రజాప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుండి ఎక్కడా సమస్యలనుఅక్కడే పరిష్కరించడం జరుగుతుంది అని అన్నారు. ఇందులో ముఖ్యంగా భూ సమస్యలు ,ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు గురించి అధికారులకు తెలియజేయడం జరుగుతుందని అన్నారు. తన పరిధిలో పరిష్కరించాని సమస్యలను మంత్రుల ,ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువేళ్లి పరిష్కరణకి కృషి చేస్తానాని అన్నారు.

## భారీ వర్షాలపట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

### ఎస్‌పి నారాయణరెడ్డి

**ప్రజాపక్షం/మోమిన్‌పేట్ :** వికారాబాద్ జిల్లా ఎస్‌పి నారాయణరెడ్డి మంగళవారం మోమిన్ మండల పరిధిలోని నంది వాగు ప్రాజెక్టు వద్ద ప్రస్తుత పరిస్థితిని సమీక్షించారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా చెరువులో నీటి మట్టం గణనీయంగా పెరిగిన నేపథ్యంలో చెరువులను, చుట్టు ప్రక్కల గ్రామాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడూతు అక్కడి పరిస్థితులపై సంబంధిత అధికారులతో చర్చించారు. ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ , ఆయన కొన్ని కీలక సూచనలు జారీ చేశారు. చెరువు పరిసర ప్రాంతాలకు అవసరంలేని పక్షంలో ప్రజలు వెళ్లకూడదు, అపరిచితులు, పర్యాటకులు ఈ ప్రాంతానికి దూరంగా ఉండాలని



సూచించారు. పిల్లలు, వృద్ధుల భద్రత ముఖ్యం, చెరువులో నీటిమట్టం పెరిగినందున, తల్లిదండ్రులు తమ పిల్లలను అలాగే వృద్దులను చెరువు దగ్గరికి వెళ్లనివ్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ స్పష్టం చేశారు.

**ప్రమాదాల గురించి సమాచారం ఇవ్వండి :** చెవురు వద్ద ఎటువంటి ప్రమాదకర పరిస్థితులను గమనించినా, వెంటనే డయల్ 100 లేదా సమీపంలోని పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి. తద్వారా తక్షణ సహాయక చర్యలు చేపట్టవచ్చని ఎస్‌పి తెలిపారు. ప్రజలకు తక్షణ సహాయం అందించడానికి చెరువు వద్ద క్రమం తప్పకుం డా పోలీసు గస్తీ బలగాలు అందుబాటులో ఉండాలని ఎస్‌పి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ డిఎస్‌పి శ్రీనివాస్‌రెడ్డి, మోమిన్‌పేట్ సిఐ వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ మోసాల పట్ల అప్రమత్తం

**ప్రజాపక్షం/తుర్కయాంజల్:** డిజిటల్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈడీ రాజీవ్ మిశ్రా అన్నారు. మంగళవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని ఇంజాపూర్ ప్రభుత్వ పాఠశాలలో బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గ్రామస్థాయి జన సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విచ్చేసిన బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈడీ రాజీవ్ మిశ్రా, ఫీల్డ్ జనరల్ మేనేజర్ మనోజ్ కుమార్ శ్రీ వాస్తవ, తెలంగాణ జోన్ అధికారి ముఖేష్ కుమార్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం, ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఆర్థిక సేవల విభాగము ఆదేశానుసారం పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సామాజిక భద్రత కల్పించడమే లక్ష్యంగా బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామ పంచాయితీలలో శిబిరాల నిర్వహిస్తుందని తెలిపారు. బీసీ ద్వారా అకౌంట్, బ్యాంకు ఖాతా తెరిచే స్టాల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా కేవైసీ అప్డేట్ చేసే స్టాల్, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజపూర్ బ్యాంక్ మేనేజర్ పద్మ, బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు పాల్గొన్నారు.

## ఎసిబికి చిక్కిన తహసీల్దార్, సర్వేయర్



**ప్రజాపక్షం/రంగారెడ్డి:** జిల్లాలోని ఆమన్‌గల్ తహసీల్దార్ లలిత, సర్వేయర్ కోట రవిలు ఎసిబి అధికారులకు పట్టుబడ్డారు. ఓ రైతు భూమి రిజిస్ట్రేషన్ పూర్తి చేసినందుకు, బాధితుడి అమ్మమ్మ పేరుమీదున్న భూమిని తన పేరుపై రిజిస్ట్రేషన్ చేయడంతోపాటు మరికొన్ని కరెక్షన్స్ చేయడానికి తహసీల్దార్ లలిత, సర్వేయర్ కోట రవి ఫిర్యాదుదారుడి నుంచి యాభై వేల రూపాయలు లంచం డిమాండ్ చేసినట్లు ఎసిబి ఎసిపి శ్రీధర్ తెలిపారు. ఫిర్యాదుదారుడు నుండి గత నెల 29న తహసీల్దార్ లలిత రూ.50వేలు తీసుకున్నట్లు, మరో 50 వేలు డిమాండ్ చేయడాన్ని, అదే విధంగా సర్వేయర్ కోట రవి సైతం మరో యాభై వేలు డిమాండ్ చేయడంతో ఫిర్యాదుదారుడు ఎసిబి అధికారులను ఆశ్రయించాడు. మంగళవారం ఉదయమే ఎసిబి అధికారులు, కందుకూరు ఆర్‌డిఒ జగదీశ్వర్ రెడ్డి, ఆమనగల్ తహసీల్దార్ కార్యాలయానికి చేరుకొని విచారణ చేపట్టారు. విచారణలో తహసీల్దార్, సర్వేయర్ లంచం తీసుకున్నట్లు రుజువు కావడంతో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎసిబి అధికారులు వివరించారు.





## మైత్రీవనం నాలా పునర్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయండి

### జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** మైత్రీవనం వద్ద ఉన్న వర్షపు నీటి నాలా పునర్ నిర్మాణానికి సంబంధించిన ప్రణాళికలను వెంటనే సిద్ధం చేయాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, చీఫ్ ఇంజనీర్(నిర్వహణ) సహదేవ్ రత్నాకర్, సాంకేతిక కన్సల్టెంట్‌లతో కలిసి మంగళవారం మైత్రీవనం నాలాను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భనలో, ప్రస్తుతం వర్షపు వరదనీటి ప్రవాహానికి ఎదురవుతున్న అడ్డంకులు, సమస్యలను అధిగమించే మార్గాలపై కమిషనర్ అధికారులతో చర్చించారు. ప్రజా భద్రత, ఆస్తుల పరిరక్షణను దృష్టిలో పెట్టుకుని వరదనీటి ప్రవాహం సజావుగా సాగేలా సమర్థవంతమైన వరద నిర్వహణకు వీలుగా నాలాను పునర్నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించాలని ఆయన సూచించారు. ఈ నాలా పునర్నిర్మాణ ప్రాజెక్టు ద్వారా భవిష్యత్తులో వరదలు రాకుండా నివారించవచ్చని, స్థానిక ప్రజలకు, ఆస్తులకు భద్రత కల్పించవచ్చని అన్నారు.

## సంపులో పడిన వ్యక్తిని కాపాడిన హైడ్రా



### చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలింపు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** గాంధీ ఆసుపత్రికి సంబంధించిన సంపులో పడి గాయాలపాలైన వ్యక్తిని మంగళవారం హైడ్రా కాపాడింది. మంగళవారం ఉదయం అక్కడి వారు గ్రహించి హైడ్రా డీఆర్‌ఎఫ్ కంట్రోల్ రూమ్‌కు సమాచారం ఇచ్చారు. రెస్క్యూ టీం ఇన్‌ఛార్జ్ స్వామి నేతృత్వంలోని బృందం వెళ్లి ఆయనను కాపాడింది. కవాడిగూడకు చెందిన హరీష్(35)గా గుర్తించారు. సోమవారం రాత్రి ఎప్పుడో తాగిన మత్తులో పడిపోయి ఉంటాడని భావిస్తున్నారు. గాంధీ ఆసుపత్రికి సంబంధించి సంపు నిర్మాణం జరుగుతోంది. ఐరన్ చువ్వలు ఎత్తుగా ఉండడంతో బయటకు వచ్చే ప్రయత్నంలో గాయాలపాలయ్యాడు. సైడ్‌వాల్ కోసం ఏర్పాటు చేసిన ఇనుప చువ్వలను కట్ చేసి హైడ్రా సిబ్బంది కాపాడారు. గాయపడిన వ్యక్తిని చిలకలగూడ పోలీసులకు అప్పగించారు. తర్వాత గాంధీ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం గాంధీలో చికిత్స పొందుతున్నాడని హైడ్రా డిఆర్‌ఎఫ్ సిబ్బంది తెలిపారు.

## యువకుడి ఆత్మహత్య


**ప్రజాపక్షం/హయత్ నగర్ :** హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓక్ష హోమ్‌లో యువకుని ఆత్మహత్య ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సిఐ నాగరాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మృతుడు నిమ్మ సుమన్ రెడ్డి ఇంట్లో ఎవరు లేని సమయంలో చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. చుట్టూ పక్కల వారు చూసి పోలీసులకు సమాచారమివ్వగా మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఆత్మహత్యకు గల కారణాలను తెలియాల్సి ఉంది.

## ఆధునిక పద్ధతులు పాటించాలి



**ప్రజాపక్షం/యాచారం :** రైతులు కూరగాయల సాగులో ఆధునిక పద్ధతులు పాటించి అధిక దిగుబడులు పొందాలని కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం ప్లాంటు అసిస్టెంట్ అధికారి బసవన్నప్ప అన్నారు. మంగళవారం యాచార మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామంలో కేంద్రియ సమగ్ర సస్య రక్షణ కేంద్రం, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు పాఠశాల కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వ్యవసాయరంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా వ్యవసాయం సాగులో ఎప్పటికప్పుడు వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనలు తిసుకోని ముందుకు సాగాలన్నారు. వ్యవసాయాధికారుల సూచనలు సలహాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిహెచ్‌ఎస్ఒ సురేశ్, హెచ్‌ఈఒ రుక్మిణి, రాధ, మండల వ్యవసాయధికారి అర్ రవినాథ్ పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి



### జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి

**ప్రజాపక్షం/షాబాద్ :** ఆధ్యాత్మిక చింతన ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసుదన్ రెడ్డి అన్నారు. మంగళవారం షాబాద్ మండల పరిధిలోని ముద్దెంగూడ గ్రామంలో మలికార్జున స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామంలో మహిళలు, గ్రామస్తులు స్వామి వారికి బోనాలతో వచ్చి నైవేద్యం సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఉలుగంటి మధుసుదన్ రెడ్డి మాట్లాడుతూ.. ముద్దెం గూడ, మల్లారెడ్డి గూడ ప్రజలు ఐక్యతతో గ్రామ అభివృద్ధి చేసుకోవాలన్నారు. దేవాలయ అభివృద్ధికి ప్రభుత్వం నుండి ప్రత్యేక నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడి మల్కాపూర్ వైజ్ చైర్మన్ చంద్రశేఖర్, సీనియర్ జర్నలిస్టు గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు కుమ్మరి చెన్నయ్య, అశోక్, మాజీ సర్పంచ్ ప్రతాప్ రెడ్డి, బోకుల లింగం, శ్రీనివాస్ గౌడ్, దండు రాహుల్ గుప్త, గోపాల్, మాధవ రెడ్డి, మహేందర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# కెబిఆర్ పార్కు వద్ద వరద నీరు తొలగింపు

### పనులను పర్యవేక్షించిన మంత్రి పొన్నం, మేయర్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** కెబిఆర్ పార్కు వద్ద నిలిచిపోయిన వరద నీటిని హైడ్రా, జిహెచ్‌ఎంసి, ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా తొలగించారు. భారీ వర్షాల కారణంగా పార్కు నుంచి వచ్చిన వరద నీరు రోడ్డుపై నిలిచిపోవడంతో వాహనదారులకు ఇబ్బందులు ఎదురయ్యాయి. దీంతో అధికారుల బృందం వెంటనే రంగంలోకి దిగి నీటిని పంప్ చేసి రహదారిని సుగమం చేశారు. నగర ఇన్‌ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఈ పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. కెబిఆర్ పార్కు మెయిన్ గేటు నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు వైపు వెళ్లే మార్గంలో ఈ నీరు నిలిచిపోయింది. హైడ్రాకు చెందిన భారీ పంపింగ్ ఇంజిన్‌లను ఉపయోగించి నీటిని బయటకు తోడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కెబిఆర్ పార్కు రోడ్డు కింద ఉన్న పైపులైన్ల విస్తరణ అవసరం ఉందన్నారు. ప్రస్తుతం రోడ్డుకు ఒక వైపు మాత్రమే నీరు వెళ్లడానికి మార్గం ఉందని, మరోవైపు రోడ్డుపై నుంచి నీరు వెళ్లాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఈ సమస్య పరిష్కారానికి త్వరలో కౌన్సిల్‌లో తీర్మానం ప్రవేశపెట్టి పైపులైన్ల ఏర్పాటు పనులకు అనుమతి ఇప్పిస్తామని అధికారులు తెలిపారు. పైపులైన్ పనులు పూర్తయ్యే వరకు వరద నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హైడ్రా, జిహెచ్‌ఎంసి, ట్రాఫిక్ అధికారులకు సూచించారు. ఈ పనులను పర్యవేక్షించిన వారిలో హైడ్రా ఏడిఎఫ్ఓ మోహన్ రావు, జిహెచ్‌ఎంసి ఈఈ విజయ్ కుమార్, ట్రాఫిక్ డిసిపి రాహుల్ పలువురు అధికారులు ఉన్నారు.

# హోంగార్డు కుటుంబానికి పిఎడిసి చెక్కు అందజేత



### సైబరాబాద్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్(ట్రాఫిక్) డాక్టర్ గజారావు భూపాల్

**ప్రజాపక్షం/రంగారెడ్డి:** విధి నిర్వహణలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో పని చేసే దివంగత హోంగార్డు ఎన్.సింహాచలం కుటుంబానికి వ్యక్తిగత ప్రమాద భీమా కవరేజ్ (పిఎడిసి) క్రింద జారీ చేసిన రూ.35లక్షల చెక్కును సైబరాబాద్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్) డాక్టర్ గజారావు భూపాల్ చేతుల మీదుగా హోం గార్డ్ కుటుంబ సభ్యులకు బుధవారం అందజేశారు. శ్రీకాకుళంకు చెందిన హోంగార్డ్ ఆఫీసర్ ఎన్. సింహాచలం (42) గత 2007 నుండి సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్నారు. మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో 07.04.2025న విధుల్లో ఉన్నప్పుడు జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన విషాదకరంగా ప్రాణాలు కోల్పోయారు. ఆయన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో సాలరీ అకౌంట్ నిర్వహిస్తున్నందున సైబరాబాద్ పోలీసులు ఈ విషయాన్ని ఆ బ్యాంక్ అధికారులతో సంప్రదించారు. వారు వెంటనే రూ.35,00,000 (ముప్పై ఐదు లక్షల రూపాయలు మాత్రమే) వ్యక్తిగత ప్రమాద మరణ కవరేజ్ (పిఎడిసి) భీమా కోసం చెక్కును జారీ చేశారు. ఈ సహాయం ఆయన కుటుంబ సభ్యులకు పోలీస్ అధికారులు అందజేశారు. ఈ ఆర్థిక సహాయం తెలంగాణ రాష్ట్ర హోంగార్డుల శాఖతో హెచ్‌డిఎఫ్‌సి జీతం ఖాతా ప్యాకేజీ కింద అందించబడిన ప్రమాద మరణ బీమా కవరేజ్‌లో భాగమని ఆ బ్యాంక్ అధికారులు తెలిపారు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ద్వారా రూ.2.26 కోట్ల మొత్తంతో పరిష్కరించబడిన 6వ ప్రమాద క్లెయిమ్ ఇది అని వారు పేర్కొన్నారు. భీమా మొత్తాన్నిత్వరగా మంజూరు చేసినందుకు, తద్వారా ఆ కుటుంబానికి సకాలంలో అందే విధంగా సహకరించినందుకు సైబరాబాద్ పోలీసులు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ట్రాఫిక్ డిసిపి రంజన్ రతన్ కుమార్, అదనపు డిసిపి వీరన్న, మియాపూర్ ట్రాఫిక్ ఎసిపి వెంకటయ్య, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్, హెచ్‌డిఎఫ్‌సి అధికారులు కె.సత్యనారాయణ రావు, బ్యాంక్ డిప్యూటీ వైస్ ప్రెసిడెంట్, బ్రాంచ్ మేనేజర్ పాల్గొన్నారు.

# అవసరం ఉన్న మేరకు యూరియా పంపిణీ

### రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి



**ప్రజాపక్షం/కొత్తూరు/షాద్‌నగర్:** రైతులకు అవసరం ఉన్న మేరకు యూరియాను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి వివరించారు. మంగళవారం పట్టణంలోని హాజిపల్లి రోడ్డులో ఉన్న మన గ్రోమోర్ ఎరువుల గోదామును ఆకస్మికంగా తనిఖీ చేశారు. యూరియా స్టాక్‌తోపాటు ఈపాస్ యంత్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ చంద్రారెడ్డి మాట్లాడుతూ రైతులకు అవసరం ఉన్న మేరకు యూరియాను పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని, స్థానికంగా ఉన్న స్టాక్‌పాయింట్ల వద్ద యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. రైతులకు అవసరం ఉన్న మేరకు యూరియాను ఇవ్వాలని, ఇష్టానుసారంగా ఇస్తే ఉపేక్షించేది లేదని సూచించారు. యూరియా నిల్వల గురించి అన్నదాతలు ఆందోళన పడాల్సిన పని ఏమి లేదని పరిపడ యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని అన్నదాతలకు సూచించారు. అన్నదాతలు నానో యూరియాపై అవగాహన పెంచుకొని వినియోగించేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఖరీఫ్ సీజన్‌లో అన్నదాతలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎరువులు, విత్తనాలు అంధించేందుకు ప్రభుత్వం అన్ని విధాల చర్యలు తీసుకుంటుందని, పేర్కొన్నారు. అదే విధంగా కొత్తూరు మండల కేంద్రంలోని పలు యూరియా కేంద్రాలను పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఎరువులు విక్రయించాలని, అధిక ధరలకు విక్రయిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫరూక్‌నగర్ మండల వ్యవసాయ శాఖ అధికారి నిశాంత్‌కుమార్, ఏవో టెక్నికల్ శోభారాణితోపాటు సిబ్బంది ఉన్నారు.

## రాంకీ సంస్థ ఉద్యోగుల సమ్మె

### రెండు రోజులుగా నిలిచిపోయిన చెత్త తరలింపు

### ఫలించిన చర్చలు - సమ్మె విరమణ

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** జీతాలు పెంచాలని డిమాండ్ చేస్తూ రాంకీ సంస్థకు చెందిన డ్రైవర్లు, కార్మికులు గత రెండు రోజులుగా సమ్మెకు దిగారు. హైదరాబాద్ ఆర్‌టిసి క్రాస్ రోడ్స్‌లోని కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. కార్మిక శాఖ సంయుక్త కమిషనర్, యజమాన్యం, యూనియన్ ప్రతినిధులతో చర్చలు జరిపారు. వేతన పెంపుదలకు యజమాన్యం సానుకూలంగా ముందుకు వచ్చింది. దీంతో సమ్మె విరమిస్తున్నట్లు యూనియన్ ప్రతినిధి, సిఐటియు నేత పాలడుగు భాస్కర్ ప్రకటించారు. యజమాన్యంతో తుది ఒప్పందం ఈనెల 22 జరుగుతుందని ఆయన తెలిపారు. అయితే రెండు రోజులుగా నగరంలో చెత్త తరలింపు ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయింది. దీంతో నగరంలోని 42 ట్రాన్స్‌ఫర్ స్టేషన్లలో చెత్త పేరుకుపోయింది. ప్రతీరోజు నగరంలో సుమారు 7,500 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతుండగా, సుమారు 270 ట్రక్కుల ద్వారా ఈ చెత్తను జవహర్‌నగర్ డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు. వేతనాలు తక్కువగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్న రాంకీ కార్మికులు, డ్రైవర్లు జీతాలు పెంచే వరకు విధుల్లోకి రామని తేల్చి చెప్పారు. చెత్తలో పనిచేసే తమకు కనీస వేతనాలు కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైవర్లకు నెలకు రూ.18,500, కార్మికులకు రూ.16,000 మాత్రమే జీతం ఇస్తున్నారని, దీన్ని పెంచాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు సమ్మెకు దిగడంతో చెత్త తరలింపునకు రాంకీ సంస్థ ప్రైవేట్ సిబ్బందిని వినియోగించింది. అయితే సరైన సిబ్బంది లేకపోవడంతో ట్రాన్స్‌ఫర్ స్టేషన్లలో చెత్త పేరుకుపోయింది. దీంతో నగరవాసులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

## గణేష్ మంటపానికి జియో ట్యాగింగ్




### షాద్‌నగర్ రూరల్ సిఐ నర్సయ్య

**ప్రజాపక్షం/కొందుర్గు:** గణేష్ ఉత్సవాలకు ఏర్పాటు చేసే ప్రతి మండపానికి జీయో ట్యాగింగ్ ఏర్పాటు చేయనున్నట్లు షాద్‌నగర్ రూరల్ సిఐ నర్సయ్య వివరించారు. మంగళవారం కొందుర్గు మండల కేంద్రంలో గణేష్ ఉత్సవాలపై శాంతి సంఘం సమావేశాన్ని నిర్వహించారు. వివిధ రాజకీయ పార్టీలతో పాటు కుల సంఘాలు, విద్యావేత్తలు హాజరై తమతమ అభిప్రాయాలను తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐ నర్సయ్య మాట్లాడుతూ గణేష్ మండపాలను ఏర్పాటు చేసే సమయంలో విధంగా పోలీసుల నుండి అనుమతి తీసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించి అనుమతి పొందాలని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని వివరించారు. ట్రాన్స్‌కో ఏఇ రవి కుమార్ మాట్లాడుతూ విద్యుత్‌పరంగా ఏమైన ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, సొంత నిర్ణయాలు తీసుకుంటే చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ గణపతి, ఎస్ఐ రవీందర్ నాయక్, ఎస్ఐ బాలస్వామి, పంచాయతీ కార్యదర్శులు, నేతలు, మత పెద్దలు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా ఉన్న బండరాళ్లను తొలగించాలి



### సిపిఐ మండల కార్యదర్శి మల్లేష్

**ప్రజాపక్షం/గండిపేట:** నార్సింగి మున్సిపల్ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు మార్గంలోని మంచిరేవుల నుంచి అప్ప జంక్షన్ వరకు వెళ్లే రహదారి ప్రమాదకరంగా ఉన్న బండరాళ్లను తొలగించాలని సిపిఐ మండల కార్యదర్శి మల్లేష్ డిమాండ్ చేశారు. ప్రమాదకరక ఉన్న బండ రాళ్లలను తక్షణమే తొలగించాలని కోరుతూ నార్సింగి మున్సిపల్‌లో మేనేజర్‌కు సిపిఐ బృందం సభ్యులు మంగళవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ గత సంవత్సరంలో పడ్డ బండ రాళ్లను మాత్రమే తీసివేశారని, నాలుగు ఐదు రోజుల క్రితం వర్షాలకు భారీ బండరాయి దొర్లుతూ వచ్చి రోడ్డులో పడ్డటంతో పెను ప్రమాదం తప్పింది. పది రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా పడుతున్న వర్షాలకు మంచిరేవుల రోడ్డు మార్గంలో బండ రాళ్లు ఊడి పడుతున్న రాళ్లను మాత్రమే తీసివేస్తున్నారు. ప్రమాదకరంగా ఉన్న బండరాలని యధావిధిగా ఉంచడంతో వర్షాలు కురుస్తున్న సమయంలో పడుతున్నాయి. ప్రమాదకరంగా ఉన్న బండ రాళ్లను తక్షణమే తీసివేయాలని గండిపేట్ మండల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నార్సింగి మున్సిపల్, హెచ్‌ఎండిఏలో అధికారులకు వినతిపత్రం సమర్పించామన్నారు. సర్వీస్ రోడ్లో బండరాళ్లు ప్రమాదకరంగా ఉన్న బండరాళ్లను వెంటనే తీసివేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శంకరయ్య, బాబురావు, శ్రీకాంత్, ప్రకాష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ బస్సులతో ఇబ్బందులు

### తెలంగాణ టూర్స్ అండ్ ట్రావెల్స్ ఓనర్స్ యూనియన్ అసోసియేషన్ సభ్యులు : శంకర్‌పల్లి సిఐ ఫిర్యాదు

**ప్రజాపక్షం/శంకర్‌పల్లి:** శంకర్‌పల్లి పట్టణంలోని పాఠశాలల్లో ఉన్న బస్సులు పెళ్లిళ్లకు, ఇతర శుభకార్యాలకు పాఠశాల యాజమాన్యాలు ఉపయోగిస్తున్నందున తాము ఇబ్బందులకు గురవుతున్నామని తెలంగాణ టూర్స్ అండ్ ట్రావెల్స్ ఓనర్స్ యూనియన్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్లో సీఐ శ్రీనివాస్ గౌడ్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ వడ్ల వర కుమార్, ఉపాధ్యక్షులు దిలీప్ ముదిరాజ్ విలేకరులతో మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు తమ బస్సులను పెళ్లిళ్లకు, ఇతర శుభ కార్యాలకు పంపడం వల్ల తాము ఇబ్బందులకు గురి అవుతున్నామని తెలిపారు. పాఠశాల విద్యార్థులను చేరడానికి బస్సులను ఉపయోగించాలని, అలా కాకుండా ప్రైవేట్ కార్యక్రమాలకు బస్సులను దింపడం వల్ల తమ వ్యాపారం దెబ్బతింటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము అన్ని టాక్సలు ప్రభుత్వానికి చెల్లిస్తూ టూర్స్ అండ్ ట్రావెల్స్‌ను నడుపుతున్నామని తెలిపారు. పాఠశాల వారు నియమాలకు విరుద్ధంగా పాఠశాల బస్సులను తిప్పడం వల్ల కాము ఇబ్బందులకు గురి అవుతున్నామని తెలిపారు. ఇది తప్పని అడిగితే తమ మీద పోలీసులకు ఫిర్యాదు చేస్తామని పాఠశాల బస్సుల ఓనర్స్ బెదిరించడం జరిగిందని చెప్పారు. ఈ విషయంలో పోలీసులు తమకు న్యాయం చేయాలని వారు కోరారు.



# దరఖాస్తుల పరిశీలనలో వేగం పెంచాలి



### తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్

**ప్రజాపక్షం/షాద్‌నగర్:** తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవిన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిశీలనలో అధికారులు వేగం పెంచేందుకు చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ సూచించారు. మంగళవారం షాద్‌నగర్ ఆర్‌డివో కార్యాలయంలో రెవిన్యూ అధికారులతో సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిధిగా రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ షాద్‌నగర్ నియోజకవర్గం వ్యాప్తంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సమస్యలను పరిష్కరించేందుకు రెవిన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. డివిజన్‌లో మొత్తం 3105 దరఖాస్తులు వచ్చాయని, వాటిలో 1937 దరఖాస్తులను అప్రూవ్ చేశారని, మిగిలిన 1183 దరఖాస్తులు రిజెక్టెడ్ అయ్యాయని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి లబ్దిదారుడికి రేషన్ కార్డులు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని, నిబంధనలు అతిక్రమిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో షాద్‌నగర్ ఆర్‌డిఓ సరితతోపాటు రెవిన్యూ అధికారులు ఉన్నారు.

**అన్నదాతలకు అన్ని విధాల సహకారం అందించాలి**

ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో పెట్టుకొని అన్నదాతలకు అన్ని విధాల సహకరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచించారు. మంగళవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖ ఏడిఏ రమాదేవితోపాటు ఆ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. షాద్‌నగర్ డివిజన్‌కు బ్యాటరీ, ఫుట్, మ్యానువల్ స్పెయర్‌లు 875, పవర్, జ్ఞాపక స్పెయర్‌లు 165, రోటవేటర్లు 50, కల్టివేటర్, డిస్క్ హారో, ఎంపి ప్లాన్, కేజీవీల్స్, రోటో ప్లెడర్లు 90, సీడ్‌కం ఫర్టిలైజర్స్ డ్రిల్‌లు 10, బండ్ ఫార్మర్లు మూడు, బంటు ఫార్మర్లు రెండు, పవర్ వీడర్ నాలుగు, బ్రష్ కట్టర్లు 14, పవర్ టిల్లర్లు ఏడు, మోతి సెల్లర్స్ 5, స్టాబేలర్‌లు 18 చొప్పున మంజూరైనట్లు అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. అర్హులైన ప్రతి రైతుకు ఇచ్చేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారి నిశాంత్‌కుమార్‌తోపాటు వివిధ మండలాల అధికారులు ఉన్నారు.

**మినీ స్టేడియం నిర్మాణానికి రూ.2.75కోట్ల నిధులు మంజూరు**

షాద్‌నగర్ మినీ స్టేడియం నిర్మాణానికి ప్రభుత్వం రూ.2.75కోట్ల నిధులు మంజూరు చేసిందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వివరించారు. ఎన్నో దశాబ్దాల కాలం నుండి మినీ స్టేడియం నిర్మాణం శిలాఫలకాలకే పరిమితమైందని అన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో మినీ స్టేడియం రూపురేఖలు మార్చేందుకు సన్నాహాలు మొదలు పెట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. మున్సిపాలిటి పరిధిలోని 2వ వార్డులో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ, రోడ్లు, విద్యుత్, మంచినీటి వంటి ప్రధాన సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కురుస్తున్న వర్షాన్ని లెక్కచేయకుండా ఎమ్మెల్యే వార్డులో పర్యటించడంతో ప్రజలు అదే స్థాయిలో వెంట వచ్చారు. వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని సూచించారు. అదే విధంగా కేశంపేట మండల కేంద్రంలో నిర్వహించిన చర్ల మైసమ్మ బోనాల ఉత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. పోతురాజుల విన్యాసాల మధ్య ఎమ్మెల్యే స్టెప్పులు వేయడంతో కార్యకర్తల్లో నూతనోత్సాహం ఏర్పడింది.

# క్రీడ

## కెప్టెన్‌గా సూర్య, వైస్ కెప్టెన్‌గా గిల్

### ఆసియా కప్ జట్టును ప్రకటించిన బిసిసిఐ



ఆసియాకప్‌లో ఆడే భారత జట్టును బిసిసిఐ ప్రకటించింది. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టనున్నాడు. సెప్టెంబర్ 9వ తేదీ నుంచి ప్రారంభంకానున్న ఆ టోర్నీకి శుభమన్ గిల్ వైస్ కెప్టెన్‌గా బాధ్యతలు నిర్వర్తించనున్నాడు. మంగళవారం ముంబైలో సమావేశం అయిన బిసిసిఐ సెలెక్టర్ల బృందం భారత జట్టును ప్రకటించింది. మొత్తం 15 మంది ప్లేయర్ల బృందాన్ని వెల్లడించారు. అయ్యర్, జైస్వాల్‌కు చోటు దక్కలేదు.

స్టాండ్ బై ప్లేయర్ల జాబితాలో కూడా శ్రేయాస్ అయ్యర్ పేరు లేదు. ఈ టోర్నీ కోసం అయిదుగురు రిజర్వ్ ప్లేయర్లను ప్రకటించారు. ప్రసిద్ధ కృష్ణ, వాషింగ్టన్ సుందర్, జైస్వాల్, రియాన్ పరాగ్, ధ్రువ్ జురెల్.. రిజర్వ్ లిస్టులో ఉన్నారు. అయితే ఆ జాబితాలో కూడా శ్రేయాస్ అయ్యర్ పేరు లేకపోవడం గమనార్హం.

సెప్టెంబర్ పదో తేదీన యూఏఈతో ఇండియా ఫస్ట్ మ్యాచ్ ఆడనున్నది. దుబాయ్ వేదికగానే సెప్టెంబర్ 14వ తేదీన పాకిస్థాన్‌తో హైవోల్టేజ్ మ్యాచ్ జరగనున్నది. ఇక 19వ తేదీన ఒమన్‌తో చివరి రౌండ్ మ్యాచ్ ఆడనున్నది.

**భారత జట్టు..**

సూర్యకుమార్ యాదవ్, గిల్, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివం దూబే, అక్షర్ పటేల్, జితేశ్ శర్మ, బుమ్రా, హర్షదీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, సంజూ శాంసన్, హర్షిత్ రాణా, రింకూ సింగ్.

## తెలుగమ్మాయికి వరల్డ్ కప్ ఛాన్స్..



### మంధానకు జోడీగా ప్రతీకా..!


ఏడాది తర్వాత టీ20ల్లో పునరాగమనం చేసి అదరగొట్టిన షఫాలీ వర్మకు మహిళల వన్డే ప్రపంచ కప్ స్క్వాడ్‌లో చోటు దక్కలేదు. ఇంగ్లాండ్ పర్యటనలో అద్భుతంగా రాణించిన తెలుగమ్మాయి శ్రీచరణి తొలిసారి ప్రపంచ కప్ బెర్తు దక్కించుకుంది. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న వరల్డ్ కప్ పోటీలకు మరో నలభై రోజులు ఉంది. టోర్నీ సన్నద్ధతను దృష్టిలో ఉంచుకొని మంగళవారం సెలెక్టర్లు 15 మందితో కూడిన స్క్వాడ్‌ను ప్రకటించారు. హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్‌గా, స్మృతి మంధాన వైస్ కెప్టెన్‌గా ఎంపికయ్యారు. సొంతగడ్డపై జరుగుబోయే వరల్డ్ కప్‌లో టైటిల్ సాధించడమే లక్ష్యంగా పెట్టుకుంది భారత జట్టు. అందుకు తగ్గట్టుగా జట్టు కూర్పు ఉండాలని పటిష్టమైన స్క్వాడ్‌ను ప్రకటించారు సెలెక్టర్లు. కాబట్టి.. కొన్నిరోజులుగా వన్డేల్లో నిలకడగా రాణిస్తున్న వాళ్లనే స్క్వాడ్‌లోకి తీసుకున్నారు. ఇంగ్లండ గడ్డపై ఒక్క మ్యాచ్‌లో మెరిసి.. తాజాగా ఇండియా ఏ తరపున విఫలైమన షఫాలీకి సెలెక్టర్లు షాకిచ్చారు. ఓపెనర్‌గా ఆమెను టీ20లకే పరిమితం చేస్తూ యువకెరటం ప్రతీకా రావల్‌కు తీసుకున్నారు. ఈమధ్యే మంధానకు జోడీగా దంచేసిన ప్రతీకా.. వరల్డ్ కప్‌లోనూ ఇన్నింగ్స్ ఆరంభించనుంది. వికెట్ కీపర్లుగా రీచా ఘోష్, యస్తికా భాటియాలు చోటు దక్కించుకోగా ఆల్‌రౌండర్లుగా దీప్తి శర్మ, రాధా యాదవ్, స్నేహ్ రానా, అమన్‌జోత్ కౌర్‌లు ఎంపికయ్యారు. బౌలింగ్ యూనిట్‌లో రేణుకా సింగ్, శ్రీచరణి, క్రాంతి గౌడ అరుంధతి రెడ్డిలు ఉన్నారు. సెప్టెంబర్ 30 నుంచి మహిళల వన్డే వరల్డ్ కప్ షురూ కానుంది.

**వరల్డ్ కప్ స్క్వాడ్ :** హర్మన్‌ప్రీత్ కౌర్(కెప్టెన్), స్మృతి మంధాన(వైస్ కెప్టెన్), ప్రతీకా రావల్, హర్లీన్ డియోల్, జెమీమా రోడ్రిగ్స్, రీచా ఘోష్(వికెట్ కీపర్), యస్తికా భాటియా(వికెట్ కీపర్), దీప్తి శర్మ, స్నేహ్ రానా, అమన్‌జోత్ కౌర్, రాధా యాదవ్, శ్రీ చరణి, క్రాంతి గౌడ్ అరుంధతి రెడ్డి, రేణుకా సింగ్ ఠాకూర్.

**స్టాండ్ బై :** తేజల్ హస్నబిస్, ప్రేమా రావల్, ప్రియా మిశ్రా, ఉమా ఛెత్రీ, మిన్ను మణి, సయాలీ సథ్గారే.

## సఫారీల బోణీ..

### ఛాంపియన్‌కు షాకిచ్చిన మహరాజ్..



పొట్టి సిరీస్ కోల్పోయిన దక్షిణాఫ్రికా వన్డే సిరీస్‌లో అదిరే బోణీ కొట్టింది. సమిష్టిగా రాణించి డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియాపై రికార్డు విజయం సాధించింది. కైరన్స్ మైదానంలో ఆల్ రౌండ్ షోతో ఆసీస్‌కు వణుకుపుట్టించింది బవుమా సేన. మొదట ఏడెన్ మర్క్‌రమ్ (82), కెప్టెన్ తెంబ బవుమా(65)లు అర్ధ శతకాలతో భారీస్కోర్ చేసిన ప్రొటీస్ టీమ్.. అనంతరం ఆసీస్ బ్యాటర్లకు కళ్లెం వేసింది. పేసర్లు ఆదిలోనే బ్రేకివ్వగా.. కేశవ్ మహరాజ్ (533) ప్రధాన ఆటగాళ్లను వరుసగా పెవిలియన్ చేర్చాడు. దాంతో.. సఫారీ టీమ్ ఏకంగా 98 పరుగుల తేడాతో ఓడించింది.

ఆస్ట్రేలియాను వాళ్ల సొంతగడ్డపై ఓడించడం ఏ జట్టుకైనా సవాలే. సమిష్టిగా రాణిస్తే తప్ప గెలుపు గడప తొక్కలేం. ఇప్పుడు వైట్ బాల్ సిరీస్‌లో దక్షిణాఫ్రికా అదే వ్యూహాన్ని అనుసరిస్తోంది. పొట్టి సిరీస్‌లో అద్భుతంగా ఆడిన విజేతగా నిలవని సఫారీ జట్టు వన్డే ట్రోఫీలో బోణీ కొట్టింది. మైదానంలో ఎడెన్ మర్క్‌రమ్(82), తెంబా బవుమా(65), బ్రీట్జ్(57)లు అర్ధ శతకాలతో చెలరేగి భారీ స్కోర్‌కు బాటలు వేశారు. అనంతరం ఛేదనలో ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ తడబడుతూ సాగింది. తొలి వికెట్‌కు ఓపెనర్లు ట్రావిస్ హెడ్ (27), మిచెల్ మార్ష్ (88)లు అరవై రన్స్ జోడించి శుభారంభం ఇచ్చారు. వీళ్లిద్దరి మెరుపులతో ఆసీస్ ఈజీగా గెలుస్తుందనిపించింది.

కానీ, సుబ్రయణ్ తొలి దెబ్బ కొట్టగా.. ఆ తర్వాత కేశవ్ మహరాజ్(533) వికెట్ల వేటతో కంగారూలను వణికించాడు. మార్నస్ లబూషేన్(1), కామెరూన్ గ్రీన్(3), డేంజరస్ జోష్ ఇంగ్లిస్(5).. అలెక్స్ క్యారీ(0)లను డగౌట్ చేర్చి మ్యాచ్‌ను సఫారీల వైపు తిప్పాడు. ఆఖర్లో బెన్ ద్వారుషి (33), నాథన్ ఎల్లిస్(14)లు కాసేపు పోరాడినా ఎంగిడి లోయర్ ఆర్డర్ కథ ముగించాడు. ఆడం జంపాను బౌల్డ్ చేయగా బవుమా బ్యాచ్ 98 పరుగుల తేడాతో జయభేరి మోగించింది. ఐదు వికెట్లు తీసి ఆసీస్ నడ్డివిరిచిన మహరాజ్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. ఇరు జట్ల మధ్య ఆగస్టు 22 శుక్రవారం రెండో వన్డే జరుగనుంది.

# మహిళ


## ఫోకస్

## సింగిల్ వర్కింగ్ ఉమెన్స్ పట్ల పౌర సమాజం చిన్నచూపు!



సింగిల్ వర్కింగ్ వుమెన్స్ చేస్తున్న కృషి, నమోదు చేసుకుంటున్న విజయాలు, బలాలు, ఎపిక్, సృజన, ధైర్యం, ఆత్మవిశ్వాసం లాంటివి గుర్తించకుండా లింగ వివక్ష చీరడం సోచనీయం..

వృత్తిలో నిబద్ధత, కుటుంబ భారం మోయడం, వ్యక్తిగత జీవితాన్ని గడపడంలో సమతుల్యతను చూపడం ఒక ప్రశంసనీయ అనుభవం..



మహిళలు అంటేనే మగ మహారాజులకు చులకన. పురుషాధిక్య సమాజంలో మహిళ నేటికీ ద్వితీయ శ్రేణి పౌరురాలే. బాలికలు, యువతులు, మహిళల పట్ల మృగాళ్ల చూపులు నేటికీ ముళ్ల వలె గుచ్చుకుంటున్నాయి. లైంగిక హింసలు జరుగుతూనే ఉన్నాయి. వివిధ ఉద్యోగ ఉపాధులు, పలు రకాల పనులు చేసుకుంటున్న మహిళలకు భద్రత కరువు అవుతున్నది. పని ప్రదేశంలో వివక్ష కోరలు విప్పుతున్నారు. కాలక్రమంలో క్రమంగా సమాజ దృక్కోణం మారుతోంది. నేటి విద్యాధికులైన మహిళలకు కొంత ఆదరణ పెరుగుతోంది. నేటి డిజిటల్ యుగంలో వర్కింగ్ వూమెన్స్ లేదా పని చేస్తున్న మహిళలు పలు రకాల సమస్యలకు లోనవుతున్నారని పలు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. తమ తమ ఉద్యోగ ఉపాధుల్లో ఉన్న సింగిల్ వర్కింగ్ మహిళల వేదనలు వర్ణనాతీతం. పురుషులు లేదా వివాహిత మహిళలతో ధీటుగా లేదా మెరుగైన సేవలు చేస్తున్న ఒంటరి మహిళల సమస్యలు మరింత జటిలంగా ఉన్నాయి.

వివాహం కాని లేదా చేసుకోని మహిళలు, వితంతువులు పనుల చేసుకుంటున్న వారిని సింగిల్ వర్కింగ్ వుమెన్స్ లేదా పనులు చేసుకుంటున్న ఒంటరి మహిళలు అని పిలుస్తున్నాం. పలు వర్కింగ్ నూనెని తమ కుటుంబ భారాలను వృత్తిలో సహితం రాణిస్తున్నారు. ఇలాంటి సింగిల్ వర్కింగ్ వూమెన్స్ పట్ల సమాజం పలు అపోహలను కలిగి వారిని కించపరచడం జరుగుతోంది.

సింగిల్ వర్కింగ్ వుమెన్స్ చేస్తున్న కృషి, నమోదు చేసుకుంటున్న విజయాలు, బలాలు, ఎపిక్, సృజన, ధైర్యం, ఆత్మవిశ్వాసం లాంటివి గుర్తించకుండా లింగ వివక్ష చీరడం సోచనీయం. వృత్తిలో నిబద్ధత, కుటుంబ భారం మోయడం, వ్యక్తిగత జీవితాన్ని గడపడంలో సమతుల్యతను చూపడం ఒక ప్రశంసనీయ అనుభవం.

సింగిల్ వర్కింగ్ వుమెన్స్ సమస్యలు భారతంలో అధికంగానే ఉన్నాయి. సామాజిక దురభిప్రాయాలు, భద్రత చిక్కులు, వృత్తితో పాటు కుటుంబ వ్యక్తిగత పనుల మధ్య సమతుల్యత లోపించడం, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులు, చిన్నచూపు చూడడం, అతి తక్కువ వేతనాలు ఇవ్వడం, వివాహం కాలేదని ఎగతాళిగా చూడటం, ఆర్థిక అభద్రత, విజేతలైన సింగిల్ వర్కింగ్ వుమెన్స్‌కు తగిన గుర్తింపు ఇవ్వకపోవడం, సమాజ నిరాదరణకు గురవడం, పనిలో పదోన్నతులు కల్పించకపోవడం లాంటి పలు సమస్యలను నేటి భారత ఒంటరి మహిళలు ఎదుర్కొంటున్నారు. ఈ విధమైన వివక్షలను ఎదుర్కొంటున్న సింగిల్ వర్కింగ్ వుమెన్స్ మానసిక ఒత్తిడి, ఆందోళన లాంటి అనారోగ్యాలకు దగ్గర అవుతున్నారు.

వ్యక్తిగత విషయాలు, కుటుంబ సభ్యుల సమస్యలు, వృత్తిలో వేధింపులు లాంటివి పెరగడంతో సింగిల్ వర్కింగ్ వుమెన్స్ బతుకులు దుర్భరంగా మారుతున్నాయి. ఇలాంటి సింగిల్ వర్కింగ్ వుమెన్స్ పట్ల పౌర సమాజం తగిన విధంగా ఆదరించడం, వారి సేవలను కొనియాడడం, వారికి అవసర చేయూతను ఇవ్వడం జరగాలి. సింగిల్ వర్కింగ్ వుమెన్స్ పిల్లలకు తగిన అవకాశాలు కల్పించడం కొనసాగాలి. సింగిల్ వర్కింగ్ వుమెన్స్ పట్ల మానవ దృక్కోణం మారాలి, వారికి అండగా పౌర సమాజం నిలవాలి.

## చిరస్మరణీయ న్యూస్ రీడర్లు



మామిళ్లపల్లి రాజ్యలక్ష్మి

వార్తా పత్రికలను కొద్ది మంది మాత్రమే తెప్పించుకునే 1969, 1970 దశకాల్లో, రేడియో ఒక్కటే ప్రధాన మాధ్యమంగా ఉండేది. ఢిల్లీ నుంచి ఆకాశవాణి వార్తలు ప్రసారమయ్యేవి. రోజూ ఉదయం 7.05 గంటలకు వచ్చే తెలుగు వార్తల కోసం లక్షలాది మంది రేడియోల ముందు కూర్చొని ఎదురుచూసే వాళ్లనడంలో అతిశయోక్తి లేదు. కందుకూరి సూర్యనారాయణ, అద్దంకి మన్నార్, ఏడిన గోపాలరావు వంటి ఎంతో మంది వార్తలకు ఒక ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టారు. వారితో పోటీపడుతూ, మహిళలు కూడా వార్తలు చదవడంలో రాణించగలరని నిరూపించిన వాళ్లలో మామిళ్లపల్లి రాజ్యలక్ష్మి, జోలెపాళెం మంగమ్మ తర్వాతే ఇతరుల పేర్లను ప్రస్తావించుకోవాలి. అంతటి ముద్ర వేసిన ఈ న్యూస్‌రీడర్లను గుర్తుచేసుకోవడం ఓ ఆటవిడుపు.



జోలెపాళెం మంగమ్మ

## సీజనల్ వ్యాధులపై దృష్టి సారించండి

### సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్



**ప్రజాపక్షం/ ఖమ్మం :** జోరుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అధికార యంత్రాంగం దీనిపై దృష్టి సారించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ కోరారు. ప్రతి యేటా సీజనల్ వ్యాధుల బారీనపడి పలువురు ప్రాణాలు కోల్పోతున్నారని ఇప్పటికే కొణిజర్ల మండలంలో కొందరు ప్రాణాలు కోల్పోయారని ఆయన తెలిపారు. వ్యాధులు ప్రబలుతున్న గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రుల్లో తగినన్ని మందులు సరఫరా చేయడంతో పాటు సిబ్బందిని నియమించాలని అవసరమైతే అత్యవసర పరిస్థితిని ఎదుర్కొనేందుకు సర్వం సిద్ధం కావాలని సురేష్ కోరారు. పెనుబల్లి, కల్లూరు, సత్తుపల్లి సహా జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల ఆసుపత్రి భవనాలు నిర్మాణం పూర్తి చేసుకుని కాంట్రాక్టర్ అప్పగించినా ప్రారంభించడం లేదని శిథిల భవనాల్లో వైద్య సేవలను అందిస్తున్నారని ఆయన తెలిపారు. తక్షణం భవనాలను ప్రారంభించాలని ఆయన కోరారు. ఎడ తెగని వర్షాల కారణంగా జిల్లా వ్యాప్తంగా మెట్ట పంటలు దెబ్బతిన్నాయని నదులు, వాగులు, ఏర్ల పరివాహక ప్రాంతంలో పంట పొలాలు నీట మునిగాయని నష్టాన్ని అంచనా వేసి రైతులను ఆదుకునేందుకు పరిహారం ప్రకటించాలని సురేష్ డిమాండ్ చేశారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో పంటలను రక్షించుకునేందుకు ప్రతి గ్రామంలోనూ వ్యవసాయ అధికారులు సమావేశాలు ఏర్పాటు చేసి సూచనలు అందజేయాలని ఆయన కోరారు.

## మధ్య, చిన్నతరహా పరిశ్రమలను ఆదుకోవాలి

### రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు

**ప్రజాపక్షం/ఖమ్మం :** గ్రానైట్ పరిశ్రమ పరిరక్షణకు ఐక్య ఉద్యమాలు చేపట్టాలని వివిధ పార్టీల నేతలు, గ్రానైట్ పరిశ్రమ యజమానుల సంఘాల బాధ్యులు డిమాండ్ చేశారు. ఉపాధి కల్పించే మధ్య, చిన్నతరహా పరిశ్రమలను ఆదుకోవాలని, పెంచిన రాయల్టిని, పర్మిట్ ఛార్జీలను తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం రౌండ్ టేబ్ సమావేశం స్థానిక హరిత గార్డెన్స్‌లో గ్రానైట్ అసోసియేషన్ బాధ్యులు తమ్మినేని కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. పలువురు మాట్లాడుతూ 12 ఏళ్లుగా రావాల్సిన రూ. 20 కోట్ల సబ్సిడీని వెంటనే విడుదల చేయాలని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇచ్చిన 40 శాతం సబ్సిడీని పునరుద్ధరించాలని, గ్రానైట్ ఉత్పత్తులపై ప్రస్తుతం 18 శాతం జిఎస్టి ఉందని దానిని ఐదు శాతానికి తగ్గించాలని డిమాండ్ చేశారు. ఐదు హెక్టార్ల లోపు క్వారీలకు షరతులు లేకుండా పర్యావరణ అనుమతులు ఇవ్వాలని సమావేశం డిమాండ్ చేసింది. గ్రానైట్ సంక్షోభం లక్షలాది మంది కార్మికుల జీవనోపాధి సమస్యగా చూడాలని కోరారు. మధ్య, చిన్నతరహా పరిశ్రమలను ప్రోత్సహించక పోతే దేశమే ప్రమాదంలో పడుతుందని గ్రానైట్ సంక్షోభాన్ని దీర్ఘకాలిక దృష్టితో చూడాలన్నారు. గ్రానైట్ పరిశ్రమను ఆదాయ మార్గంగా కాకుండా ఉపాధిగా చూడాలని పలువురు సూచించరు.సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, గ్రానైట్ అసోసియేషన్ అధ్యక్షులు యుగంధర్, సిపిఎం జిల్లా నాయకులు శింగు నర్సింహారావు, సిపిఐ(ఎంఎల్)మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు, న్యూడెమోక్రసీ నాయకులు మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా సరఫరాలో కేంద్రం విఫలం

### ఎఐకెఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం



**ప్రజాపక్షం/పాల్వంచ:** రాష్ట్రానికి 9.80 లక్షల యూరియా కేటాయిస్తే ఇప్పటి వరకు 5.32 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే వచ్చిందని యూరియా సరఫరాలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా విఫలం అయ్యిందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ( ఏఐకేఎస్ ) జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం ఆరోపించారు. స్థానిక చండ్రా రాజేశ్వరరావు భవన్‌లో ముఖ్యకార్యకర్తల సమావేశం మంగళవారం జరిగింది. ఈ సంధర్భంగా విశ్వనాథం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం నుండి ఇద్దరు కేంద్ర మంత్రులతో పాటు ఆరుగురు ఎంపిలు ఉండి కూడా రాష్ట్ర రైతులకు ఒనగూరింది ఏమీలేదన్నారు. రైతులపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నా ఏమీ చేయలేకపోతున్నారని విమర్శించారు. మతం, కులం పేరుతో ప్రజలను రెచ్చగొట్టడం తప్ప కేంద్ర మంత్రులు, ఎంపిలు ఏమి సాధించలేరన్నారు.కేంద్ర మంత్రులైన కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు దమ్ముంటే రాష్ట్ర రైతుల సంక్షేమం కోసం రాష్ట్రానికి రావలసిన యూరియా కోసం ప్రధానమంత్రిని నిలదీయాలని, జంతర్ మంతర్ వద్ద ధర్నా చేయాలని డిమాండ్ చేశారు. కానీ రాష్ట్ర ప్రయోజనాలు, రైతుల సంక్షేమం పట్టని ఎనమిది మంది బిజేపి ఎంపీలు నోరుమూసుకొని ఉన్నారని దుయ్యబట్టారు. రైతుల సంక్షేమం కోసమే తమ ప్రభుత్వం ఉందని గొప్పలు చెప్పుకునే మోడీ ప్రభుత్వం తాము పాలిస్తున్న రాష్ట్రాలకు ఒక విధానం, విపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలపై మరో విధానాన్ని అవలంభిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ముమ్మరంగా వర్షాలు పడుతున్నాయని దీనితో వ్యవసాయ పనులు ఊపందుకన్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై వివక్షకు తావులేకుండా తక్షణమే రాష్ట్రానికి రావాల్సిన యూరియాను పరఫరా చేయాలన్నారు. లేని యెడల రైతలను సమీక్షించి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబ, వీసంశెట్టి పూర్ణ చందర్‌రావు, ఉప్పుశెట్టి రాహుల్, రైతు సంఘం నాయకులు బివి. సత్య నారాయణ, రాము, జకరయ్య, రామాచారి, శ్రీను, వెంకటేశ్వర్లు, కొంగర అప్పారావు, బానోత్ రంజిత్, సర్వయ్య, అల్లి వెంకటేశ్వర్లు, క్రిష్ణ, సత్యనారాయణ, పాషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై సిపిఐది నిరంతర పోరాటం

### కర్నాటి బానుప్రసాద్



**ప్రజాపక్షం/నేలకోండపల్లి:** ప్రజా సమస్యలు పై నిరంతరం పోరాడేది భారత కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని చెరువుమాధరం గ్రామానికి చెందిన కట్టే బోయిన కాశయ్య నివాసం వద్ద పాలకూర్తి తిరపతిరావు అధ్యక్షతన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి బానుప్రసాద్, మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వారరావు వివిధ పార్టీలకు చెందిన 15మందిని పార్టీ కండువా కప్పి సిపిఐ పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రత కమ్యూనిస్ట్ పార్టీ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తుందని తెలిపారు. వందేళ్ల చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్లు, లిస్ట్ లతో సంబంధం లేకుండా అధికారులు నిజామైనా అర్హులకు ఇవ్వాలని అన్నారు. అధికార పార్టీతో ఉన్న స్నేహ ధర్మాన్ని పాటిస్తూనే ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు ఉద్యమిస్తామని తెలిపారు. మండలం సహాయ కార్యదర్శి మాలోతు ఆయోధ్య, సిపిఐ సీనియర్ నాయకులు భాగంనరసింహారావు,కార్యవర్గసభ్యులు రాయల మాధవ్ రావు గ్రామ సభ్యులు పాల్గొన్నారు.

## స్మశాన వాటిక స్థలంపై ఫలించిన సిపిఐ పోరాటం

### నిజాం చెరువు స్మశాన వాటిక స్థలాన్ని పరిశీలించిన కమిషనర్, డిఇ



**ప్రజాపక్షం/మహబూబాబాద్:** నిజాం చెరువు వద్ద ఉన్న స్మశాన వాటిక స్థలంలో పక్కా నిర్మాణం చేపట్టాలని సిపిఐ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులువెలుగు శ్రావణ్ కుమార్ అధ్యక్షతన ఇటీవలే మున్సిపల్ కార్యాలయం ముందు భారీ ధర్నా నిర్వహించడం జరిగింది. అందుకు స్పందించిన మున్సిపల్ కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలిస్తానని నాడు చెప్పారు. ఇచ్చిన మాట మేరకు నేడు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అందుకు సంబంధించిన , భూ సేకరణ, పంచనామా వివరాలు కమిషనర్, డిఇకి అందించారు. వాటిని పరిశీలించిన అధికారులు సమస్యను పూర్తిగా అర్థం చేసుకొని వీలైనంత త్వరగా పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి రేశపల్లి నవీన్ మాట్లాడుతూ ఇచ్చిన మాట మేరకు వర్షాన్ని సైతం లెక్క చేయకుండా బురదమయంగా ఉన్న రోడ్డులో సైతం వచ్చి ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేసిన కమిషనర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేదాస్ రమేష్, జలగం ప్రవీణ్ కుమార్, గుడి బోయిన వెంకటేశ్వర్లు, పుచ్చ బాలకృష్ణ,ఆబోతు అశోక్ కుమార్, జూలకంటి వేణు, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ పారితోషికాలు వెంటనే చెల్లించాలి

### నాగర్‌కర్నూలు జిల్లా ఆశవర్కర్ల ప్రధానకార్యదర్శి చెన్నమ్మ



**ప్రజాపక్షం/బిజినేపల్లి :** జిల్లావ్యాప్తంగా పనిచేస్తున్న ఆశవర్కర్లకు పెండింగ్‌లో ఉన్న పారితోషికాలు వెంటనే చెల్లించాలని ఆశవర్కర్లకు 18వేల వేతనం చెల్లించాలని తెలంగాణ ఆశవర్కర్స్‌యూనియన్‌రాష్ట్రకమిటి పిలుపుమేరకు మంగళవారం మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం మెడికల్ ఆఫీసర్‌కు జిల్లా ఆశవర్కర్ల ప్రధానకార్యదర్శి చెన్నమ్మ వినతిపత్రం అందజేశారు. అనంతరం ధర్నా నిర్వహించి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణరాష్ట్రవ్యాప్తంగా జూలై నెలలో ఇవ్వాల్సిన పారితోషికాలు ఇవ్వకుండా ఆశవర్కర్లతో పని చేయించుకుంటున్నారని పారితోషికం అడిగితే డబ్బులు లేవని కుంటిసాకులు చెబుతున్నారని అన్నారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి రాకముందు అధికారంలోకి వస్తే ప్రతినెల వేతనాలు చెల్లిస్తామని ఆశవర్కర్లకు ఉద్యోగభద్రత కల్పిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 19నెలలు అవుతున్న నేటివరకు ఆశవర్కర్ల సమస్యలపై అసెంబ్లీ, శాసనమండలిలో ఎక్కడ చర్చించిన దాఖలాలు లేవన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న పారితోషికాలు వెంటనే చెల్లించాలని, ఫిక్స్డ్‌వేతనం 18వేలు చెల్లించాలన్నారు. పైసమస్యల పరిష్కారంకోసం రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమంలోభాగంగా ఈనెల 25న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడికి ఆశవర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కృష్ణవేణి, అలివేల, భాగ్యమ్మ, వెంకటమ్మ, సుకన్య లక్ష్మి , మానస, పద్మ పాల్గొన్నారు.



# స్థానికం
REGIONAL NEWS
మహబూబ్‌నగర్, నారాయణపేట, వనపర్తి, నాగర్‌కర్నూల్

## పంటరుణాలను రెన్యువల్ చేసుకోవాలి



ప్రజాపక్షం/బిజినేపల్లి : రైతులు సకాలంలో పంటరుణాలను రెన్యువల్ చేసుకుంటే తిరిగి రుణాలను త్వరగా పొందవచ్చని జోగులాంబ జిల్లా ఆర్‌బిఐశాఖ మేనేజర్ సునీత అన్నారు. మంగళవారం ఎస్‌బిఐబ్రాంచ్ బిజినేపల్లిశాఖవారి ఆధ్వర్యంలో ఫైనాన్షియల్ ఇంక్లూషన్ సాచురేషన్‌క్యాంపు మండలపరిధిలోని వెల్గొండ గ్రామంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్యాంకులో కేవైసిద్యూ ఉన్న ప్రతి ఖాతాదారుడు రీకేవైసి చేసుకోవాల్సిందిగా ఆమె సూచించారు. ప్రధానమంత్రి సురక్ష బీమాయోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతియోజన, అటల్‌పెన్షన్ యోజన ఇన్సూరెన్స్ గురించి ఖాతాదారులకు సంపూర్ణంగా అవగాహన కల్పించారు. అదే విధంగా పంటరుణాలు సకాలంలో రెన్యువల్ చేసుకోవడంద్వారా లాభాలు వివరించారు. కార్యక్రమంలో ఎస్‌బిఐ బిజినేపల్లిశాఖ మేనేజర్ ఎం.నవీన్‌కుమార్, బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.



## వైద్య సిబ్బంది రోగులకు మెరుగైన సేవలు అందించాలి : కలెక్టర్

ప్రజాపక్షం/ నారాయణ పేట్ : రోగులకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. మంగళవారం నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి స్కానింగ్ సెంటర్ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అన్ని విభాగాలను పరిశీలించి వైద్యులతో వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రిలో సమస్యలు ఉంటే తనకు తెలపాలని కలెక్టర్ వైద్యులను కోరారు. వైద్య సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండి సేవలందించాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు. సిటి స్కాన్, ఎక్సారే గదులను సందర్శించారు. ఈ సందర్భంగా తనిఖీ సమయంలో డ్యుటీ డాక్టర్ జి.ఆదిత్య, వైస్ ప్రిన్సిపాల్ కిరణ్ ప్రకాష్, డాక్టర్।। రాఘవేందర్, ఆర్.యం.ఓ ఆసుపత్రి సిబ్బంది, వైద్యులు ఉన్నారు.

**రైతు సేవా కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ**

దామరగిద్ద మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని మంగళవారం కలెక్టర్‌తనిఖీ చేశారు. కేంద్రంలో ఏఏ ఎరువుల ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. స్టాక్ రిజిస్టర్‌ను చెక్ చేసి ఇంత వరకు ఎన్ని బస్తాల యూరియా విక్రయించారని చూశారు. రోజూ వారిగా ఎంత యూరియా విక్రయించారో రిజిస్టర్‌లో తప్పనిసరిగా రాయాలని దుకాణ యజమానికి సూచించారు. గోదాంలో నిల్వ ఉంచిన 336 యూరియా బస్తాలను ఆమె పరిశీలించారు. పాస్ బుక్‌లను చూసి రైతులకు యూరియా ఇవ్వాలన్నారు. జిల్లాలో యూరియా కొరత లేదని, అవసరమైనంత యూరియా అందుబాటులో ఉందని రైతులు ఆందోళన చెందవద్దని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. యూరియా పక్క దారి పట్టకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్‌ను ఆమె ఆదేశించారు.

## సిపిఐ 4వ మహాసభ



ప్రజాపక్షం/మక్తల్ : దేశ సంపూర్ణ స్వాతంత్ర కోసం తీర్మానం చేసిన మొదటి రాజకీయ పార్టీ స్వతంత్ర సాధనకై త్యాగాలతో కూడిన అనేక పోరాటాలు చేసిందని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నారాయణపేట్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి టి.నర్సింలు అన్నారు. మక్తల్ నియోజకవర్గ లోని స్థానిక నెహ్రూగంజ్ మార్కెట్ యార్డులో కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హజరై మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 1925 నాడు అవిర్భవించి నేటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్నాది. ఈ తరుణంలో భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలను మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని కుత్బుల్లాపూర్ మండలం గాజుల రామారం మహారాజా గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు ఇట్టి మహాసభలు నిర్వహించడం జరుగుతుంది. ఈ మహాసభలకు వెయ్యి మందికి పైగా ప్రతినిధులు హాజరవుతారు ఈనెల 20 నుండి 22 తారీకు వరకు ఈ మహాసభలను నిర్వహించబడుతుంది భవిష్యత్తు కార్యక్రమాలు నిర్ణయించి కార్మికుల కల్మషకుల బడుగు బలహీన వర్గా సమస్యల పై భవిష్యత్తు కార్యాచరణ ఉంటుంది. అనంతరం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 4వ మహాసభ పోస్టర్లను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సరోజమ్మ, కొండయ్య కారణమా, మల్లేష్ పాల్గొన్నారు.

## నసుర్లాబాద్ చెరువు అలుగును ఎస్పీ పరిశీలన



ప్రజాపక్షం/ జడ్చర్ల : గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నసుర్లాబాద్ చెరువు అలుగు పారడంతో, నసుర్లాబాద్ వెళ్ళే రహదారి పైవరద నీరు ప్రవహిస్తోంది. ఈ పరిస్థితిని జిల్లా ఎస్పీ డి.జానకి ఐపీఎస్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ రాకపోకలకు అంతరాయం జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు. జిల్లా ప్రజలకు ఎస్పీ సూచనలు చెరువులు, వాగులు, వంతెనలు, వరద నీరు ప్రవహిస్తున్న రహదారుల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ఈ పరిశీలిన కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సెబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, జడ్చర్ల సబ్ ఇన్స్పెక్టర్ జయప్రసాద్ పాల్గొన్నారు.

**జడ్చర్లలో యూరియా స్టాక్ పాయింట్ ఎస్పీ తనిఖీ**

మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి ఐపీఎస్ జడ్చర్ల పత్తి మార్కెట్‌లోని యూరియా స్టాక్ పాయింట్‌ను తనిఖీ చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే యూరియా విక్రయాలు జరుగుతున్నాయా లేదా అనే అంశాలను ఎస్పీ పరిశీలించారు. ఈ తనిఖీలో జి ల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశం, జడ్చర్ల టౌన్ ఇన్స్పెక్టర్ కమలాకర్, స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐ శ్రీనివాస్, టౌన్ ఎస్ఐ జయప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిఎల్ఎం మేళా



ప్రజాపక్షం / పెబ్బేరు : పెబ్బేరు పట్టణంలో సహారా ఫంక్షనల్ వేదికగా నిర్వహించిన మండల టీఎల్ఎం మేళా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంఈఓ ఎస్. జయరాములు మాట్లాడుతూ విద్యార్థుల్లో నిగూఢమైనటువంటి విద్యను వెలికి తీసేందుకు ఈఎఫ్ఎల్ఎన్, టీఎల్ఎం మేళాలు ఉపయోగపడతాయ, ప్రదర్శించిన టీఎల్ఎం మేళాలో ఉపయోగించిన బోధన పరికరాలను అన్నింటిని పాఠశాలల్లో ఉపయోగించినట్లయితే విద్యార్థులో సర్వతో ముఖాభివృద్ధిగా తీర్చిదిద్దొచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు జెడ్పీ హెచ్ఎస్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ విష్ణువర్ధన్ రావు, గుమ్మడం జడ్పీహెచ్ఎస్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ నర్సింహారావు, ఉపాధ్యాయులు చిన్న రాములు, దుర్గాప్రసాద్ యాదవ్, దయానంద్, రవికుమార్, వెంకటేష్, నాగశేషు, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# చెరువుల తూములు తీసేవారిపై కేసులు

ఇళ్లు, ప్లాట్లు, పొలాల కోసం నీళ్లు వృథా చేస్తే చర్యలు

అవసరమైతే అధికారులకు వెంటనే ఫిర్యాదు చేయాలి : ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి స్పష్టీకరణ



ప్రజాపక్షం/జడ్చర్ల: చెరువులో నిండుతున్న నీళ్ల కారణంగా తమ ఇళ్లు, పొలాలు, ప్లాట్లు మునిగిపోతున్నాయని ఎవరైనా చెరువుల తూములను అక్రమంగా తీసి నీల్లు వృధాగా వెళ్లిపోయేలా చేస్తే సహించేది లేదని జడ్చర్ల ఎమ్మెల్యే జానంపల్లి అనిరుధ్‌రెడ్డి స్పష్టం చేశారు. అక్రమంగా తూములు తీసేవారిపై కేసులు పెడతాయని హెచ్చరించారు. జడ్చర్ల నియోజకవర్గం వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా అన్ని చెరువులు నీటితో నిండుతున్న నేపథ్యంలో మంగళవారం మీడియాకు విడుదలచేసిన ఒక ప్రకటనలో చెరువుల ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో ఉన్న అక్రమణలను తొలగించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో చిన్న, పెద్ద చెరువులన్నీ నిండిపోతున్నాయని చెప్పారు. పూర్తిగా నిండిన చెరువులు అలుగులు పారుతున్న సమయంలో అధికారికంగా తూములు తీస్తారని అన్నారు. అయితే చెరువులు పూర్తిగా నిండి అలుగులు పారకముందే కొంతమంది వ్యక్తులు చెరువులో చేరుతున్న నీళ్ల కారణంగా తమ ఇళ్లు, పొలాలు మునిగిపోతాయని, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు తాము అక్రమంగా వేసిన ప్లాట్లు ముంపునకు గురవుతాయని చెరువుల తూములను ఎవరి అనుమతి లేకుండా తీసేసి నీళ్లు వృధాగా వదిలేసిన సంఘటనలు గతంలో జరిగాయని అనిరుధ్‌రెడ్డి తెలిపారు. ఇప్పుడు, ఎవరైనా ఆ విధంగా తూములను తీస్తే వారిపై పోలీసు కేసులు పెడతామని హెచ్చరించారు. అలాగే రైతులు కూడా ఇలాంటి సంఘటనలు ఎక్కడా జరగకుండా చూసుకోవాలని, అవసరమైతే అధికారులకు పోలీసులకు ఫిర్యాదు చేయాలని అనిరుధ్‌రెడ్డి సూచించారు.

**పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం**

రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఊర్కొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఆయన ప్రసంగించారు. మా ప్రభుత్వానికి పేదల సంక్షేమమే ప్రథమ కర్తవ్యం, అర్హులైన ప్రతి ఒక్కరి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తున్నాం. రేషన్ కార్డు కేవలం ఒక పత్రం కాదు, ఇది పేద కుటుంబానికి భరోసా, భవిష్యత్తుకు ఆర్థిక బలం, పేదల ఆకలి తీర్చడమే కాకుండా, వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడంలో ఇది కీలకం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కొల్లాపూర్ సభ అనంతరం సిఎం ఊర్కొండ మండలంలోని ప్రతి గ్రామానికి కావలసిన అభివృద్ధి పనులపై ప్రైవేట్ సర్వే చేయించాలని ఆదేశించారని గుర్తు చేశారు. మండల అభివృద్ధికి పెద్దెత్తున నిధులు తీసుకోస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, ఎమ్మార్వో, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ సమాజానికి ఆదర్శంగా నిలవాలి

ప్రజాపక్షం/వీపనగండ్ల: ప్రభుత్వ రంగంలో పని చేస్తున్న ప్రతి ఒక్కరు సమాజానికి ఆదర్శంగా నిలవాలని, నిజాయితీతో కర్తవ్య నిర్వహణ చేస్తే పదవీ విరమణ అనంతరం కూడా గౌరవం లభిస్తుందని జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసులు అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో కమ్యూనిటి హెల్త్ అధికారి దయామని పదవీ విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై జిల్లా వైద్యాధికారి డా.శ్రీనివాసులు మాట్లాడుతూ దయామని తన పదవీ కాలమంతా క్రమ శిక్షణతో, కర్తవ్య నిబద్ధతతో సేవలందించాలని, ఆ తత్వం ప్రతి ఉద్యోగి అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డా.వంశీకృష్ణ, డా.రాజశేఖర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన సాంకేతిక వ్యవస్థపై అవగాహన కలిగి ఉండాలి

రాబోయే గణేష్ ఉత్సవాలకు ఎలాంటి సమస్యలు లేకుండా తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలి : ఎస్పీ



ప్రజాపక్షం/ నారాయణపేట్ : పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల బాధితులకు పోలీస్ అండగా న్నారమే నమ్మకం, భరోసా కల్పిస్తూ వారి పట్ల అధికారులు, సిబ్బంది మార్యాదపూర్వాకంగా వ్యవహారించాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ సూచించారు. మంగళవారం రోజు వార్షిక తనిఖీల్లో భాగంగా ఎస్పీ మద్దూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయి. వాటిని ఏ విధంగా పరిష్కరించాలని సూచనలు చేశారు. రాబోయే గణేష్ ఉత్సవాల సందర్భంగా ముందస్తు భద్రత ఏర్పాట్లు చేసుకోవాలని, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో శాంతి సమావేశాలు, నిర్వహించాలని సూచించారు. అలాగే విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమ గ్రామాలను ప్రతి రోజు విధిగా సందర్శించి, సమస్యలు తెలుసుకొని సమాచారని సేకరించాలని, గణేష్ విగ్రహాల సమాచారాన్ని సేకరించి, వారు ఆన్లైన్ పోలీస్ పోర్టల్‌లో అనుమతి పొందే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 24/7 నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు పోలీస్ శాఖ అండగా ఉంటూ సత్వర న్యాయం చేస్తారనే నమ్మకాన్ని, భరోసా కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలని ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు స్పందించాలసిన బాధ్యత అందరి పై ఉందని సూచించారు. ఈ తనిఖీల్లో డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐ సైదులు, ఎస్సై విజయ్ కుమార్ పోలీసు సిబ్బంది ఉన్నారు.




## ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ప్రతినెల కాంట్రాక్టు ఉద్యోగులకు వేతనాలు

ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) బ్రాంచ్ అధ్యక్షులు గోపాల్ నాయక్

ప్రజాపక్షం/మహబూబ్‌నగర్: రాష్ట్ర ప్రభుత్వం ఒకటో తేదీన ప్రభుత్వ ఉద్యోగులకు అందిస్తున్న వేతనాల మాదిరిగా కాంట్రాక్టు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కూడా వేతనాలు అందించేందుకు చర్యలు చేపట్టాలని తెలంగాణ మెడికల్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఎఐటీయుసీ) బ్రాంచ్ అధ్యక్షులు గోపాల్ నాయక్ డిమాండు చేశారు. మంగళవారం మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో తెలంగాణ మెడికల్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గోపాల నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యరంగంలో కాంట్రాక్టు అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో వివిధ ఏజెన్సీల కింద పనిచేస్తున్న కాంట్రాక్టు అవుట్‌సోర్సింగ్ సిబ్బంది నెలల తరబడి వేతనాలు అందడం లేదని దీనితో ఒప్పంద పొరుగు సేవల సిబ్బంది తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు రాక అగౌరవ మానసిక క్షోభ భరించలేక ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ ఆత్మహత్యలకు ఒడికడుతున్నారని అన్నారు. ప్రభుత్వం మానవ దృక్పథంతో కాంట్రాక్టు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఎఐటియుసి బ్రాంచ్ నాయకులు పాండు, మహమ్మద్, ఖాదర్, మోహినిద్దీన్, మురళి, బుచ్చన్న, దేవానంద్, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ అంతమే లక్ష్యంగా మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ

పిఆర్‌టియూ టిఎస్ జిల్లా అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి




ప్రజాపక్షం/ కృష్ణ: మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కృష్ణ లో జరిగిన సీపీఎస్ అంతమే లక్ష్యంలో భాగంగా ఉపాధ్యాయ, ఉద్యోగస్థులకు ఆశనిపాతంగా మారనటువంటి సిపిఎస్ (కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కిం)ను సమూలంగా రూపుమాపడానికి తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద ఉపాధ్యాయ సంఘమైన పిఆర్‌టియూటియస్ పూనుకుందని, దానిలో భాగంగానే సంఘ అధ్వర్యంలో ఈ సెప్టెంబర్ 01 2025, సోమవారం నాడు హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద గల ధర్నా చౌక్ నందు మహాధర్నాను చేపట్టడం జరుగుతుందని పీఆర్‌టీయూ టీయస్ జిల్లా అధ్యక్షులు యాద్గిర్ జనార్ధన్ రెడ్డి అన్నారు. మహాధర్నా పోస్టల్ ను కృష్ణ మండల కేంద్రములో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిఆర్‌టీయూ టీయస్ కృష్ణ మండలం అధ్యక్షులు దండు శేఖర్, అధ్యక్షులు యన్వ శివరాజ్, ప్రదాన కార్యదర్శి ఎం.ఆర్ అజయ్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులు మండల విద్యాధికారి నిజమోద్దీన్, కృష్ణ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కిషోర్ కుమార్, గుడేబల్లూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గణేష్ సింగ్ హాజరై ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఎస్ ను సంపూర్ణంగా అంతం చేసి ఓపిఎస్ ను తీసుకొచ్చేబాధ్యత పిఆర్‌టియూ టియస్ సంఘం తీసుకుందని, ఈ మహాధర్నాలో అధిక సంఖ్యలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు హాజరై, మహాధర్నాను విజయవంతం చేయాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నిజమోద్దీన్, పిఆర్‌టియూ టియస్ కృష్ణ మండల అధ్యక్షులు దండు శేఖర్, ప్రధాన కార్యదర్శులు ఎం.ఆర్. అజయ్ కుమార్, అధ్యక్షులు నల్లె శివరాజు, రాష్ట్ర సహా అధ్యక్షులు కిషోర్ కుమార్, జి.హెచ్. యమ్, గణేష్ సింగ్ జిహెచ్ యమ్, రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు, సీనియర్ కార్యకర్తలు, సంఘ శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## నిజాన్ని కళ్లెదుట నిలిపే ఆయుధం ఫొటో జర్నలిజం

ఎస్పీ రావుల గిరిధర్



ప్రజాపక్షం / వనపర్తి : చరిత్రను సజీవంగా నిలిపే ప్రత్యేక్ష సాక్ష్యం ఫోటోని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. మంగళవారం ప్రపంచ ఫోటో గ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీసు కార్యాలయంలో ఫోటో జర్నలిస్ట్‌లతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కేక్ కట్ చేసి ఫోటో జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కోటీ అక్షరాలతో చెప్పలేని భావాన్ని విషయాన్ని ఒక ఫోటో ద్వారా చెప్పవచ్చు అన్నారు. ఫోటో జర్నలిజం నిజాన్ని కళ్లెదుట నిలిపే పదునైన ఆయుధం అని ఆయన అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో అన్ని పత్రికల ఫోటో జర్నలిస్టులు రాము, బాలరాజు, నవీన రమేష్, యూసుఫ్, యాదిరెడ్డి, లోకేష్, శ్రీకాంత్, మహేష్ సింగ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

**వీపనగండ్లలో...** వీపనగండ్ల, చిన్నంబావి మండలాలలో ఫ్రెండ్స్ ఫోటోగ్రాఫర్స్ సంఘంఆధ్వర్యంలో ప్రపంచ ఫోటో గ్రఫీ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి వీపనగండ్ల, చిన్నంబాయి మండలాల్లోని ఫోటో గ్రాఫర్లు పాల్గొని ముందుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్, జగజీవన్ రావ్ విగ్రహాలకు పూలమాలలు వేసి అనంతరం స్థానిక చౌరస్తాలో ఫోటో గ్రఫీ పితామహుడు లూయిస్ డాగూరె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఫోటో గ్రాఫర్లు అంజి, వెంకటేశ్వర్ గౌడ్, అభి, ఈశ్వర్ గౌడ్, వెంకటేష్, ఓంకార్, శివ తదితరులు ఉన్నారు.

**పెబ్బేరులో..** సమాజంలో ఫోటో గ్రాఫర్ల సేవలు వెలకట్టలేనివని వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం అంతర్జాతీయ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాల్టీలోని సుభాష్ చౌరస్తాలో సీనియర్ ఫోటో గ్రాఫర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాను ప్రకాశ్ రెడ్డి, మాలపల్లె మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, ఫోటో గ్రాఫర్ల సంఘం అధ్యక్షులు వెంకటన్న, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**కొత్తకోటలో..** ఆగస్టు 19వన ఫోటో గ్రాఫర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫోటో గ్రాఫర్ యూనియన్ అభివృద్ధి కోసం, ఫోటో గ్రాఫర్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న కొత్తకోట ఫోటో గ్రాఫర్ యూనియన్ అధ్యక్షుడు అంజన్ కుమార్ గౌడ్ ని ఘనంగా సన్మానించారు.

## అఖిల భారత ఐక్య రైతు మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరణ



ప్రజాపక్షం/ మద్దూర్ : ఈ నెల 25,26 తేదీలలో మహబుబ్‌నగర్‌లో జరిగే అఖిల ఐక్య రైతు మహసభలా వాల్ పోస్టర్‌లను పట్టణ కేంద్రంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి డివిజన్ కార్యదర్శి కొండ నర్సిములు హజరై మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, ప్రభుత్వం కొనుగోలు చేసిన సన్న వడ్లకు 500బోనస్ ఇవ్వాలన్నారు. ఋణమాఫీ కాని రైతులకు ఋణమాఫీ కల్పించాలని, వడ్డిలేని ఋణలు ఇవ్వాలన్నారు. ఎరువులు, విత్తనాలు రైతులకు సబ్సిడిపై అందించాలన్నారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న కార్పొరెట్ శక్తుల నుండి రైతుల భూములు కాపాడుకోవాలని, తదితర అంశాలపై ఎఐయుకేయస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుల ప్రసంగాలతో ప్రభుత్వాలకు మహసభ వెదిక నుండి తెల్పుతారు.కావునా రైతులు, రైతుకూలీలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐయుకేయస్ నాయకులు, పిడియస్‌యు నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశాలకు పెండింగ్ పారితోషికం వెంటనే విడుదల చేయాలి



ప్రజాపక్షం/ మాగనూర్ : ఆశా కార్యకర్తలకు జులై నెల పారితోషికం వెంటనే ఆగస్టు నెల సమయానికి ఇవ్వాలని, ఫిక్స్డ్ వేతనం 18000 అమలు చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆరోగ్య కేంద్రాల ముందు ధర్నాకు పిలుపునివ్వడం జరిగింది. అందులో భాగంగా మాగనూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ధర్నా చేసి మెడికల్ అధికారి సమీనా బేగం కు మంగళవారం వినతిప పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు, ఆశ యూనియన్ జిల్లా కార్యదర్శి గౌరమ్మ, మాట్లాడుతూ ఆశ వర్కర్లకు ప్రతినెల రెగ్యులర్గా పారితోషికం అందజేయాలని, ఫిక్స్డ్ వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2023 సెప్టెంబర్, అక్టోబర్ నెలలో 15 రోజుల పాటు సమ్మె సందర్భంగా వైద్య అధికారులు, ప్రభుత్వం ఇచ్చిన హామీని నేటి వరకు నెరవేర్చలేదని విమర్శించారు. 25న అన్ని జిల్లా కలెక్టర్ ముందు ధర్నా జరుగుతుందని అప్పటికి ప్రభుత్వం స్పందించని పక్షంలో సెప్టెంబర్ 1న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ ధర్నాలో కృష్ణ మండల అధ్యక్షురాలు అనురాధ, మాగనూరు మండల నాయకులు అనంతమ్మ, సరిత, సుమిత్ర, రేణుక, శివమ్మ, ఆశమ్మ, మల్లమ్మ, మహాదేవమ్మా, శృతి, రత్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : డీఎస్పీ



ప్రజాపక్షం/ కొత్తపల్లి : మండలంలోని నిడ్జింత వాగు పరిసరాల్లో వరద పరిస్థితులను మంగళవారం రోజు డిఎస్పి లింగయ్య, కొస్గి సీఐ సైదు లు పరిశిలించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారి వర్షాలకు చెరువులు,వాగులు, కుంటలు నిండి పొంగిపోర్లుతున్నందున మరియు రోడ్లపై నీటి ప్రవాహం కొనసాగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ముఖ్యంగా ప్రజలు వాగులు,చెరువులు దగ్గరికి వెళ్ళకుండా,పిల్లలను నీటి ప్రాంతాల వద్ద ఆడనీయకుండా,కరెంటు స్థంబాలను ముట్టుకోరాదని,పాత ఇండ్లలో ఉండరాదని,సెల్ఫి పోటోలు తీసుకోవడానికి,ఈత కొట్టడానికి వెళ్లరాదని తగు జాగ్రత్తలు పాటించాలని డిఎస్పి సూచించారు. ఎవరైనా వరద నీటిలో చిక్కుకున్నా.ప్రమాదకర పరిస్థితులు గమనించినా వెంటనే డయల్ 100 నంబర్ లెదా పోలిసు కంట్రోల్ రూమ్ నంబర్ 8712670399 కు సమాచారం అందించాలన్నారు. వరద ముప్పు ఉన్న ప్రాంతాల్లో అనవసరంగా వాహనాలు,పాదచారులు వెళ్ళకుండా అధికారుల సూచనలు పాటించాలని ప్రజలకు డిఎస్పి విజ్ఞప్తి చేశారు.



## గంజాయి అమ్ముతున్న ముగ్గురు అరెస్టు

ప్రజాపక్షం/మక్తల్: మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మక్తల్ నుండి నారాయణ పేట రోడ్డు శివారులోని నవోదయ వెంచర్‌లో ముగ్గురు వ్యక్తులు మాదకద్రవ్యాలు కలిగి ఉన్నారన్న పక్క సమాచారంతో మక్తల్ పోలీసులు దాడులు నిర్వహించి వారిని అదుపులోకి తీసుకుని విచారించగా వారు తమ వద్ద గంజాయిని చూపించి వాటిని అమ్మడానికి అక్కడికి వచ్చినామని తెలిపారు. ఎ1.భాను ప్రసాద్ గౌడ్ తండ్రి కృష్ణయ్య గౌడ్, వయసు: 22 సంవత్సరాలు, వాకిటివాడ, కర్ని గ్రామం, మక్తల్ మండలం, ఎ2.నీరిడి సాయిరాం, చర్ల ఇటిక్యాల గ్రామం, తాడూరు మండలం, నాగర్‌కర్నూల్, ఎ3.నీరిడి మంథని సాయికుమార్, చర్ల ఇటిక్యాల గ్రామం, తాడూరు మండలం, నాగర్‌కర్నూల్‌గా, గుర్తించి వారి వద్ద నుండి 150 గ్రాముల గంజాయి, 5000 రూపాయల నగదు 3 సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకుని వారిపై ఎన్‌డిపిఎస్ యాక్టు ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు. మక్తల్ మండలంలో ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను సేవించిన, నిల్వ ఉంచిన ఎవరికైనా అమ్మిన అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. ఎస్సైతో పాటు మక్తల్ పోలీసులు మనోహర్‌రెడ్డి, నరేష్, శశిధర్, శ్రీను ఉన్నారు.

# స్థానికం
REGIONAL NEWS
నల్లగొండ, సూర్యాపేట యాదాద్రి, గద్వాల



## అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి



ప్రజాపక్షం/గరిడేపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేద ప్రజల కోసం నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను మండలానికి ఒక గ్రామం కాకుండా మండలంలోని అన్ని గ్రామాలకు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు జిల్లా కలెక్టర్‌ను కోరారు. మంగళవారం మండల కేంద్రంలో పర్యటిస్తున్న సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌ను గరిడేపల్లి తహశీల్దార్ కార్యాలయంలో కలిసి సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంటి స్థలం లేని నిరుపేదలు మండలంలో చాలా మంది ఉన్నారని, వారందరికి ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకునే అవకాశం లేకుండా పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు పోకల ఆంజనేయులు, షేక్ నబీసాహెబ్, పీర్ సాహెబ్, హిమాంబీ, పేరంబి పాల్గొన్నారు.



## ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యం

ప్రజాపక్షం/ సూర్యాపేట (పెన్‌పహాడ్) : బాధిత ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా ఎస్‌పి కె నరసింహ సూచించారు. మంగళవార్ పెన్‌పహాడ్ పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కవాతు సిబ్బంది సమన్వయాన్ని ఆయన పరిశీలించారు. స్టేషన్‌లో రికార్డులను పరిశీలించడంతోపాటు సిబ్బంది పనితీరు, కేసుల పురోగతి వివరాలను ఎస్‌ఐని అడిగి తెలుసుకున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రౌడీషీటర్స్, సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న వ్యక్తులపై నిఘా ఉంచాలన్నారు. స్టేషన్ పరిధిలోని గ్రామాలలో రాత్రివేళల్లో పెట్రోలింగ్, తనిఖీలు నిరంతరం చేయాలని సూచించారు. పెండింగ్‌లో కేసులు ఉండకుండా ప్రణాళిక ప్రకారం పని చేయాలన్నారు. స్టేషన్‌కు వచ్చిన మహిళలపట్ల మర్యాదపూర్వకంగా మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. కొత్త వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలని తెలిపారు. సామాజిక కార్యక్రమాలు, అక్రమ రవాణా, దొంగతనాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ మోసాల నివారణ, బాలకార్మిక వ్యవస్థ, సీసీ కెమెరాల ఏర్పాటు మొదలగు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఎస్పీ వెంట డిఎస్‌పి ప్రసన్నకుమార్, సిఐ రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు, ఎస్ఐ గోపికృష్ణ, డిసిఆర్‌బి ఎస్ఐ యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులోకి అధునాతన ప్యాడీ క్లీనర్స్

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : రైతులకు శ్రమ లేకుండా చెత్తాచెదారం తాలు తీసివేసి ధాన్యం పరిశుభ్రం చేసేలా అధునాతన ఆటోమేటిక్ ప్యాడీ క్లీనర్లను ఐకెపి కేంద్రాలలో రైతులకు అందుబాటులో ఉంచనున్నట్లు సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. మంగళవారం సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌లో రైతులు, అధికారుల సమక్షంలో ఆటోమేటిక్ ప్యాడీ క్లీనర్ల పనితీరు డెమో ద్వారా పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో రైతులకు ఇబ్బంది లేకుండా ప్రభుత్వం అధునాతన ప్యాడీ క్లీనర్స్ ఏర్పాటు చేసేటట్లు చర్యలు తీసుకుంటుందన్నారు. అందులో భాగంగా సూర్యాపేట జిల్లాలో 116 ఐకెపి సెంటర్లకు ప్రస్తుతం 300 ప్యాడీ క్లీనర్స్ పాతవి ఉన్నాయని వాటికి తోడుగా అధునాతన ప్యాడీ క్లీనర్స్‌ను 60 తెస్తున్నట్లు వివరించారు. పాత ప్యాడీ క్లీనర్స్ కూడా రూ.60వేల ఖర్చుతో అధునాతనంగా మార్చే అవకాశం ఉందని ఆ దిశగా కూడా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఆయన వెంట డిఎస్‌ఓ మోహన్ బాబు, డిఎంఓ సంతోష్, మార్కెట్ సెక్రటరీ ఫసియొద్దిన్, యుడిసి ఖాసీం, రైస్ మిల్లర్స్ అధ్యక్షుడు బోనాల రవీందర్, కక్కిరేణి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## పెండింగ్ కేసులు త్వరతగతిన పరిష్కారం




ప్రజా పక్షం/ నల్లగొండ టౌన్ : పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారులతో నిర్వహించిన నెలవారి నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ పాల్గొని మాట్లాడుతూ పెండింగ్ కేసులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని,పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులలో గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ తో పూర్తి పారదర్శకంగా చేయాలి అన్నారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి అన్నారు.ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని అన్నారు. ప్రతి అధికారికి సిసిటిఎన్ఎస్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో ఏఎస్‌పిమౌనిక ఐపీఎస్,అడిషనల్ ఎఎస్‌పి రమేష్,నల్లగొండ డిఎస్‌పి శివరాం రెడ్డి,మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్ రాజు, డిసిఆర్‌బి డిఎస్‌పి రవి కుమార్,సైబర్ క్రైమ్ డిఎస్‌పి లక్ష్మీ నారాయణ, ఏ ఆర్ డిఎస్‌పిశ్రీనివాసులు,సిఐ లు,ఎస్ఐ లు పాల్గొన్నారు.

## వాస్తవికతను చూపించేదే ఛాయాచిత్రం

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

ప్రజాపక్షం/నల్లగొండ( నకిరేకల్ ): భవిష్యత్ తరాలు గుర్తుపెట్టుకునే విధంగా చిత్రాలను పొందుపరచడంలో ఫోటోగ్రఫీ ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. మంగళవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి ఫోటోగ్రాఫర్స్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్స్ తీసిన ఫోటోలు ఎప్పటికీ మారవని ఒక ఫోటోగ్రాఫర్ తన కెమెరాతో చిత్రాన్ని ప్రపంచానికి చూపిస్తాడని పదాలను కూడా వివరించలేని విషయాలను వివరించే శక్తి ఒక ఛాయ చిత్రానికి ఉందన్నా రు. ఫోటోగ్రఫీ అనేది వాస్తవికతను చాలా సూక్ష్మంగా స్వీకరించే విషయం అది వాస్తవానికి వాస్తవికత కంటే మించినదిగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ మనోహర్ లింగయ్య, సునీల్, వేణు కుమార్, శీలం చందు,ముత్యాల శీను, శీలం పవన్ పాల్గొన్నారు.



# యూరియాను డంపు చేయొద్దు

ఎవరైనా ఇతర అవసరాలకు వాడితే కఠిన చర్యలు

నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరిక



ప్రజాపక్షం/నల్లగొండ : అవసరం లేని చోట ఎట్టి పరిస్థితులలో యూరియాను డంప్ చేయవద్దని చెప్పారు. ఎవరైనా వ్యవసాయానికి కాకుండా ఇతర అవసరాలకు యూరియా వాడినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు.మంగళవారం ఆమె జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర ఆగ్రో ఏజెన్సీ ఎరువుల దుకాణాన్ని, గోదామును ఆకస్మికంగా తనిఖీచేశారు.ఇప్పటి వరకు అమ్మిన యూరియా, ఇతర ఎరువుల వివరాలను, స్టాక్ రిజిస్టర్ ,ఆన్లైన్ లో పరిశీలించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ అధికారులు రైతుల అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని అవసరం ఉన్నంత మేరకే యూరియాను ఇవ్వాలని,ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ అధికారులు తహసిల్దారు కలిసి పరిశీలించి పూర్తి వివరాలు తెలుసుకున్న తర్వాతనే యూరియాను కేటాయించాలని, ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే యూరియాను అమ్మాలని చెప్పారు. యూరియా, ఇతర ఎరువుల సక్రమ సరఫరాకు ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ బృందాలు ఎప్పటికప్పుడు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ తనిఖీలు చేయాలని,అలాగే వ్యవసాయ అధికారులు ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి యూరియా దుర్వినియోగం కాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్‌డిఓ వై .అశోక్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ ఉన్నారు.

**వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యతా ఇవ్వాలి**

వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యతా ఇచ్చినప్పుడే వ్యాధులను అరికట్టవచ్చని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం ఆమె జిల్లా కేంద్రంలోని ఏఆర్ నగర్‌లో పర్యటించారు. గత సంవత్సరం ఇక్కడి నుండి ఎక్కువ డెంగ్యూ కేసులు నమోదైన విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరం పరిస్థితులను పరిశీలించేందుకు ఆమె ఏఆర్ నగర్ లో పర్యటించారు.అయితే ఈ సంవత్సరం ఏఆర్ నగర్ నుండి ఇలాంటి డెంగ్యూ కేసులు నమోదు కాలేదు. వార్డు లో పరిసరాలతో పాటు, మురికి కాలువలు, ఇండ్లను జిల్లా కలెక్టర్ తిరిగి పరిశీలించారు. అక్కడ అందుబాటులో ఉన్న మందు లు, నమోదైన హైరిస్క్ కేసులు, ప్రసవ కేసుల నమోదు, ప్రసవానికి సిద్ధంగా ఉన్న గర్భిణీస్త్రీల ఈ డి డి కేసులు, క్యాలెండర్ ప్రకారం చికిత్స అందిస్తున్నది లేనిది పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ,డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వేణుగోపాల్, ఆర్డిఓ వై.అశోక్ రెడ్డి ,మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ ఉన్నారు.



## సాగర్ ప్రాజెక్టుకు పోటెత్తుతున్న వరద

ప్రజాపక్షం/నందికొండ: ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో ఎగువ ప్రాజెక్టులనుంచి శ్రీశైలం కు భారీగా ఇన్ ఫ్లో వస్తువు ఉండటంతో శ్రీశైలం నుంచి నాగార్జునసాగర్ కు వరద పోటెత్తుతుంది. దీంతో శ్రీశైలం నుంచి నాగార్జునసాగర్‌కు ఇన్ ఫ్లో గా 410186 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతూ ఉండటంతో ప్రాజెక్టు అధికారులు అప్రమత్తమయ్యారు. దీనితో ప్రాజెక్టు మొత్తం 26 గేట్లను 10 అడుగుల మేర పైకి లేపి 361322 క్యూసెక్కుల నీటిని స్పిల్ వే ద్వారా దిగువకు విడుదల. అయితే కుడి,ఎడమ కాలువలు, ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం, స్పిల్ వే తో కలిపి మొత్తం అవుట్ ఫ్లో 410000 క్యూసెక్కులు. రిజర్వాయర్ నీటిమట్టం 590 అడుగులకు గాను మంగళవారం సాయంత్రానికి 584.60 అడుగులుగా ఉండి పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థం 312.0450 టీఎంసీలకు 296.2810 టిఎంసీలుగా ఉన్నది. ఈ వరద ఉధృతి ఇంకా నాలుగు లక్షల దాటి పెరిగే అవకాశం ఉందని ప్రాజెక్టు అధికారులు తెలిపారు. 26 గేట్లను 10 అడుగుల మేర పైకి లేపి నీటిని విడుదల చేయటం ఈ సీజన్లో ఇదే మొదటిసారి.

## 15 బెస్‌మెంట్ లేవల్ ఇండ్లకు బిల్లులు

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



ప్రజాపక్షం/గుండాల: యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం నూనెగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను మంగళవారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా లబ్ధిపొందిన ప్రతి ఒక్క పేద ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇండ్లను నిర్మించుకోవాలని సూచించారు. గ్రామంలో మొత్తం 16 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా 15 బెస్‌మెంట్ లేవల్ వరకు పూర్తి అయిన ఇండ్లకు బిల్లులు మంజురయ్యాయని తెలిపారు. త్వరితగతిన లబ్దిదారులు ఇండ్లను నిర్మించుకోవాలని ప్రతి ఒక్క లేవల్‌కు బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి సంక్షేమ, అభివృద్ధి పథకాలు రాష్ట్రంలోని ప్రతి పేదకు అందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియ కూడా నిరంతరం జరుగుతుందని ప్రతి పేదకు ఇండ్లు నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని గ్రోమోర్ సెంటర్‌ను పరిశీలించి స్టాక్ రిజిస్ట్రర్, బిల్లులు, యూరియా నిల్వలను అడిగి తెలుసుకున్నారు. మండల వ్యాప్తంగా యూరియా కొరత లేదని రైతులు తమకు అవసరమైన మేర యూరియాను తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపిడివో దేవేందర్‌రావు, ఎంపివో సలీం, హౌజింగ్ ఏఈ కావ్యశ్రీ, పంచాయతీ సెక్రటరీ మునావర్, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికీ హెల్త్ ప్రొఫైల్

సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : ప్రతి విద్యార్థినికి ఆర్‌బిఎస్‌కె డాక్టర్ల ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించి హెల్త్ ప్రొఫైల్ తయారు చేస్తామని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో బేటి బచావో బేటి పడావో పథకంలో భాగంగా బాలిక చైతన్యం కార్యక్రమం ద్వారా కిశోర బాలికలకు విద్య, మానసిక స్థితి, ఆరోగ్యం, పోషణపై కెజిబివి, ఎస్సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్స్, వెల్ఫేర్ హాస్టల్స్‌లకు సంబంధించిన టీచర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. బాలిక చైతన్యం కార్యక్రమంలో భాగంగా ప్రతి పాఠశాలలో ప్రతి వారం ఒకరోజు ఒక శాఖ అధికారులచే అవగాహన కార్యక్రమం నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. పోలీసు వారిచే భద్రత, సైబర్ సెక్యూరిటి, వైద్య ఆరోగ్యశాఖ వారిచే వ్యక్తిగత పరిశుభ్రత, విద్యా శాఖ వారిచే కెరియర్ గైడెన్స్, మహిళా శిశు సంక్షేమ శాఖ వారిచే పిల్లలకి చట్టాలపై, పథకాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఇంటర్ తర్వాత నీట్, ఐఐటి, ఎంసెట్ ప్రవేశ పరీక్షలకు విద్యార్థినిలను సిద్ధం చేయాలని వాటి కొరకు ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తదుపరి సైకాలజిస్ట్ డాక్టర్ రిషికేష్ గిరిప్రసాద్, యూనిసెఫ్ సీనియర్ మేనేజర్ డేవిడ్ రాజ్ టీచర్లకు పిపిటి ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిసిడిఓ పూలమ్మ, సిడిపిఓ కిరణ్మయి, మహిళా శిశు సంక్షేమ అధికారులు రవి, చైతన్య, సిబ్బంది పాల్గొన్నారు.

**గామ పంచాయితీ కార్యదర్శి సస్పెన్షన్**

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నుండి లంచం డిమాండ్ చేసినందుకుగాను సూర్యాపేట జిల్లా, పాలకీడు మండలం, జాన్‌పహాడ్ గ్రేడ్4 గ్రామ పంచాయితీ కార్యదర్శి ఇ వెంకయ్యను విధుల నుండి సస్పెండ్ చేస్తూ మంగళవారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఉత్తర్వులు జారీ చేశారు. జాన్‌పహాడ్ గ్రామ పంచాయితీ కార్యదర్శి గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నుండి లంచం డిమాండ్ చేసినట్లు తమ దృష్టికి వచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద లబ్ధిదారుల నుండి లంచం డిమాండ్ చేసి విధులపట్ల నిర్లక్ష్యం వహించినందుకు గాను విధుల నుండి సస్పెండ్ చేసినట్లు వివరించారు.

## గంధమల్ల ప్రాజెక్టుకు అన్ని సర్వేలు పూర్తి

నిండుకుండలా గంధమల్ల చెరువు

ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ప్రజాపక్షం/తుర్కపల్లి : రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకున్న గంధమల్ల ప్రాజెక్టు నిర్మాణానికి అన్ని సర్వేలు పూర్తి అయ్యాయని, 1.4 సామర్థ్యంతో చేపట్టే గంధమల్ల ప్రాజెక్టు నిర్మాణంతో ఆలేరు ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు గంధమల్ల చెరువు మత్తడి దూకుతుండటంతో మంగళవారం రోజున ఆయన మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి చెరువు అలుగు వద్ద గంగమ్మకు చీరె, కనుము పసుపు కుంకుమలు, కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం యడాది పొడుగునా గంధమల్ల చెరువు అలుగు దుంకి, పాడి పంటలతో రైతాంగం సుభిక్షంగా ఉండాలని గంగమ్మతల్లికి మొక్కినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, మదర్ డైరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, స్థానిక ఎమ్మార్వో దేశ్య, తుర్కపల్లి ఎస్సై తక్యుద్దీన్, కాంగ్రెస్ నాయకులు, శంకర్ నాయక్, భాస్కర్ రెడ్డి, దేవరుప్పుల ఐలయ్య, బొత్తరాములు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## ఉత్తరప్రదేశ్‌లో మరో 'బుద్ధవనం'..

సందర్శించిన ఉత్తరప్రదేశ్ టూరిజం ప్రతినిధులు



ప్రజాపక్షం/నందికొండ: నాగార్జునసాగర్‌లో అంతర్జాతీయ స్థాయిలో నిర్మించిన బుద్ధవనాన్ని ఉత్తరప్రదేశ్ పర్యాటక రంగానికి చెందిన ప్రతినిధులు మంగళవారం సందర్శించి పరిశీలించారు. ఉత్తర ప్రదేశ్ కౌశాంభి జిల్లాలో ఉత్తరప్రదేశ్ టూరిజం నాగార్జునసాగర్ లోని బుద్ధవనం తరహాలో సుమారు 10 ఎకరాలలో బుద్ధుని జీవితాన్ని తెలిపే బుద్ధ థీమ్ పార్క్ పార్కును నిర్మించడానికి ప్రక్రియ ప్రారంభించనున్నది. దీనికై ఉత్తరప్రదేశ్ టూరిజం ఆధ్వర్యంలో ఉత్తరప్రదేశ్ ప్రాజెక్టుల కార్పోరేషన్ లిమిటెడ్ కంపెనీకి ఈ బాధ్యతలను అప్పజెప్పింది. ఈ ప్రాజెక్టు కోఆర్డినేటర్ శైలేంద్ర సింగ్ ఆధ్వర్యంలో నిపుణుల బృందం బుద్ధవనం సందర్శించి బుద్ధ వనంలోని వివిధ విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. దీనిలో భాగంగా బుద్ధ వనంలో బుద్ధ చరిత వనము జాతకవనం ధ్యానవనం,స్తూపవనం మహాస్తూపం,ధ్యాన మందిరము,ఎంట్రన్స్ ప్లాజా మొదలగు విభాగాలను పరిశీలించి వాటి నిర్మాణ శైలిని తెలుసుకున్నారు. అంతకుముందు బుద్ధ వనం చేరుకున్న ఈ నిపుణుల బృందానికి బుధవారం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్రలు స్వాగతం పలికి బుద్ధవనం శాలువాలతో సత్కరించి మహా స్తూపం లోని బుద్ధ దాతువుల వద్ద బుద్ధ జ్యోతిని వెలిగింప చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగార్జునసాగర్ లో ఉన్న బుద్ధమనం ప్రాజెక్టును మోడల్ గా తీసుకొని బుద్ధ చరిత వనం, జాతకవనం, స్థూప వనం,ధ్యానవనం,మహాస్తూపాన్ని, ఎంట్రన్స్ ప్లాజా ను ఆకర్షనీయంగా నిర్మించనున్నట్లుగా తెలిపారు. మొదటగా రూ. 80 కోట్లతో ఈ ప్రాజెక్టును ప్రారంభించి వచ్చే సంవత్సరం ఏప్రిల్ నెల వరకు పూర్తి చేసి బుద్ధ పూర్ణిమ నాటికి పర్యాటకులకు అందుబాటులోకి తెస్తామని అన్నారు. తనతోపాటు ఆర్కిటెక్చర్ రాహుల్, ఇంజనీర్ కళ్యాణ్ చంద్ర, స్తపతి గిరీష్ తివారిలు బుద్ధవనం పరిశీలనకు వచ్చామన్నారు. వీరితోపాటు స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం దిశగా ప్రజా పాలన...

దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్



ప్రజాపక్షం/దేవరకొండ: అభివృద్ధి, సంక్షేమం దిశగా ప్రజా పాలనలో అభివృద్ధి పరుగులు తీస్తుందని దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలు నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని కొండభీమనపల్లి గ్రామంలో జనహిత ఎంఎల్ఏ మార్నింగ్ వాక్ విత్ పీపుల్స్ కార్యక్రమంలో భాగంగా వివిధ కాలనీల్లో అధికారులతో కలిసి పర్యటించారు. రూ. 50లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. కాంగ్రెస్ సంక్షేమ పథకాలను ఎంఎల్ఏ బాలునాయక్ వివరించారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్డివో రమణారెడ్డి, పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, మాజీ జెడ్పిటిసి అరుణసురేష్‌గౌడ్, మాజీ సర్పంచ్ విద్యావతి వెంకట్‌రెడ్డి, ఎంపిడివో డానియల్, కృష్ణ, హరికృష్ణ, రాంసింగ్, కర్ణాకర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**భూ నిర్వాసితులకు అండగా ప్రభుత్వం** : భూ నిర్వాసితులకు అండగా ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. మంగళవారం ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని పెండ్లిపాకల కేనాల్‌లో ముంపుకు గురవుతున్న రైతులకు ప్రభుత్వం నుండి మంజూరైన నష్టపరిహారాన్ని అందజేశారు.

**విద్యార్థులకు అర్థవంతంగా బోధించాలి** : మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఎఫ్ఎల్ఎం, టిఎల్ఎం మేళా కార్యక్రమంలో దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలు నాయక్ పాల్గొని ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు బోధన అభ్యాసన సామాగ్రి ఉపయోగించడం ద్వారా విద్యార్థులకు అర్థవంతంగా బోధన అందుతుందన్నారు. ఉపాధ్యాయులు మేళాను నిర్వహించడం గొప్ప విషయమన్నారు.

## వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురు మృతి

చేపల వేటకు వెళ్లి ఇద్దరు, చెరువులో పడి మరొకరు

ప్రజాపక్షం/భువనగిరి రూరల్ : చేపల వేటకు వెళ్లి ఇద్దరు వ్యక్తులు ప్రమాదవశాత్తు దుర్మరణం చెందిన ఘటన భువనగిరి మండలం తాజ్‌పూర్ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. భువనగిరి రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తాజ్‌పూర్ గ్రామానికి చెందిన షేక్ జహంగీర్ (52) చేనేటి వాగులో చేపలు పట్టేందుకు తన స్నేహితుడు భువనగిరి పట్టణానికి చెందిన వెంకటేష్ (53)తో కలిసి చిన్నేటి వాగు వద్దకు వెళ్లారు. అక్కడ వల వేసి చేపలు పట్టేందుకు ప్రయత్నిస్తుండగా వల చిక్కుకుంది. దాన్ని తీసే క్రమంలో ఒక వ్యక్తి వెళ్లగా ప్రమాదవశాత్తు చెక్ డ్యాం నుంచి కింద పడిపోయాడు. అతడిని కాపాడడానికి వెళ్లిన మరో వ్యక్తి సైతం అక్కడే చిక్కుకోగా ఇద్దరు దుర్మరణం పాలయ్యారు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతదేహాలను భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించినట్టు పోలీసులు తెలిపారు.



ప్రజాపక్షం/బొమ్మలరామారం : మండలంలోని మర్యాల గ్రామంలో మంగళవారం ప్రమాదవశాత్తు కురుమనుకుంట చెరువులో పడి ఓ యువకుడు గల్లంతయ్యాడు. ఆ యువకుడు జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన నం దులాల్‌గా గుర్తించారు. గల్లంతైన యువకుడు కోసం స్థానిక ఎస్సై శ్రీశైలం ఆధ్వర్యంలో గాలింపు చర్యలు చేపట్టారు.

# రీల్

## 'మండాడి' పోస్టర్ విడుదల




ఆర్‌ఎస్ ఇన్ఫోటైన్‌మెంట్ నుండి 16వ ప్రాజెక్ట్‌గా రాబోతున్న చిత్రం. 'మండాడి' సెల్ఫీ' ఫేమ్ మతిమారన్ పుగ ళేంది దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో సూరి, సుహాస్ అద్భుతమైన పాత్రల్ని పోషి స్తున్నారు. ఈ ఇంటెన్స్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా రూపుదిద్దుకుంటోంది. తెలుగు నటుడు, యంగ్ హీరో సుహాస్ తన కెరీర్‌లో మొదటి సారిగా విలన్ పాత్రను పోషి స్తున్నారు. అతని పుట్టిన రోజు సందర్భంగా 'మం డాడి'టీం శుభాకాంక్షలు తెలిపింది. ఈ చిత్రం కోసం సుహాస్ తన లుక్స్ మొత్తాన్ని మార్చుకున్న సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు వచ్చిన పోస్టర్లు, కొత్త లుక్ ఇప్పటికే దృష్టిని ఆకర్షిస్తున్నాయి. బర్త్ డే విషెస్ చెబుతూ వదిలిన ఈ కొత్త పోస్టర్ కూడా అందరినీ మెప్పించేలా ఉంది.సూరి, సుహాస్‌లతో పాటు మహిమా నంబియార్ ఈ చిత్రంలో ఓ కీలక పాత్ర ను పోషిస్తున్నారు. సత్యరాజ్, రవీంద్ర విజయ్, అచ్యుత్ కుమార్ ముఖ్య పాత్రలను పోషిస్తు న్నారు. నిర్మాతలు త్వరలో సినిమా విడు దల తేదీని ప్రకటించనున్నారు.

## తెరపై వీర జవాన్ మురళి నాయక్ బయోపిక్




ఏపికి చెందిన మురళి నాయక్‌పై సినిమా తీస్తు న్నారు. ఇటీవల జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన ఎదురుకా ల్పుల్లో వీరమరణం పొందిన వీర జవాన్ మురళి నాయక్ బయోపిక్ తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాని తెలుగు తమిళ్ కన్నడ మలయాళం హిందీ భాషల్లో చిత్రీకరిస్తున్నారు. హీరో గౌతమ్ కృష్ణ మురళి నాయక్ పాత్రను పోషిస్తున్నారు. విషాన్ ఫిల్మ్ ఫ్యాక్టరీ బ్యానర్ పై కే సురేష్ బాబు ఈ సినిమాని నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హీరో గౌతమ్ కృష్ణ మాట్లాడుతూ.. ఇది కేవలం ఒక సినిమా మాత్రమే కాదు. ఇది ఒక రియల్ హీరో కథ. ఇలాంటి కథలు చాలా అరుదుగా వస్తాయి. ఇప్పటివరకు ఒక్క తెలుగు సైనికుడు మీద కూడా బయోపిక్ రాలేదు. తెలుగు సైనికుడి మీద వస్తున్న ఫస్ట్ బయోపిక్ ఇది. ఈ సినిమాని తెలుగు తమిళ్ కన్నడ మలయాళం హిందీ భాషల్లో చిత్రీకరిస్తున్నాం. మాకు అవకాశం దొరికితే ఈ సినిమాని ఇంటర్నేషనల్ లెవెల్‌లో తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తున్నాం. నా గత సినిమా సోలో బాయ్ రిలీజ్ అయి నప్పుడు మురళి నాయక్ ఫ్యామిలీ ని పిలిచి వారితో మాట్లాడడం జరిగింది. వారితో మాట్లాడుతున్నప్పుడు మురళి నాయక్ గురించి చాలా విషయాలు తెలుసుకున్నాను. మురళి గారు భారత సైన్యానికి సేవలందించాలనే కళ లక్ష్యంతో ఆర్మీలో చేరారు. మురళి నాయక్ లాంటి ఎంతోమంది సైనికులు బోర్డర్లో పోరాటం చేయడం వల్లే మనం ఇక్కడ మనం ఆనందంగా ఉండగలుగుతున్నాం. మురళి కథ ప్రపంచానికి తెలియాలి. ఆపరేషన్ సింధూరం మన దేశ చరిత్రలో ఒక ముఖ్య అధ్యాయం. అలాంటి ఒక వార్‌లో పాల్గొని వీరమరణం పొందిన మురళి నాయక్ కథ ప్రపంచానికి తెలియాలన్నారు.

## 'ఏదోటి చేయ్ గుర్రం పాపిరెడ్డి..' పాట విడుదల




నరేష్ అగస్త్య, ఫరియా అబ్దుల్లా జంటగా నటిస్తున్న సినిమా 'గుర్రం పాపిరెడ్డి'. ఈ చిత్రాన్ని డా.సంధ్య గోలీ సమర్పణలో ప్రొడ్యూసర్స్ వేణు సద్ది, అమర్ బురా, జయ కాంత్ (బాబీ) నిర్మిస్తున్నారు. డార్క్ కామెడీ కథతో ఇప్పటి వరకు మనం తెరపై చూడని కాన్సెప్ట్‌తో దర్శకుడు మురళీ మనోహర్ రూపొందిస్తున్నారు. త్వరలో 'గుర్రం పాపిరెడ్డి' సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది. 'గుర్రం పాపిరెడ్డి' సినిమా నుంచి 'ఏదోటి చేయ్ గుర్రం పాపిరెడ్డి..' లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు.

## ప్రభాస్ చిన్నపిల్లాడిలా మాట్లాడతారు

### చిట్ చాట్‌లో ప్రభాస్ తొలి హీరోయిన్ శ్రీదేవి



ప్రభాస్ తొలి సినిమా ఈశ్వర్‌లో హీరోయిన్‌గా నటించింది శ్రీదేవి. ఆ తరువాత ఒకటి రెండు సినిమాలు చేసి మాయమైపోయింది. చాలా రోజుల తరువాత శ్రీదేవి మళ్ళీ హీరో నారా రోహిత్ సినిమా సుం దరకాండతో మళ్ళీ జనం ముందుకు వస్తోంది. 'సుందరకాండ'కు నూతన దర్శ కుడు వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వం వహి స్తున్నారు. శ్రీ దేవి విజయ్ కుమార్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ సినిమా ఆగస్టు 27న విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ శ్రీ దేవి విజయ్ కుమార్ మీడియాతో చిట్ చాట్ చేశారు.

*** రీఎంట్రీలో కూడా హీరోయిన్‌గా వస్తున్నారు.. ఎలా ఫీలవుతున్నారు?**

చాలా హ్యాపీగా ఉంది. ఏ యాక్టర్‌కైన మంచి క్యారె క్టర్ చేయాలని ఉంటుంది. ఏదైనా క్యారెక్టర్ స్ట్రాంగ్‌గా ఉండాలి. ఇందులో చాలా మీనింగ్ ఫుల్ క్యారెక్టర్ చేస్తున్నాను.

*** మీరు సినిమాలకి బ్రేక్ ఇవ్వడానికి కారణం ఏమిటి?**

నేను హీరోయిన్‌గా చేస్తున్న రోజుల్లోనే పెళ్లి చేసుకు న్నాను. పెళ్లి ఇంట్లో ముందుగానే ప్లాన్ చేశారు. తర్వాత అమ్మాయి పుట్టింది. అలా సిని మాలకి ఒక బ్రేక్ వచ్చింది. ఆ తర్వాత టీవీలో కొన్ని ప్రోగ్రామ్స్ చేశాను. ఇన్ని సంవత్సరాల గ్యాప్ తర్వాత స్క్రీన్ మీద చూసుకోవడం చాలా హ్యాపీగా ఉంది. ఇప్పుడు మా అమ్మాయి పెద్దదయింది. మరిన్ని సినిమాలు చేయడానికి అవకాశం దొరికింది.

*** సుందరకాండలో మీ క్యారెక్టర్ చెప్పినప్పుడు ఎలా అనిపిం చింది?**

డైరెక్టర్ ఈ కథ చెప్ప గానే షాక్ అయ్యాను. చాలా కొత్త స్క్రిప్ట్. కొంచెం సమయం కావాలని అడిగాను. కానీ డైరె క్టర్ అంత టైం ఇవ్వ లేదు. ఆయన చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నారు. చెప్పి నట్టే అద్భుతంగా తీశారు. సినిమా చాలా బాగా వచ్చింది. నా క్యారె క్టర్‌లో చాలా డిఫ రెంట్ ఎమోషన్స్ ఉన్నాయి. చాలా స్ట్రాంగ్ క్యారెక్టర్ చేశాను. ఇందులో ఫిమేల్ క్యారెక్టర్స్ అన్నీ చాలా స్ట్రాంగ్‌గా ఉంటా యి. ఇందులో స్కూల్ డ్రెస్ వేసుకునే అవకాశం వచ్చింది. అది చాలా మెమొరబుల్ అనుభవం. చాలా ఫోటోలు తీసి దాచుకున్నాను. ఇది ఒక మెమొర బుల్ క్యారెక్టర్. ఇప్పటివరకు నేను ఇలాంటి క్యారెక్టర్ చేయలేదు.

*** ఇండస్ట్రీలో అప్పటికి ఇప్పటికి ఎలాంటి మార్పులు గమనించారు?**

అప్పటికి ఇప్పటికీ చాలా మార్పులు వచ్చాయి. మొత్తం మారిపోయింది. ఇప్పుడు టెక్నికల్‌గా ఇంకా ఈజీ అయింది. డైరెక్షన్ డిపార్ట్మెంట్ వర్కింగ్ స్టైల్ మారింది. నాకు అంతా కొత్తగా అనిపించింది.

*** మీరు తెలుగు చాలా చక్కగా మాట్లాడుతున్నారు?**

నేను హీరోయిన్‌గా తెలుగులోనే ఎక్కువ సినిమాలు చేశాను. అలాగే మా అమ్మగారు తెలుగులో ఎక్కువ వర్క్ చేశారు. మా ఇంట్లో తెలుగులోనే మాట్లాడుతూ ఉంటాం. నేను ఈశ్వర్ టైంలోనే తెలుగు నేర్చుకున్నాను.

*** మీరు ఈశ్వర్ టైంలో ఎలా ఉన్నారో ఇప్పుడు అలాగే ఉన్నారు హెల్త్ సీక్రెట్ ఏంటి?**

ఆనందంగా ఉండడం. దాంతో పాటు గాడ్ బ్లెస్సింగ్ కూడా అనుకుంటాను. ఈ సినిమా కోసం ఒక నెల రోజులు ముందుగానే డైట్ ప్లాన్ చేశాను.

*** ప్రభాస్ గారు మీరు ఒకేసారి ఈశ్వర్ సినిమాతో లాంచ్ అయ్యారు.. మీ మధ్య ఫ్రెండ్షిప్ ఎలా ఉంది?**

ఫ్రెండ్షిప్ అలానే వుంది. ప్రభాస్ ఇప్పుడు ఇంకా బిగ్ స్టార్ అయ్యారు. అయినప్పటికీ ఆయనలో ఎలాంటి మార్పు లేదు. ఇప్పటికి కూడా ఆయన చిన్నపిల్లాడిలానే నవ్వుతూ మాట్లాడతారు. ఈశ్వర్ సినిమా సమయంలోనే ఆయన పెద్ద సూపర్ స్టార్ అవుతారని మేమంతా అను కున్నాం. ఆ సినిమా సక్సెస్ టూర్‌కి వెళ్తున్నప్పుడు చాలా పెద్ద ఎత్తున జనం వచ్చేవారు. మేము ఊహించినదాని కంటే ఆయన పెద్ద స్టార్ అయ్యారు. నిజంగా అదొక బ్లెస్సింగ్.

*** ఎలాంటి క్యారెక్టర్స్ చేయాలనుకుంటున్నారు?**

నాకు అన్ని రకాల క్యారెక్టర్స్ చేయాలని ఉంది. కథలో మంచి ప్రాధాన్యత వుండే స్ట్రాంగ్ క్యారెక్టర్స్ చేయాలని భావిస్తున్నాను.

## 'యూనివర్సిటీ'లో అద్భుతమైన ఎమోషన్స్ వున్నాయి

### పద్మశ్రీ బ్రహ్మానందం



ఆర్.నారాయణ మూర్తి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన యూనివర్సిటీ పేపర్ లీక్ ఈనెల 22న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సందర్భంగా ప్రముఖ హాస్య నటుడు పద్మశ్రీ ఈ సినిమాను తిలకించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బ్రహ్మానందం మాట్లాడుతూ.. యూనివర్శిటీ అంటే ఏమిటి యూని వర్స్ అంటే విశ్వం. అంటే అన్ని గోళాల తోటి ఖగోళ శాస్త్రానికి సంబంధించినటువంటి భూమి లాంటి గ్రహమే కాకుండా విశ్వాంతరాళాలలోని గ్రహాలన్నిం టికీ సంబంధించినటువంటి జ్ఞానాన్ని నేర్పేటటువంటిది ఆలయం. అదే విశ్వవిద్యాలయం అదే యూనివర్సిటీ. అటువంటి యూనివర్సిటీ ఇపుడు ఎటువంటి విశ్వవి ద్యాలయాలు అయ్యాయి అని చెప్పడానికి ఎంతో కృషి చేసి అందులో రీసెర్చ్ చేసి అందులో జరుగుతున్నటి వంటి అవనీతిని, అప్పట్లో విశ్వవిద్యాలయాలు అంటే కాశీ విద్యాలయం అని పెద్ద పేరు బెనారస్ యూనివ ర్సిటీ. ఎక్కడెక్కడి నుంచో అన్ని దేశాల నుంచి మనదేశం వచ్చి చదువుకొనివెళ్లిపోయేవారు. అంటే అంత జ్ఞాన సంపద ఉన్న దేశం మనది. ఈవాళ మన దేశం మన ఎడ్యుకేషనల్ స్థితి ఎలా వుంది విద్య వ్యవస్థలు ఎలా మరిపోతున్నాయి అని వాటి మీద అధ్యయనం చేసిన తమ్ముడు నారాయణమూర్తి అవన్నీ తట్టుకోలేక దీన్ని నా మిత్రులకు నా వాళ్లకు ఎలాగైనా పంచి పెట్టాలి ఎందుకంటే నారాయణ మూర్తి తేనెటీగ లాంటి మనిషి. తిరుగుతూ ఉంటాడు అన్ని చోట్ల తేనె పోగుచేసుకొని వచ్చి తలా ఒక చుక్క పంచిపెట్టాలి అనేటటువంటి మహా సంకల్పం ఉన్న మంచి మనిషి. మీకు అందమైన హీరో ఎవరు అని అడిగితే నేను నారాయణమూర్తి పేరు చెపుతాను. అందం అంటే అది గ్లామర్, 6 ఫిట్స్ హైట్ కార్లింగ్ హెయిర్ అలాంటి అందం కాదు. నలభై సంవ త్సరాలనుండి నాకు తెలిసిన నారాయణ మూర్తి నిరం తరం ప్రజలు, ప్రజలు అందునా పేదవాళ్లు వారు పడు తున్న కష్టాలు వారు పడుతున్న భాధలు, నటుడుగా నటించడం కాకుండా ఒక మెసేజ్ అనేది ప్రపంచానికి ఇవ్వాలి అనేటటువంటి వ్యక్తి నారాయణ మూర్తి. ఈ చిత్రానికి పాటలు గద్దర్ జలదంకి సుధాకర్, వేల్పుల నారాయణ. మోటపలుకులు రమేష్, ఎడిటింగ్ మాలిక్, కెమెరా బాబూరావు దాస్, కథస్క్రీన్ ప్లే మాటలు సంగీతం దర్శకత్వం నిర్మాత ఆర్.నారాయణ మూర్తి.

## రూ.13 కోట్ల పెండింగ్ వేతనాలు విడుదల

- సినీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ డిమాండ్
- రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తెలుగు సిని మా షూటింగ్ బంద్ చేసి పదహారు రోజు లు దాటుతున్న నేపథ్యంలో మంగళవా రం ఫెడరేషన్ నేతలు ఇందిరా నగర్‌లో సమావేశమైయ్యారు. సమస్యల పరిష్కా రం గురించి చర్చించుకున్నారు. పెద్ద ఎ త్తున కార్మికులు హాజరైన ఈ సమావేశా నికి ప్రముఖ దర్శక, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ, మరో నిర్మాత చదలవాడ శ్రీనివాసరావు సం ఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ అధ్యక్షు డు అనిల్ మీడియాతో మాట్లాడుతూ మా నిర్ణయాలు వారికి తెలియజేస్తాం. మేము ఐక్యంగా రెండు రోజుల్లో సమస్య పరిష్కరిస్తాం. మా డబ్బులు మాకు ఇవ్వండి. 13 కోట్ల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి. మా కార్మి కుల బకాయిలు వెంటనే చెల్లించాలి అని డిమాండ్ చేశా రు. ఫైటర్స్, డాన్సర్ రేషియో విషయంలో స్థానికులు లేక పోతే ఇతర రాష్ట్రాల వారిని తీసుకోవాలని అంగీకరిం చాం. నిర్మాతలకు ఇష్టమైన స్కిల్ వారిని నియమించుకో వచ్చు.. ఇందుకుమేము ఒప్పుకున్నాం అని పేర్కొన్నారు. ఈ సారి అన్ని యూనియన్స్‌లో కార్మికుల స్కిల్ డెవల ప్మెంట్ చేస్తాం. తెలుగు నిర్మాత ఇబ్బంది పడకుండా మే ము పనిచేయడానికి సిద్ధంగా ఉన్నాం. ఆదివారం డబుల్ పేమెంట్ ఇవ్వము అంటున్నారు. ఆదివారం కుటుంబా న్ని వదిలి కొంత ఎక్కువ డబ్బులు వస్తాయని ఆశతో పని చేస్తాం. ఆ నిబంధనకు మేము కొంతవరకు ఒప్పుకు న్నాం.. 6 నుండి 6 గంటల పని దినాలు ఇప్పటి వరకు ఉంది. కానీ కార్మికులు పనిచేస్తుంది 16 గంటలు పనిచే స్తున్నాము. కానీ నిర్మాతలు 9 గంటల 9 గంటల వరకు సింగిల్ కాల్ షీట్ అంటున్నారు. అందుకు మేము ఒప్పు కోవడం లేదు. 9 నుండి 9 పని గంటలకు కార్మికులు ఒప్పుకోవడం లేదు. 9 నుండి 9 గంటలు అయితే ఒకటి న్నర కాల్ షీట్ ఇవ్వమని అడుగుతున్నాం.కార్మికుల నిర్ణ యానికి మేము కట్టుబడి ఉన్నాం. కార్మికుల నిర్ణయాలు మేము ఛాంబర్‌లో చర్చిస్తాం. సమస్యను ఎంత త్వరగా అయితే అంత త్వరగా పరిష్కరించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం అని అనిల్ తెలిపారు.

## రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలు

### వెల్లడించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్రంలో పౌరులకు ఉత్తమ సేవలందించే ల క్ష్యంతో స్టాంప్స్, రిజిస్ట్రేషన్‌ల శాఖలో విప్లవాత్మక సంస్కరణలు చేపట్టినట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొం గులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అ నుగుణంగా, ప్రజల సౌలభ్యం కోసం ఇంటిగ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలను నిర్మించనున్నట్లు ఆ యన వెల్లడించారు. ఈ నూతన విధానం వల్ల పర్యవేక్షణ సులభ తరం అవుతుందని, అవినీతి తగ్గుతుందని, కార్యాలయాల మధ్య పనిభారం సమానంగా పంపిణీ అవుతుందని, తద్వారా దస్తావే జుల ప్రాసెసింగ్ వేగవంతమవుతుందని మంత్రి అన్నారు.

**మొదటి దశలో 11 సమీకృత భవనాలు..**

మొదటి దశలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లా ల్లోని 39 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలను 11 సమీకృత భవనాల పరిధిలోకి తీసుకురానున్నారు. వీటిలో భాగంగా, గచ్చిబౌలిలోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెం ట్ (తాలిమ్) కార్యాలయంలో మొదటి ఇంటిగ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాన్ని నిర్మిస్తున్నారు. ఈ భవనానికి ఆగస్టు 20న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యాలయం రంగారెడ్డి ఆర్వో, గండిపేట, శేర్లింగంపల్లి, రాజేంద్రనగర్ కార్యా లయాలను ఒకే చోటికి చేర్చనుంది. అదనంగా మరో 13 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల కోసం నాలుగు ఇంటిగ్రేటెడ్ భవనాల నిర్మాణానికి అవసరమైన స్థలాలను గుర్తించాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి తెలిపారు.

## జలాశయాల వరద ప్రవాహాలపై నిఘా పెట్టాలి

### నీటి పారుదల శాఖ అధికారులకు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆదేశం



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** భారీ వర్షాలతో ఇప్పటికే జలాశయాలన్ని నిండు కుండ లను తలపిస్తుండడంతో విపత్కర పరిస్థి తులు ఏర్పడకుండ వరదల ప్రవాహాల పై ఎప్పటికప్పుడు నిఘా ఉంచడంతో పాటు అప్రమత్తంగా ఉండాలని నీటి పా రుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులను అదేశించారు. జలాశయాల తాజా పరిస్థితులపై మంగళ వారం జలసౌధ నుంచి మంత్రి ఉత్తమ్ కుమార్ ఇంజనీర్లు ఇన్ చీఫ్‌లు, చీఫ్ ఇంజనీర్లు, సూపరింటెండింగ్ ఇంజనీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కు మార్‌రెడ్డి మాట్లాడుతూ వరద నిర్వహణ, నీటిపారుదల అవ సరాలను సమతుల్యం చేయడం తెలంగాణ ప్రభుత్వ ప్రధా న ప్రాధాన్యత అని నొక్కి చెప్పారు.ప్రధాన జలాశయాల స్థితిని సమీక్షించిన మంత్రి, కృష్ణా బేసిన్‌లోకి నీటి ప్రవా హాలు గణనీయమైన స్థాయికి చేరడం, గోదావరి బేసిన్‌లో, కీలక ప్రాజెక్టులన్నింటిలోనూ భారీగా ఇన్‌ఫ్లోలు పెరిగడం తో అప్రత్తంగా ఉండాలని సూచించారు. తెలంగాణ అంత టా ఉన్న 34,740 చెరువులు కుంటలు ఉండగా, ఇందులో 9,100 ఎక్కువ చెరువులు, కుంటలు వాటి సామర్థ్యంలో 75నుంచి 100 శాతం నిండి ఉన్నాయని తెలిపారు. దీంతో వరద నష్టాలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని మం త్రి అన్నారు. వరదల కారణంగా 177 చెరువులు, కాల్వలు, లిఫ్టిలలకు నష్టం సంభవించాయని వీటి మరమ్మతులకు రూ.335 కోట్లకు అవసరమని అంచనా వేశారని తెలిపారు. దాదాపు 3,500 తాత్కాలిక పునరుద్ధరణలు పూర్తి చేశారని ఆదిలాబాద్, ములుగు, మహబూబ్ నగర్, సూర్యాపేట వంటి జిల్లాల్లో ఎక్కువ స్థాయిలో నష్టం సంభవించి నట్లు నివేదికలు అందాయని తెలిపారు. శాశ్వత పునరుద్ధరణ పనులకు ప్రాధాన్యత ఇవ్వాల ని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. వరద నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించబో మని హెచ్చరించారు. పంట క్యాలెండర్ల ప్రకారం రైతులు నీటిని పొందేలా చూసు కోవాలని ఇంజనీర్లను ఆదేశించారు. ప్రస్తు తం కొనసాగుతున్న వనకాలం (ఖరీఫ్) సీజ న్‌కు గాను ఎస్‌సిఐడబ్ల్యూఎఎం కమిటీ లెక్కల ప్రకారం లక్షల ఎకరాలకు సాగు నీటిని అందించా ల్సి ఉంటుందని ఇందుకు 388 టిఎంసిల కంటే ఎక్కువ నీరు అవసరమని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యంగా మైనర్ ఇరిగేషన్‌పై ఆధారపడిన ప్రాంతాలలో, ఏ ఆయకట్టు ప్రాం తం కూడా నీరు అందించేలా జిల్లా అధికారులు సమన్వ యం చేసుకోవాలని సూచించారు. కడం, ఎల్లంపల్లి, ఎస్‌ఆ ర్‌ఎస్‌పి ప్రాజెక్టులలో నీటిని గరిష్టంగా ఉపయోగించుకోవా లని మంత్రి కోరారు. ఏడాది పొడవునా నీరు తగినంతగా ఉండేలా అన్ని మైనర్ ఇరిగేషన్ ట్యాంకులను నింపాలని కూడా ఆయన ఆదేశించారు. జలాశయాల పరిస్థితిని అం చనా వేయడానికి బుధవారం పెద్దపల్లి జిల్లాలోని శ్రీపాద ఎ ల్లంపల్లి ప్రాజెక్ట్, నిజామాబాద్‌లోని శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్, రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మిడ్‌మానేర్ ప్రాజెక్ట్‌లను సంద ర్శించనున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వెల్లడించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ సెక్రటరీ (ఇరిగేషన్) రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఇంజనీర్ ఇన్‌చీఫ్ అమ్జాద్ హుస్సేన్, ఇతరులు సీనియర్ అధికారులు పాల్గొన్నారు.







Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at D.No 1- 6-75, Suravaram Venkataram Reddy Bhavan, Subhashnagar, Mahabubnagar - 509001, Telangana State, RNI TELTEL /2018/76758 **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com